వానలు
గత వారంరోజులుగా పై వరంగల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
28-4-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 86 పేజీలు: 12 వెల: 6.50

**మీ పొలాలన్నీ ఖాళీ చేయండి: పంజాబ్ రైతులకు బిఎస్ఎఫ్ ఆదేశం**

**భారత్ కోసమే130 అణ్వాయుధాలు: పాక్ మంత్రి**

9లో

# అమరావతి నిర్మాణానికి రూ. 49వేల కోట్లతో టెండర్లు

## మియావాకి విధానంతో పచ్చదనం

### ఐకానిక్ భవనాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌లు

### మెట్రో నగరాలకు ధీటుగా అమరావతి

### ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతుల్యం పాటిస్తూ అత్యంత సౌకర్యవంతమైన నగరాలకు దీటుగా రాజధాని అమరావతిని ఆధునీకంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు. అత్యున్నత జీవన ప్రమాణాలు, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వాతావరణంతో అభివృద్ధి చెందే నగరంగా మాస్టర్ ప్లాన్ రూపొందిందని తెలిపారు.. స్థిరత్వం, రహదారుల అనుసంధానం, జీవన ప్రమాణాలు, నవీకరణ, వారసత్వ పరిరక్షణ, అన్ని వర్గాలు కలిసి ఉండేలా ఈ ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.'ఎక్స్' వేదికల్లో చేసిన పోస్టులను అనుసరించి అమరావతి రాజధాని నిర్మాణం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. నవనగరాలుగా నిర్మితమయ్యే అమరావతిలో విద్య, వైద్య, ప్రభుత్వ, క్రీడా, న్యాయ, ఆర్థిక, పర్యాటక, మీడియా, ఎలక్ట్రానిక్స్ సిటీలు ఉంటాయి. కేవలం 58 రోజుల్లో రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు సమీకరణకు ఇచ్చిన విధానాన్ని ప్రధాని నరేంద్రమోడీకి వివరించిన విషయాన్ని సిఎం చంద్రబాబు ప్రస్తావించారు.

గ్రీన్, బ్లూ కాన్సెప్ట్‌తో రాజధానిలో 30 శాతం పచ్చదనం, నీటి ప్రవాహానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇన్నర్,ఔటర్ రింగ్ రోడ్లను 4 జాతీయ రహదారులతో అనుసంధానించేలా గ్రిడ్ రోడ్ నెట్వర్క్ విధానం చేపట్టనున్నారు. భూగర్భ కారిడార్ ద్వారానే నీరు, మురుగునీరు, వరద నీరు, శుద్ధి చేసిన నీటి పంపిణీతో పాటు విద్యుత్, ఐసీటీ సరఫరా జరగనుంది. ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగా 2015 అక్టోబర్‌లో శంకుస్థాపన చేసుకున్న రాజధాని అమరావతి నిర్మాణం, 2019 వరకూ నిర్మాణ పనులు ముందుకు సాగాయి.అనంతర కాలంలో టిడిపి అధికారాన్ని చేజార్చుకుంది. ఈ క్రమంలో రాజధాని పనులు >>2



## పహల్గాం ఉగ్రదాడికేసు ఎన్ఐఎకు అప్పగింత

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం దాడి ఘటనపై భారత భద్రతా బలగాలు, జమ్ముకశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు జరుపుతున్నారు. తాజాగా ఈ కేసును కేంద్రం జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎకు అప్పగించింది. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు తాజాగా ఈ కేసును జమ్ముకశ్మీర్ పోలీసుల నుంచి ఎన్ఐఎ అధికారికంగా తీసుకుంది. ఉగ్రవాదుల దాడి మరుసటి రోజు నుంచే ఎన్ఐఎ బృందాలు పహల్గాంలో విచారణను ప్రారంభించాయి. ఘటన జరిగినప్పుడు ఉగ్రవాదులను చూసిన పర్యాటకులను పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీసు సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులు తెలిపారు.

అక్కడ వారు తీసుకున్న ఫొటోలు, వీడియోలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. పర్యటన సమయంలో ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. పహల్గాంలోకి ప్రవేశించే, నిష్క్రమించే ప్రాంతాల్లో ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలను ముమ్మరం చేశామని తెలిపారు. బైసరన్ ప్రాంతంలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని ముష్కరులు కాల్పులు జరిపిన విషయం తెలుసుకొని >>2



కూలీలతో కలిసి పనులు చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

## ఇటుకలు మోసిన ఎమ్మెల్యే సునీత

**రామగిరి, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** నిత్యం రాజకీయలు, అధికారిక కార్యక్రమాలతో బిజీగా ఉండే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కూలీగా మారిపోయారు. ఎండను సైతం లెక్క చేయకుండా ఇటుకలు, ఇసుక మోస్తూ శ్రమ దానం చేశారు. ఇదంతా దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాల కోసం చేశారు ఆమె. రామగిరి మండలం నసనకోటలో వెలిసిన దుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను చాలాఏళ్ల తర్వాత నిర్వహిస్తున్నారు. ఇందుకోసం పెద్ద ఎత్తన అభివృద్ధి కార్యక్రమాలుచేపట్టారు. వీటిలో పంచాయతీవాసులుస్వచ్ఛందంగా పాల్గొంటూ >>2

# పాఠశాల విద్యలో సంస్కరణలు



## ఇకపై 9 రకాల బడులు

### కొత్త ప్రణాళికల అమలుకు విద్యాశాఖ కసరత్తు

**విజయవాడ, ఏప్రిల్27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పాఠశాల విద్యలో కొత్త సంస్కరణలు చోటు చేసుకుంటున్నాయి. నూతన విద్యా విధానంలో తొమ్మిది రకాల పాఠశాలలు రాబోతున్నాయి. ఆ దిశలో ప్రాథమిక విద్యాశాఖ పరిధిలో అధికారులు ప్రాథమికంగా జాబితాను రూపొందించారు. ఇప్పటివరకున్న 6రకాల బడుల స్థానంలో 9 రకాల బడులు రానున్నాయి. ఉన్నత పాఠశాలల్లోనే 4 రకాలు రానున్నాయి. ప్రాథమిక బడుల్లో 45 మంది లోపు ఉంటే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలుగా పిలుస్తారు. 45 మంది కంటే విద్యార్థులు ఎక్కువ ఉంటే తరగతికో టీచర్‌ను కేటాయిస్తారు. వీటిని ఆదర్శ ప్రాథమిక, ఉన్నత స్కూల్స్‌గా ఏర్పాటు చేస్తారు.

1 నుంచి 10 తరగతులు ఉండే బేసిక్, ఆదర్శ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 900 వరకు ఏర్పడనున్నాయి. ఇంటర్మీడియట్‌తో ఉన్నవి హైస్కూల్ ప్లస్‌లుగా కొనసాగుతాయి. కొన్ని ప్రాథమికోన్నత బడులు ఉంటాయి. మొదట్లో వీటిని ఉన్నతీకరించడం లేదంటే హోదా తగ్గించాలని భావించారు. కానీ, క్షేత్రస్థాయి పరిస్థితుల కారణంగా 240కి పైగా ప్రాథమికోన్నత పాఠశాలలను కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల ఐదు రకాల బడులను తీసుకురావాలని విద్యాశాఖ భావించింది. కానీ క్షేత్రస్థాయి పరిస్థితుల నేపథ్యంలో ఇవి తొమ్మిది రకాలుగా మారాయి. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ స్కూల్స్ అందుబాటులోకి రానున్నాయి. పూర్వ ప్రాథమిక విద్య 1, 2 (ఎల్‌కేజీ, యూకేజీ) ఉండే బడులను శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్‌గా ఏర్పాటు చేస్తారు. అంగన్‌వాడీలనే ఇలా మార్పుచేస్తారు. ఇవి మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలో ఉండనున్నాయి.

పిపి 1, 2తో పాటు ఒకటి, రెండు తరగతులు కలిపి ఫౌండేషనల్ బడులుగా ఉంటాయి. పిపి 1, 2తోపాటు 1 నుంచి 5 తరగతులు ఉండే వాటిని బేసిక్ ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటు చేస్తారు. ఒకటి నుంచి ఐదు తరగతుల్లో 45 మంది లోపు పిల్లలు ఉండే వాటిని బేసిక్ ప్రాథమిక స్కూల్స్‌గా పరిగణిస్తారు. పిపి 1, 2, ఒకటి నుంచి ఐదు తరగతులు ఉండి, 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్నవి ఆదర్శ ప్రాథమిక బడులుగా ఉంటాయి. ప్రాథమికోన్నత బడులు కొనసాగుతాయి. క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా యూపీ బడులను కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. 6,7,8 తరగతుల్లోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొన్నింటిని ఉన్నత పాఠశాలలుగా మరికొన్నింటిని ప్రాథమిక స్కూల్స్‌గా మార్పు చేశారు. స్థానిక పరిస్థితుల కారణంగా కొన్నింటిని యథావిధిగా కొనసాగిస్తున్నారు.

6 నుంచి 10 తరగతులు ఉండే ఉన్నత పాఠశాలలు ఉంటాయి. 1 నుంచి 10 తరగతులు ఉండే బేసిక్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. జీఓ117 రద్దుతో గతంలో ఉన్నత పాఠశాలలకు తరలించిన 3, 4, 5 తరగతులను వెనక్కి తీసుకొచ్చి, ప్రాథమిక బడుల్లో విలీనం చేయడంలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో వాటిని అక్కడే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. వీటికి 1, 2 తరగతులను చేర్చు తారు. 1 నుంచి 10 తరగతులు ఉంటే ఆదర్శ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఏర్పాటు >>2



## 15 నిమిషాల రోడ్ షో


### గంట సమయం బహిరంగ సభ

### ప్రధాని మోడీ షెడ్యూలు ఇదే

**విజయవాడ ఏప్రిల్ 27 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ అమరావతి షెడ్యూల్ ఖరారు ఖరారైంది. మే 2 న సాయంత్రం 4 గంటలకు రాజధాని అమరావతి పునఃనిర్మాణ శంకుస్థాపన చేయనున్నారు. 15 నిమిషాలు రోడ్డు షో, గంట పాటు సభ ఉంటుంది. ఈ కార్యక్రమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం వెనక బహిరంద సభ వేదికను ఎంపిక చేసింది అక్కడి నుంచే రాజధాని పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఏర్పాట్లు శరవేగంగా సాగుతున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ మే 2వ తేదీ మధ్యాహ్నం >>2

## కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్య

### గుంతకల్లు సమీపంలో ఘటన



లక్ష్మినారాయణ (ఫైల్)

**గుంతకల్లు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా చిప్పగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎంఆర్‌పిఎస్ నేత చిప్పగిరి లక్ష్మినారాయణ ఆదివారం మధ్యాహ్నం దారుణహత్యకు గురయ్యారు. మధ్యాహ్నం 2 గంటలసమయంలో గుంతకల్లు నుండి సొంతూరు చిప్పగిరికి వెళుతుండగా గుంతకల్లు రైల్వే వంతెన వద్ద ప్రత్యర్థులు అశోక్ లేలాండ్ టిప్పర్‌తో వాహనాన్ని ఢీ కొట్టారు. ముందస్తు పథకం ప్రకారం అక్కడే మాటు వేసి వున్న ఎనిమిది మంది గుర్తు తెలియనివ్యక్తులు కారు అద్దాలు ధ్వంసం చేసి లక్ష్మినారాయణను >>2

## కమ్యూనిస్టు కుట్రలు కట్టడి చేసిన అంబేద్కర్

### -కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఆదివారం విజయవాడలో అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సభలో ప్రసంగిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ సమైఖ్యత,సమగ్రత కాపాడేందుకు రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రగతిపథంలోకి అడుగులు వేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.అంబేద్కర్ కరుడుగట్టిన దేశభక్తుడు, జాతీయవాది అంబేద్కరని శ్లాఘించారు. కమ్యూనిస్టులు దేశంలో విప్లవం పేరిట చేసిన ప్రయత్నాలను ఆయన ఎదురించారు. దేశాన్ని విభజించేందుకు కమ్యూనిస్టులు చేసిన కుట్రపూరిత ఆలోచనలను ప్రతిఘటిస్తూ, సైద్ధాంతికంగా ముందుకు నడిచారన్నారు. విజయవాడ నగరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలలో భాగంగా మేధావుల సదస్సుకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసారు,ఈ సందర్భంగా కేంద్రమంత్రి అంబేద్కర్ ఇతర దేశాల మతాలల్లో చేరలేదన్నారు.హిందు మతంలో అంతర్భాగంగా ఉన్న బౌద్ధమతంలో చేరారన్నారు.మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ విషప్రచారం చేసిందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పట్ల అత్యంత గౌరవం భావంతో భారతీయ జనతాపార్టీ ఉందన్నారు.అంబేద్కర్ పట్ల గౌరవం లేనందునే కాంగ్రెస్ 1975లో అత్యవసర పరిస్థితిని విధించిందన్నారు. రాజ్యాంగాన్ని అపహస్యం చేసిందన్నారు.విపక్షనేత రాహుల్ గాంధీ >>2

## రీసెటిల్‌మెంట్ పాలసీకి సిఆర్‌డిఎ కార్యాచరణ

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని పరిధిలో కొత్తగా తీసుకొచ్చిన రీసెటిల్‌మెంట్ పాలసీని అమల్లోకి తెచ్చేందుకు సిఆర్‌డిఎ అధికారులు కార్యాచరణను అమలు చేసున్నారు. రీసెటిల్‌మెంట్ పాలసీలో భాగంగా స్థలానికి స్థలం, ఇంటి నిర్మాణానికి ఖర్చు ఇస్తామని బాధితులకు అధికారులు స్పష్టం చేసారు. రాజధాని పరిధిలో ఉన్న ఆర్టిరియల్ రోడ్లు కొన్ని గ్రామాల మధ్యలో నుండి వెళుతున్నాయి. వాటిని విస్తరించాలంటే ఇళ్లను అనివార్యంగా తొలగించాల్సి ఉంది. ఒక్కో రోడ్డు 150 అడుగులకు పైబడి ఉండటంతో ఇళ్లు కోల్పోయే వారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. దీనికి సంబంధించి రెండు నెలల క్రితం సిఆర్‌డిఎ రీసెటిల్‌మెంట్ పాలసీ పేరుతో డ్రాఫ్ట్‌ను విడుదల చేసింది. గ్రామాల్లోనూ ఇక నుండి ఇళ్లను తీసుకుంటారని, ఖర్చు తగ్గించుకునేందుకు కొత్త పాలసీని ప్రవేశపెడుతున్నారనే విషయాన్ని చెప్పింది.

ప్రస్తుతం దీన్ని అమలు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. నిడమర్రుతోపాటు కురగల్లు, రాయపూడి, ఐనవోలు, తుళ్లూరు, శాఖమూరు, మందడం, దొండపాడు గ్రామాల్లో నుండి రోడ్లు వేయాల్సి ఉంది. ప్రస్తుతం వాటిల్లోనూ ఇళ్లు కోల్పోయే వారికి రీసెటిల్‌మెంట్ పాలసీ ప్రకారం స్థలాలు, నష్టపరిహారం ఇస్తామని అధికారులు చెబుతున్నారు.త్వరలో ఆయా గ్రామాల్లోనూ పూర్తిస్థాయి సర్వే నిర్వహించనున్నట్లు సమాచారం. ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చిన సిఆర్‌డిఎ దానికి అనుగుణంగా గ్రామాల్లో భూములు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. తొలివిడతగా మంగళగిరి మండలంలోని నిడమర్రులో ఇళ్ల తొలగింపునకుసర్వేచేశారు.సర్వేప్రకారం సుమారు >>2

## ఒక పక్క వానలు, మరో పక్క ఎండలు

### విచిత్రంగా ఎపి వాతావరణం

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వాతావరణ పరిస్దితులు విచిత్రంగా ఉన్నాయి. పగలు ఎండలు అదరగొడుతున్నాయి, సాయంత్రం అయితే మబ్బులు కమ్మి ఈదురుగాలులు వీస్తున్నాయి,. కొన్ని చోట్ల వానలు పడుతున్నాయి.ఎండతో నిమిత్తం లేకుండా ఉదయం మొదలు సాయంత్రం వరకు విపరీతమైన ఉక్కపోత ఉంటుంది.దీంతో పిల్లలు,వృద్దులు ఇబ్బంది పడుతున్నాయి. గరిష్ట శీతలీకరణ స్థాయిలో ఎసిలు ఉన్నా, ఆ చల్లదనం కుడా ఉపశమనం ఇవ్వనంతగా ఉక్కపోత ఉంటుంది. ప్రధానంగా రాయలసీమ, ఉమ్మడి గోదావరి,ఉమ్మడి కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎండ తీవ్రత సగటున 43.5 డిగ్రీలుగా ఉంది. ఇక వివిధ ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల 48 గంటల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి >>2

## వేసవిసెలవుల్లో సిఫార్సులకు 'బ్రేక్'!

### మేనెల 1నుండి జులై 15వరకు స్వయంగా వచ్చే ప్రోటోకాల్ విఐపిలకే దర్శనాలు



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు.. ఆపై దేశం నలుమూలల నుండి కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో విఐపి బ్రేక్ దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం "బ్రేక్"వేసింది. వేసవిసెలవులు ముగిసే వరకు మేనెల 1వతేదీ నుండి జులై 15వతేదీ వరకు పూర్తిగా సిఫార్సు లేఖలపై విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అంతేగాక మే 1వతేదీ నుండి విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని మార్పుచేస్తూ ప్రయోగాత్మకంగా అమలుచేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. మేనెల 1వతేదీ నుండి ఉదయం 6గంటలకు విఐపి బ్రేక్ దర్శనాలు అమలుచేయనున్నారు. అదీ స్వయంగా తిరుమలకు వచ్చే ప్రోటోకాల్ విఐపిలకు మాత్రమే విఐపి బ్రేక్ దర్శనాలు కల్పిస్తామని టిటిడి ప్రకటించింది. ఈ నేపథ్యంలో వేసవిసెలవులు ముగిసేవరకు సామాన్యభక్తులకు ఏడుకొండల వెంకన్న దర్శనాలకు అధిక ప్రాధాన్యత కల్పించేందుకు ప్రణాళికలు అమలుచేయనున్నారు. వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం దేశం నలుమూలల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, భక్తులు >>2

## కస్టడీనుంచి జైలుకు ఐపిఎస్ పిఎస్ఆర్



**విజయవాడ,ఏప్రిల్27, ప్రభాతవార్తప్రతినిధి:** ముంబయి నటిని వేధించిన కేసులో అరెస్టైన సీనియర్ ఐపీఎస్ అధికారి పిఎస్ఆర్ ఆంజనేయలును సిఐడి అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. కోర్టు అనుమతితో విజయవాడ జిల్లా జైలు నుంచి ఆయన్ను కస్టడీలోకి తీసుకున్న సిఐడి అధికారులు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల తర్వాత సిఐడి కార్యాలయానికి తీసుకెళ్లారు. ఈ కేసులో కీలకవిషయాలపై ఆంజనేయులును ప్రశ్నించి.. ఆయన నుంచి సమాచారం రాబట్టి స్టేట్ మెంట్ రికార్డ్ చేయాలని సిఐడి అధికారులు భావించారు. అనూహ్యంగా ఆంజనేయులు ఇవాళ ఉదయం అస్వస్థతకు గురయ్యారు. దీంతో అధికారులు ఆయన్ను వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పిఎస్ఆర్ ఆంజనేయులు అస్వస్థతకు గురవడంతో ఆస్పత్రి వద్దకు వైఎస్ఆర్సీ నేత మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వెళ్లారు.

వైద్య పరీక్షల అనంతరం సిఐడి కార్యాలయానికి పిఎస్ఆర్‌ను సిఐడి పోలీసులు తీసుకెళ్లారు.

కోర్టు ఆదేశాల ప్రకారం ఉదయం 10 గంటలకు పీఎస్ఆర్ ఆంజనేయులును కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించాల్సి ఉంది. అయితే పీఎస్ఆర్‌కు బిపి హెచ్చుతగ్గుల కారణంగా ఆయన్ను >>2



టిసిఎస్ వరల్డ్ 10కె బెంగళూరు 2025 రైడ్‌లో పాల్గొన్న మహిళా బైక్ రైడర్లు

# సిఫార్సులకు 'బ్రేక్'!

>> పెద్దసంఖ్యలో తిరుమలకు వస్తున్నారు. ఇప్పటికే ప్రతిరోజూ లక్షమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకొంటుండగా 70వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయిస్తున్నారు. ఆలయంలో పూర్తిగా మహాలఘు విధానం అమలుచేస్తున్నారు. ఏప్రిల్ 15వతేదీ నుండే కొండకు వచ్చే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. దీంతో సర్వదర్శనానికి 20గంటల సమయం పడుతోంది. టైమ్‌స్లాట్ భక్తులకు ఏడెనిమిది గంటలు దర్శనం సమయం కేటాయిస్తుండగా, 300 రూపాయలు ఎస్ఇడి ప్రత్యేక దర్శనాలకు ఆరుగంటల సమయం కేటాయిస్తున్నారు. సాధారణ సామాన్యభక్తులు నేరుగా తిరుమలకు చేరుకుంటే సాధారణరోజుల్లోనే 10గంటల సమయం నిరీక్షించాల్సి వస్తుండగా వారాంతంలో ఈ రద్దీ పెరిగి 20గంటలు దర్శనం సమయం పడుతోంది. ఈ నేపథ్యంలో వేసవి సెలవుల రద్దీ దృష్ట్యా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులతో కీలకంగా సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకున్నారు.మే 1వతేదీ నుండి జులై 15వరకు పూర్తిగా విఐపి బ్రేక్ దర్శనాల సిఫార్సు లేఖలు రద్దుచేశారు. ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేనే వారికి ఉదయం 6గంటలకే విఐపి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. దీనివల్ల రాత్రిసమయాల్లో వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో వేచివుండే భక్తులను వేకువజామున సుప్రభాతసేవ నుండి ఉదయం 6గంటల వరకు నిరంతరాయంగా స్వామివారి దర్శనానికి అనుమతినిస్తారు. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు, విఐపిలు కూడా గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

**నిర్దేశిత సమయానికి క్యూలైన్లోకి రావాలి:**

తిరుమలలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో సామాన్యభక్తులు టైమ్‌స్లాట్ దర్శనాలకు వచ్చే వారు టోకెన్‌పై నిర్దేశించిన సమాయనికి వైకుంఠం క్యూలైన్లోకి ప్రవేశించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి విజ్ఞప్తి చేశారు. వేసవిరద్దీతో క్యూలైన్లలో ప్రవేశించే అన్ని దర్శనాల టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. ముందుగా వచ్చి తిరుమలలో ఇబ్బంది పడవద్దని, సమయానికి వచ్చి క్యూలైన్లో ప్రవేశిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. క్యూలైన్లలో భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని, సమయానికి క్యూలైన్లోకి రావాలని కోరారు.

# కాంగ్రెస్ నాయకుడు దారుణ హత్య

>> కారులో నుండి బయటకు లాగి వేట కొడవళ్లతో కిరాతకంగా నరికి చంపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే కారు నడుపుతున్న లక్ష్మినారాయణ కుమారుడు వినోద్‌తో పాటు మరో ముగ్గురు స్వల్పగాయాలతో బయటపడ్డారు. కుటుంబ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా వుండగా గత 19ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కెడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ వైకుంఠం శ్రీరాములు దంపతుల హత్య కేసులో లక్ష్మినారాయణ ముద్దాయిగా వున్నాడు. పాత కక్షలే హత్యకు దారి తీసినట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి హత్యను తీవ్రంగా ఖండిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

**ప్రాణహాని ఉందని హోం మంత్రికి ఫిర్యాదు :**

ప్రత్యర్థుల నుండి తనకు ప్రాణహాని వుందని తనకు బందోబస్తు కల్పించాలని కోరుతూ లక్ష్మినారాయణ రాష్ట్ర హోం మంత్రి అనితకు నెలన్నర క్రితమే విన్నవించినట్లు ఆయన అన్న కుమారుడు కరెంట్ గోవింద్ వాపోయాడు. అయినా పోలీసులు సరైన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించాడు.

**దళిత సంఘాల ఆధ్వర్యంలో ధర్నా :**

హత్యకు గురైన లక్ష్మినారాయణ కుటుంబాన్ని ఆదుకోవాలని, నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏరియా ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించారు. లక్ష్మినారాయణ హత్య జరిగిన విషయాన్ని తెలుసుకున్న జిల్లా ఎస్పి జగదీష్ ఆదివారం రాత్రి గుంతకల్లుకు చేరుకుని ధర్నా చేస్తున్న దళిత సంఘాల వారితో మాట్లాడుతూ లక్ష్మినారాయణ హత్య విషయమై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని జిల్లా ఎస్పి హామీ ఇచ్చారు.

# రూ. 49 వేల కోట్లతో టెండర్లు

>> నిలిచిపోయాయి. గత ఏడాది తిరిగి అధికారంలోకి వచ్చిన సిఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభానికి చర్యలు చేపట్టింది.ఇందుకు కేంద్ర సహకారం,ప్రపంచబ్యాంకు,ఆసియా అభివృద్ధి బ్యాంకు,ఇతర ఆర్థిక సంస్థలు నిధుల సమకూర్చడానికి సహకారం అందించేందుకు ముందుకు వచ్చాయి.దాంతో రాజధాని నిర్మాణ పనులు గాడిన పడ్డాయి. అంతేకాకుండా మే 2వ తేదీన అమరావతి పునః ప్రారంభం పేరిట ప్రధాని నరేంద్ర మోడీతో దాదాపు రూ.లక్ష కోట్ల పైగా వివిధ ప్రాజెక్టు పనులు శంకుస్థాపన చేయించే దిశగా ప్రభుత్వం ఏర్పాట్లు ముమ్మరం చేసింది. వెలగపూడి సచివాలయం వెనుక దాదాపు 250 ఎకరాల విస్తీర్ణంలో ఇందుకు చేపట్టినఏర్పాట్లు తుదిదశకు చేరుకున్నాయి.

**అమరావతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

ప్రధాని నరేంద్ర మోడీకి అధికారికంగా ఆహ్వానం పలికేందుకు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనతో దాదాపు గంటన్నరపాటుభేటీ అయ్యారు. ఈ సందర్భంగా అమరావతి నిర్మాణంపై రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను సిఎం మోడీకి వివరించారు. సంప్రదాయేతర ఇంధన వనరులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాన్ని గ్రీన్ ఫీల్డ్ మోడల్‌లో నిర్మించనున్నారు. అసెంబ్లీ, సచివాలయం, హెచ్ఒడి కార్యాలయాలు, హైకోర్టులు ఐకానిక్ భవనాలుగా నిర్మించనున్నారు. రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.77,250 కోట్ల రూపాయలతో ప్రణాళిక రూపొందిస్తే రూ.49 వేల కోట్లకు టెండర్లు పిలిచారు. ఐకానిక్ భవనాలతో పాటు నివాస భవన సముదాయాల నిర్మాణానికి రూ.12,700 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఆర్టీరియల్, సబ్ ఆర్టీరియల్ యుటిలిటీ కారిడార్లతో కూడిన రోడ్లు, వరద నిర్వహణ పనులు, ఇతర మౌలిక సదుపాయాలకు రూ.16,200 కోట్లు ఖర్చు చేయనున్నారు.

భూసమీకరణ మౌలిక సదుపాయాల కల్పనకు రూ.20,100 కోట్లు కలిపి మొత్తంగా 49 వేల కోట్ల రూపాయల పనులకు టెండర్లు పిలిచారు. దీనికి రూ.15 వేల కోట్లు కేంద్ర పూచికత్తుతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ రుణం అందించాయి. మరో 11 వేల కోట్ల రూపాయల హడ్కో రుణం సమకూరింది. అన్ని వసతులు పోను ప్రభుత్వం వద్ద దాదాపు 4 వేల ఎకరాల మిగులు భూమి ఉంటుందని అంచనా. ఎకరా 20 కోట్ల రూపాయల చొప్పున ఆ భూమిని తనఖా పెట్టినా స్వయం ఆర్థికాభివృద్ధి నగరంగా అమరావతి అభివృద్ధి చెందనున్నట్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో వివరించారు. రాజధాని అమరావతి నగరం రూ.30,885.5 కోట్ల పెట్టుబడుల్ని ఇప్పటికే ఆకర్షించింది. విద్యారంగంలో బిట్స్ అమరావతి, ఎక్స్ ఎల్ఆర్ఐ, విట్, ఏఐఐఎంలు, వైద్య రంగంలో ఈఎస్ఐతో పాటు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్, బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రులు తమ సంస్థల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. ఆతిథ్య రంగంలో హిల్టన్, మారియట్, నోవోటెల్, క్రోన్ ప్లాజాలు హోటళ్లు నిర్మించనుండగా, బ్యాంకింగ్ రంగంలో ఆర్బీఐ, ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, నాబార్డులు తమ క్యార్యాలయాల ఏర్పాటుకు సముఖత వ్యక్తం చేశాయి. ప్రభుత్వ రంగ సంస్థలైన సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్, విదేశ్ భవన్, హడ్కో, హెచ్‌పీసీఎల్‌లు అమరావతిలో ఏర్పాటు కానున్నాయి. భారతదేశంలోనే తొలి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు కానుంది. దీనికి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్‌లు తమ సహాయ సహకారాలు అందించనున్నాయి.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుతో పాటు సిఐఐ ఆధ్వర్యంలో గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్ అమరావతిలో ఏర్పాటు కానుంది. 1575 ఎకరాల్లో ఎజిసిలో ప్రభుత్వ భవనాల సముదాయాలను నిర్మించనున్నారు. శాసనసభ, సచివాలయం, హైకోర్టు, రాజ్‌భవన్, సీఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, న్యాయమూర్తులు, అఖిల భారత సర్వీసు అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస సముదాయాలు సైతం ఇందులోనే వస్తాయి. న్యాయమూర్తులు, మంత్రులు, కార్యదర్శుల బంగ్లాలు కూడా ఏజీసీలోనే నిర్మితమవుతున్నాయి. వచ్చేనెల 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు బిడ్లు దాఖలు చేసేందుకు గడువు నిర్దేశించారు.

బిడ్లను అదే రోజు సాయంత్రం 4 గంటలకు ఓపెన్ చేస్తారు. ఐకానిక్ టవర్ల నిర్మాణానికి గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.2,703 కోట్లతో టెండర్లను పిలిచారు. ప్రస్తుతం మొదటి ప్యాకేజీ కింద 1,126.51 కోట్ల రూపాయలతో జిఏడి టవర్, రెండో ప్యాకేజీలో 1,897.86 కోట్ల రూపాయలతో రెండు టవర్లు, మూడో ప్యాకేజీ కింద 1,664.45 కోట్ల రూపాయలతో మరో టవర్లను నిర్మించనున్నారు. వచ్చే 3 ఏళ్లలో ప్రారంభానికి నోచుకునే విధంగా 21వ శతాబ్దపు భవిష్యత్తు రాజధాని నిర్మాణంలో ప్రధాని నరేంద్రమోడీ పాల్గొననుండటం ఓ అరుదైన ఘట్టంగా పవర్ పాయింట్‌లో అభివర్ణించారు.రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాజధాని అమరావతిపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు జపాన్‌లో అనుసరిస్తున్న మియావాకి విధానం ద్వారా రాజధానిలో వేగంగా పచ్చదనం విస్తరింపచేయవచ్చన్న మోడీ సూచించారు.

రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. మియావాకి విధానం అనేది స్థానిక మొక్కలతో గ్రీనరీని వేగంగా, సమర్థవంతంగా సృష్టించడానికి ఉపయోగించే ఒక పద్ధతి. జపాన్‌కి చెందిన అకిరా మియావాకీ అనే వృక్షశాస్త్రవేత్త ఈ పద్ధతిని అభివృద్ధి చేశారు. ఈ పద్ధతిలో తక్కువ స్థలంలోనే వేగంగా, దట్టంగా చెట్లను పెంచడం సాధ్యమవుతుంది.



తమిళనాడులోని కోయంబత్తూరులో వ్యవసాయం వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# మరో పక్క ఎండలు

>> మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది.. కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆదివారం, సోమవారం తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పలుచోట్ల పడే అవకాశం ఉందని.. 30 40 కిమీ వేగంతో ఈదురుగాలులు కూడా వీయవచ్చని వాతావరణ శాఖ పేర్కొంది.. ఇక దక్షిణ కోస్తాలో చూస్తే ఆదివారం, సోమవారం వాతావరణం పూర్తిగా పొడిగా ఉండే అవకాశం ఉంది. ఆదివారం అల్లూరి జిల్లా కూనవరం, కాకినాడ జిల్లా జగ్గంపేట, కిర్లంపూడి, ఏలేశ్వరం మండలాల్లో తీవ్ర వడగాలులు,17 మండలాల్లో వడగాలులు ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని.. జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 28-04-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్ల పక్షం
శు.పాడ్యమి రా.9.12
భరణి రా.9.39
వర్జ్యం ఉ.8.14-9.39
దు.ము.12.31-ము.1.22, 2) 3.03-3.54
శుభసమయం : ఉ.7.10-7.45, సా.5.00-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం:** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలలో నూతన పరిచయాలు పెరుగుతాయి.

**వృషభం :** ఉద్యోగాలలో పని ఒత్తిడులు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. పనులలో అవాంతరాలు.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**కర్కాటకం:** గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా కార్యరూపంగా దాలుస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు.

**సింహం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో చికాకు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలలో చురుకుగా పాల్గుంటారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** చిన్ననాటి స్నేహితులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందతాయి.

**వృశ్చికం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు ప్రేయస్కరం.

**ధనుస్సు:** పరిస్థితులు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు పుంజుకుంటాయి. ఉద్యోగాలలో పురోభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** సన్నిహితుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. జీవితభాగస్వామి నుండి ధనలాభం పొందుతారు.

**కుంభం:** ప్రముఖుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మీనం:** వృత్తి, వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమించి ముందుకు సాగుతారు. స్వల్ప ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇటుకలు మోసిన ఎమ్మెల్యే సునీత

>> శ్రమదానం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే సునీత కూడా వారితో కలిసి శ్రమదానం చేశారు. సిమెంట్ ఇటుకలు మోస్తూ.. అలాగే ఇసుక గంపలు అందుకుంటూ పనులు చేశారు. మండుటెండలో కూడా ఆమె ఈ పనులు చేశారు. అనంతరం గ్రామస్థులతోనే కలిసి గుడి మెట్ల వద్ద భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే నెల 14,15,16 వ తేదీలలో 1అమ్మవారి ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉత్సవాల కోసం ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. పంచాయతీ వాసులంతా ఐక్యంగా నిర్వహించుకునే ఈ ఉత్సవాల కోసం శ్రమదానం చేయడం నా బాధ్యత అన్నారు. ఇది నా ఊరు అని.. నేను ఇక్కడ పనుల్లో పాలుపంచుకోవడం నా బాధ్యత అని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# కస్టడీనుంచి జైలుకు ఐపిఎస్ పిఎస్ఆర్

>> కస్టడీలోకి తీసుకోవడంలో ఆలస్యమైంది. దాదాపు గంట ఆలస్యంగా కస్టడీలోకి తీసుకుని విజయవాడ జీజీహెచ్‌కు తరలించారు. మూడు రోజుల పాటు పిఎస్ఆర్‌ను ప్రశ్నించాల్సి ఉంది. ఈ 3 రోజుల విచారణలో కీలక విషయాలు బయటపడతాయని భావిస్తున్నారు. దీనివెనకున్న సూత్రధారులు, కీలక పాత్రధారుల, అంతిమ లబ్ధిదారులు ఎవరనే విషయం బయటపడుతుందని చెబుతున్నారు. ముంబై నటిని వేధించి ఆమె ఓ పారిశ్రామికవేత్తపై పెట్టిన కేసు ఉపసంహరించుకునేలా చేయడంలో మొత్తం కుట్రపన్నిందెవరనే విషయం విచారణలో బయటపడుతుందని సిఐడి అధికారులు భావిస్తున్నారు. న్యాయవాదుల సమక్షంలో సాయంత్రం 5 వరకు పిఎస్ఆర్ ఆంజనేయులు విచారణ కొనసాగవలసి ఉండగా ఆయన అస్వస్థత కారణంగా వాయిదా పడింది.

# 15 నిమిషాల రోడ్ షో

>> 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. హెలికాప్టర్‌లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్‌కు ప్రధాని చేరుకుంటారు.

అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ మేర రోడ్డు షో ఉంటుంది. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు సాగనుంది. 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్ సందర్శన ఉంటుంది. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభ జరగనుంది. అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభలో ప్రధాని మోడీ ప్రసంగిస్తారు. సాయంత్రం 5.10 గంటలకు హెలికాప్టర్‌లో ప్రధాని బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.20కి గన్నవరం నుంచి ఢిల్లీ బయల్దేరి వెళతారు.

# ఎన్ఐఎకు అప్పగింత

>> తొలుత సిఆర్పీఎఫ్ క్విక్ యాక్షన్ టీమ్ స్పందించింది. మొత్తం 25 మంది కమాండోలతో కూడిన బృందం రాళ్లు, బురద మార్గంలో దాదాపు 40.45 నిమిషాలు ట్రెక్కింగ్ చేసి ఘటనా స్థలానికి చేరుకుంది. వెంటనే పహల్గాం చుట్టూ సిఆర్పీఎఫ్ యూనిట్ చెక్‌పోస్టులు, ఘటనా స్థలానికి సమీపంలో సురక్షిత పాయింట్లను ఏర్పాటుచేసింది. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని పర్యాటకులను ఇతర ప్రాంతాలకు తరలించారు.

ఇదిలా ఉండగా ఎన్ఐఎ చేతికి కీలక ఆధారాలు చిక్కాయి. బైసారన్‌కు వచ్చే టూరిస్టులకోసం రీల్స్‌ను చిత్రించే ఒక స్థానిక వీడియోగ్రాఫర్ దాడిమొత్తాన్ని కెమేరాలో బంధించాడు. దాడిజరిగే సమయంలో ఆతడు ఒక చెట్టుపై దాక్కొని మొత్తం చిత్రీకరించాడు. ఆ విడియోల ఆధారంగా జరిగిన దారుణం వరుసక్రమంలో తెలుసుకనేందుకు ఎన్ఐఎకు కీలకంగా మారాయి. ఉగ్రవాదులు రెండుగ్రూపులుగా విడిపోయి లోయలో వేరువేరు దిక్కులనుంచి కాల్పులు జరిపినట్లు గుర్తించారు. తొలుత ఇద్దరు ఉగ్రవాదులు సందర్శకులను ముస్లిం మతాచారం పాటించాలని బెదిరించారు.

తర్వాత సుమారు నలుగురిని కాల్చివేసారు. పర్యాటకులు తలోదిక్కుకు పారిపోగా జిప్‌లైన్ అనే ప్రదేశంనుంచి మరో ఇద్దరు ఉగ్రవాదులు బయటకు వచ్చి కాల్పులు ప్రారంభించారు. ఈఫోటోగ్రాఫర్ ప్రాణాలు కాపాడుకోడానికి పరుగెత్తి తూటాలను తప్పించుకోడానికి చెట్టుకొమ్మపై దాక్కున్నాడు. తర్వాత మొత్తం చిత్రీకరించాడని ఒక సీనియర్ అధికారి వెల్లడించాడు. ఉగ్రవాదులు స్థానికులనుంచి రెండుఫోన్లు కూడా లాక్కునట్లు గుర్తించాయి. వీటి ఆధారంగా ట్రాకింగ్‌చేసి ఉగ్రవాదులున్న ప్రాంతాలను గుర్తించే అవకాశం ఉందని చెపుతున్నారు. దాడి తర్వాతనుంచి అవి స్విచాఫ్ అయినట్లు గుర్తించారు. ఘటనాస్థలంలో ఎకె47, ఎం4 రైఫిల్ ఖాళీ తూటాలను గుర్తించారు.

# సిఆర్‌డిఏ కార్యాచరణ

>> 78 ఇళ్లు తొలగించాల్సి ఉందని గుర్తించినట్లు తెలిసింది. ఇక రాజధాని అమరావతి విస్తరణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పుడున్న 54 వేల ఎకరాలకు తోడు అదనంగా 44,676 ఎకరాలు సమీకరించనున్నారు. దీనికోసం మూడు మండలాల పరిధిలో 11 గ్రామాలను గుర్తించారు. కొత్తగా సేకరించే గ్రామాలతో కలిపి రాజధాని ప్రాంతం మొత్తం లక్ష ఎకరాలకు చేరుకుంటుంది. వారం రోజుల్లో నోటిఫికేషన్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు సమీకరణకు నోటిఫికేషన్ ఇవ్వగానే సిఆర్‌డిఏ సమీకరణ ప్రక్రియ చేపట్టనుంది. 2015లో తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల పరిధిలో ప్రస్తుత రాజధానిగా నిర్ణయించిన ప్రాంతంలో సమీకరించిన భూముల్లో రైతులకు ఇప్పటి వరకూ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇవ్వలేదు. కొత్తగా మరోసారి పూలింగు అంటే రైతుల్లో ఆందోళన మొదలైంది. ఇన్నర్ రింగురోడ్డుకు ఆనుకుని ఉన్న అన్ని ప్రాంతాలతోపాటు, ఎర్రుపాలెం, నంబూరు రైల్వేలైన్‌కు అవసరమైన భూములను కలిపి సమీకరణ చేయనున్నారు.

రాజధాని పరిసరాలల్లో స్మార్ట్ ఇండ్రస్టీస్ ఏర్పాటుకు భూ సమీకరణ చేస్తామని, అభ్యంతరాలున్నా రైతులందరూ అంగీకరించినట్లు అధికారులు చెబుతున్నారు. కొత్తగా పూలింగ్ చేపట్టబోయే గ్రామాల్లో తుళ్లూరు మండల పరిధిలోని హరిశ్చంద్రాపురం, వడ్డమాను రెవెన్యూ గ్రామాలను పూర్తిగా చేర్చారు. హరిశ్చంద్రాపురంలో 2,429 ఎకరాలు, వడ్డమానులో 1,937 ఎకరాలను సమీకరించనున్నారు. పెదపరిమిలో 6,513 ఎకరాలు తీసుకోనున్నారు. అమరావతి మండల పరిధిలోని వైకుంఠపురంలో 3,360 ఎకరాలు, ఎండ్రాయిలో 2,167, కర్లపూడిలో 2,947, మోతడకలో 2,345, నిడుముక్కలలో 2,013 ఎకరాలు సమీకరణ కింద తీసుకోనున్నారు. తాడికొండ మండల పరిధిలో తాడికొండలో 12,797 ఎకరాలు సమీకరణ పద్ధతిలో తీసుకోనున్నారు. కంతేరులో 3,671, మంగళగిరి మండలం కాజలో 4,492 ఎకరాలు మొత్తం 44,676 ఎకరాలు సమీకరణ కింద తీసుకునేందుకు రంగం సిద్ధం చేశారు. గుంటూరు, పల్నాడు జిల్లాల కలెక్టర్లు నోటిఫికేషన్ ఇచ్చిన వెంటనే కార్యాచరణ ప్రారంభించేందుకు వీలుగా సిఆర్‌డిఏ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# కట్టడి చేసిన అంబేద్కర్

>> రాజ్యాంగం పట్ల గౌరవభావం లేకుండా వ్యవహరిస్తుందన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తితోనే ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని ప్రజలు కూలదేసారన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ అంబేద్కర్‌ను అనేక విధాలుగా అవమానించారన్నారు.దేశంలో అరాచకశక్తుల కుట్రలను తమ ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు.ఉగ్రవాదుల దుశ్చర్యలను అణివేస్తామన్నారు. ప్రధాని మోడీ ఎంపీగా పార్లమెంటులోకి అడుగుపెడుతుండగా అక్కడి మెట్లను మొక్కిన విషయం మరువకూడదన్నారు. రాజ్యాంగాన్ని పటిష్టం చేస్తూ ప్రధాని పనిచేస్తున్నారు. అంబేద్కర్ జన్మించిన ప్రాంతంలో అద్భుతమైన స్మారక కేంద్రం ఏర్పాటుకు,ఆయన బౌద్దాన్ని స్వీకరించిన ప్రాంతాల్లో అంబేద్కర్ స్మారక కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.బాబా రాజ్యాంగం రాసిన ఢిల్లీలోని భవనాన్ని,అంబేద్కర్ ఆర్థిక శాస్త్రం చదువుకున్న లండన్‌లోని భవనాన్ని కొనుగోలు చేసామన్నారు.మొత్తం అయిదు ప్రాంతాల్లో బాబా సాహెబ్ స్మారక కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు.పార్లమెంట్ భవనంలో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటుకు భారతీయ జనతాపార్టీ పోరాటం సాధించి,విజయం సాధించామన్నారు. దక్షిణ భారతదేశంలో కూడా అధికారంలోకి వస్తామన్నారు. తమిళనాడు, తెలంగాణలో బిజెపి ప్రభుత్వాలు వస్తాయన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్నారు.అంబేద్కర్ ఉత్సవాలని ఎన్నో సంవత్సరాల నుంచి ఎంతో ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ జయంతి అనేది ఏప్రిల్ 14వ తేదీన కాకుండా ఒక 10 రోజులపాటు దేశ వ్యాప్తంగా నిర్వహించాలని బిజెపి నిర్ణయించిందన్నారు. అంబేద్కర్ ఒక దళిత సామాజిక వర్గంలో జన్మించి అనేక ఒడిదుడుకులు ఎదురుకున్నారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో అవమానాలకి గురయ్యారు.ఒక మేధావిగా ఆయన ఎదిగి అనేక పోరాటాలు చేసారు.బడుగు బలహీన వర్గాల్లో చైతన్యం నింపారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసారు.

**దేశ భక్తి కలిగిన వ్యక్తి అంబేద్కర్**

కమ్యూనిస్ట్ సిద్ధాంతాలని కాదన్నారని అంబేద్కర్‌ని ఓడించాలని, అవమానపరచాలని అనేక విధాలుగా ఇబ్బందులకి గురిచేసారు. స్వాతంత్ర ఉద్యమంలో అంబేద్కర్ కీలక పాత్ర వహించారు. అంబేద్కర్ ఎంపీగా పోటి చేస్తే ఓడించాలని నెహ్రూ విస్తృతంగా ప్రచారం చేసారు. కాంగ్రెస్ ప్రచారాన్ని తిప్పి కొట్టి పార్లమెంట్‌కి పంపించేలా మేధావులు కీలక పాత్ర వహించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచేలా కాంగ్రెస్ వ్యవహరించింది.కాంగ్రెస్ అధికారాన్ని నిలుపుకోవడం కోసం రాజ్యాంగాన్ని అనుకూలంగా మార్చుకున్నారు. రాజకీయ సంక్షోభం తీసుకురావాలని అత్యవసర పరిస్థితులు రావాలని కాంగ్రెస్ కోరుకునేది రాజకీయ స్వలాభం కోసం ఆనాడు కాంగ్రెస్ పాలన ఉండేది.మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన అంబేద్కర్ రాజీనామా చేసేలా కాంగ్రెస్ వ్యవహారించింది. అడుగడుగునా అంబేద్కర్ ని అవమానపరిచేలా కాంగ్రెస్ చేసింది.ఎన్నో కష్టాలుపడ్డ అంబేద్కర్ దేశం బలంగా ఉండాలి ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని కోరుకునేవారు. అంబేద్కర్ ఒక మేధావి అయినప్పడికి అనేక రకాలుగా కాంగ్రెస్ అవమానపరిచింది.మొదటి సారి ప్రధాని మోదీ ఎన్నిక అయినప్పుడు అంబేద్కర్ కి నివాళులు అర్పించి పార్లమెంట్ లోకి అడుగుపెట్టారు. అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితోనే బిజెపి ప్రభుత్వం పని చేస్తుంది.రాజ్యాంగాన్ని మరింత శక్తీవంతంగా ఉండాలని మోడీ ప్రభుత్వం పని చేస్తుంది. రాజ్యాంగానికి గౌరవంఉండేలా మోడీప్రభుత్వంఉంటుంది. అంబేద్కర్ అంతిమ సంస్కారం చేసిన స్థలాన్ని అద్భుతంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.

# పాఠశాల విద్యలో సంస్కరణలు

>> చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో 45 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే ఇక్కడ తరగతికి ఒక్క టీచర్‌ను కేటాయిస్తారు. రాష్ట్రంలో 294 హైస్కూల్ ప్లస్‌లు కొనసాగనున్నాయి. వీటిల్లో 1 నుంచి 12 లేదా 6 నుంచి 12 తరగతులు ఉంటాయి. గత సర్కార్ లో హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇంటర్మీడియట్ బోధనకు ఉపాధ్యాయులనే నియమించారు. దీంతో వీటిని పాఠశాల విద్యలోనే కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ క్రమంలోనే విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ కీలకం. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్‌ను పెంచే బాధ్యత ఉపాధ్యాయులదే. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కలిసికట్టుగా ప్రతి స్కూల్‌లో ప్రవేశాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ నుంచి డిఇఒ, హెచ్‌ఎంలకు ఆదేశాలు అందాయి. ప్రస్తుతం ఉన్న దానికంటే 10 శాతం పెంపు ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రతి క్లస్టర్ పరిధిలో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ తక్షణమే చేపట్టాలని, దీని పర్యవేక్షణ బాధ్యతను ప్రధానోపాధ్యాయులకు అప్పగిస్తూ ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొన్నారు. అంగన్వాడీ, డిఆర్‌డిఎ , గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమన్వయంతో డ్రైవ్‌ను క్లస్టర్ హెచ్‌ఎంలు నిర్వహించాలి. ప్రతి స్కూల్ ను హెచ్‌ఎంలు సందర్శించాలి. ప్రస్తుతం పిపి1 (ప్రీ-ప్రైమరీ1), పిపి2 చదువుతున్న చిన్నారుల డేటాను అంగన్వాడీ కార్యకర్తలు సేకరిస్తున్నారు. వేసవి సెలవుల అనంతరం ఆ చిన్నారులందరూ కచ్చితంగా ప్రభుత్వ స్కూళ్లలో ఒకటో తరగతిలో చేరేలా చర్యలు తీసుకోవాలి.

ఆయా గ్రామాల్లో ఉన్న 18 సంవత్సరాలలోపు వయసువారందరూ అంగన్వాడీ, ఫౌండేషన్, మోడల్ ప్రైమరీ, యూపీ, ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, పాలిటెక్నిక్, కెజిబివిలు, నైపుణ్య శిక్షణ కేంద్రాల్లో ఎక్కడో ఒక చోట తప్పనిసరిగా చేరాలి. ప్రైవేటు స్కూళ్లకు మాత్రం వెళ్లకూడదు. సంవత్సరం పాటు పిల్లలను ట్రాక్ చేస్తూనే ఉండాలని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. అర్హులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, అధ్యాపకుల పర్యవేక్షణలో ఉచితంగా బోధన ఉంటుందని తల్లిదండ్రులకు చెప్పి పిల్లలను చేర్పించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

28-4Pg3exHMNWJQE.qxd:28-4Pg3exHMNWJQE.qxd 01/01/01 8:43 AM Page 1






అలిపిరి నడకమార్గంలో యాత్రికుల లగేజీలు తనిఖీ చేస్తున్న పోలీసులు, ఘాట్‌లో లింకురోడ్డులో వాహనాల తనిఖీలు

# నడకదారుల్లో గట్టి నిఘా

## తిరుమలలో మఠాలు, విశ్రాంతి గృహాల్లో ఏకకాలంలో తనిఖీలు

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు ఉన్న ఘాట్‌రోడ్లు మార్గాలతోపాటు రెండు కాలినడక మార్గాల్లో తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం, ఆక్టోపస్ బలగాలు గట్టి నిఘా ఉంచాయి. ప్రత్యేక బృందాలతో యాత్రికులు బసచేసే గోగర్భమ్‌డ్యామ్ సమీపంలోని మఠాలలో, వసతిసముదాయాలు, విశ్రాంతి గృహాల్లో ఏకకాలంలో క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ఈ ప్రక్రియ 24గంటలూ అణువణువూ నిశితంగా పరిశీలించి, యాత్రికుల పేరుతో గదుల్లో దిగిన, బసచేస్తున్న వారి వివరాలు, ఆధార్‌కార్డులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం వేకువ జామున 3గంటల నుండి అలిపిరి నడకమార్గం, 5గంటల నుండి శ్రీవారిమెట్టుమార్గాల్లో తిరుమల పోలీసులు, విజిలెన్స్ సిబ్బంది బృందాలుగా విడిపోయి మెట్లమార్గంలో యాత్రికులను, వారి లగేజీలను తనిఖీ చేశారు. కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడితో హిందూ పుణ్యక్షేత్రం తిరుమలపై కేంద్ర నిఘా వర్గాలు, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక ఫోకస్‌పెట్టింది. కొండకు వస్తున్న వారెవరు, వారి లగేజీలను నిశితంగా పరిశీలించిన తరువాత అనుమతి ఇస్తున్నారు. తిరుమల ఆర్టీసి బస్టాండుతోపాటు అతిథిగృహాల్లో బసచేసిన వారి వివరాలను తెలుసుకుంటున్నారు. ఆయా విశ్రాంతి గృహాలు, అతిథిగృహాల్లో మేనేజర్లు, సిబ్బందికి పోలీసులు స్పష్టమైన సూచనలు, జాగ్రత్తలు చేస్తున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో తిరుమల డిఎస్పీ కె.విజయశేఖర్ నేతృత్వంలో సిఐలు, ఎస్ఐలు, ఆక్టోపస్ బలగాలు, విజిలెన్స్ సిబ్బంది భారీసం ఖ్యలో బృందాలుగా విడిపోయి బాంబుడిస్పోజల్ టీమ్స్, పోలీసు జాగిలాలు, ప్రత్యేక పోలీసు బృందాలు తనిఖీలు చేస్తున్నారు. తిరుమల అంతటా ఏకకాలంలో వందలసంఖ్యలో భద్రతా బలగాలు వేలాదిమంది యాత్రికుల కదలికలపై, లగేజీలపై డేగకన్నేసి తనిఖీలు కొనసాగిస్తు న్నారు. యాత్రికులు కూడా పోలీసులకు సహకరించాలని, ఎవరైనా అను మానాస్పద వ్యక్తులు కనిపించినా, అనుమానా స్పద వస్తువులు ఉన్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నారు.

**ప్రతి వాహనం అణువణువూ తనిఖీ:** ఉగ్రదాడితో తిరుమలను అప్రమత్తంచేసిన పోలీసు ఉన్నతా ధికారులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. తిరుపతి జిల్లా పోలీసులు, టిటిడి విజిలెన్స్ అధికారులు శ్రీవారి దర్శనం కోసం వస్తున్న భక్తుల వాహనాలను, వివరకు ఆర్టీసి బస్సులను వాటిలోని సామాగ్రిని,భక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ప్రయాణికుల లగేజీలను స్కానింగ్ యంత్రాల్లో మరింత నిశితంగా పరిశీలన చేసిన అనంతరం తిరుమలకు పంపుతున్నారు. అలిపిరి నుండి తిరుమలలోని దేవదేవుని ఆలయం వరకు బాంబ్‌డిస్పోజల్ టీమ్ పోలీసులు, పోలీసు జాగిలాలు జల్లెడపడుతున్నాయి. శ్రీవారి ఆలయం నలువైపులా, ఆలయానికి ఎదురుగా ఉన్న గొల్లమండపంపైన ఏపిఎస్‌పి ,ఆక్టోపస్ పోలీసు లను మరింత అప్రమత్తం చేసి అలర్ట్‌గా ఉండా లని ఎప్పటికప్పుడు వాకీటాకీ ద్వారా హెచ్చ రిస్తున్నారు. కొండపై సిసికెమెరాల పనితీరును మరింతగా అదనపు సిబ్బందితో నిఘా ఉంచి కమాండ్ కంట్రోల్ రూమ్‌ను పటి ష్టం చేశారు. అక్కడి సిబ్బందితో నిరంతరా యంగా జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ, డిఎస్పీ, సిఐలు, రిటీల్ ద్వారా జాగురుకతతో వ్యవహరించాలని ఆదేశిస్తున్నారు. ముఖ్యంగా తిరుమలలో కల్యాణకట్ట, అన్నదానం కాంప్లెక్స్, షాపింగ్ కాం ప్లెక్స్,వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లు, నారాయణ గిరి ఉద్యానవనాలు ప్రాంతాల్లో సిసికెమెరాలను మరింత క్షుణ్ణంగా పర్యవేక్షి స్తున్నారు. ఎక్కడైనా, ఎవరైనా అనుమానాస్పదంగా, కొత్తగా తచ్చా డుతున్నా క్షణాల్లో కనిపెట్టేలా సిబ్బంది అలర్ట్‌గా ఉన్నారు.

# సత్వరం ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్లకు డిఎస్పీలు

## మే 5న చలో విజయవాడ

### రాష్ట్ర బహుజనసేన అధ్యక్షుడు చందు

**చిత్తూరు రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో గుట్టు చప్పుడు కాకుండా 98 మంది ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ల డిఎస్పీ పోస్టులను రద్దు చేసిందని రాష్ట్ర బహుజనసేన అధ్యక్షులు చందు ఆరోపించారు. ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీస్ స్టేషన్ డిఎస్పీలు ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంను పక్కాగా అమలు చేయడంతోపాట ఎస్సీ, ఎస్టీ బాధిత వర్గాలకు మెరుగైన సత్వర న్యాయం అందించడానికి, చట్టంను పటిష్టంగా అమలు చేయడానికి జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సుల మేరకు 2014 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ సెల్ పోలీసు స్టేషన్ డిఎస్పీల వ్యవస్థ ఏర్పాటు అయ్యిందన్నారు. గత ప్రభుత్వం 2024 సంవత్సరంలో ఈ వ్యవస్థను రద్దు చేసినప్పటికి ఆపై రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభఉత్వానికి ఈ విషయం తెలిసినప్పటికీ దీని గురించి ఏ మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించకుండా చట్టంను నీరుకార్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తే తిరుగుబాటు ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు. ఈ విషయంపై మే 5వ తేదీన ఎస్సీ, ఎస్టీ సంఘాలు, ఇతర ప్రజా సంఘాలు, కలసివచ్చే రాజకీయ పార్టీలతో కలిసి విజయవాడ నడిబొడ్డున మహాధర్నా కార్యక్రమంను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బహుజనసేన కార్యదర్శి గోవిం దప్ప, చిత్తూరు జిల్లా అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు కుమార్, నాయకులు హరివర్ధన్, బాలు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ గరికపాటి శివకు జాతీయ అవార్డు

**విజయవాడ, ఏప్రిల్ 27,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక సేవకుడు, సీనియర్ జర్నలిస్ట్ గరికపాటి శివను నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ సంఘం ఘనంగా సత్కరించింది. రాజస్థాన్ రాష్ట్రం బికనీర్ లో దేశం శాంతి,ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మీడియా సంఘటితంగా పోరు నిర్వహణ, జర్నలిస్టులపై దాడులు, వారికి నెలవారి పెన్షన్లు, వైద్యసేవలకు పరిమిత తొలిగింపు, పాత్రికేయులపై దాడు వంటి అంశాలపై జాతీయ కార్యవర్గ సమావేశంలో చర్చించారు.ఈ సమావేశంలో సామాజికంశాలపై ఎలక్ట్రానిక్ రంగంలో పరిష్కారాన్ని నిర్దేశించే కథనాలను అందించినందుకు శివకు అవార్డును అందించారు.ఎన్ యూ జే (ఐ) సంఘ జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ, సెక్రటరీ జనరల్ త్రివిధ నారాయణ , మహిళా కార్యదర్శి అభినయ నిఘాయన్ చేతులమీదుగా రాజస్థాన్ సాంప్రదాయంలో శివను ఘనంగా సన్మానించారు. సంఘ జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జాతీయ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, సింహాద్రి కృష్ణ ప్రసాద్, బద్దం సుమలత తదితరులు పాల్గొన్నారు.

# విద్యను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం: మాజీ మంత్రి నాగార్జున

**విజయవాడ, ఏప్రిల్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కూటమి పాలకులు విద్యను నిర్వీర్యం చేస్తున్నారని వైకాంగ్రెస్ నేత,మాజీ మంత్రి మేరుగ నాగార్జున ఆరోపించారు. వైఎస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు చదువుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా అమ్మ ఒడి ద్వారా ప్రతీ తల్లి ఖాతాలో 15 వేల రూపాయలు జమచేశారని, ఏపీలో గొప్ప సంస్కరణకు జగన్ ఆద్యుడని ఆయన తెలిపారు. చంద్రబాబు అమ్మ ఒడి పథకాన్ని తల్లికి వందనంగా పేరుమార్చారని, ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అంతమందికీ 15 వేలు ఇస్తామని ఊదరగొట్టారన్నారు. ఇంటింటికి వెళ్లినీకు 15 వేలు నీకు 15 వేలు అని చెప్పి నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఖజానా ఖాళీ అయ్యిందని చంద్రబాబు చెబుతున్నాడన్నారు మేరుగ నాగార్జున. తల్లికి వందన పథకాన్ని ఇన్స్టాల్మెంట్‌లో ఇస్తామంటున్నారని ఆయన ఆరోపించారు. ప్రతీ కుటుంబాన్ని ఆదుకుని చదివించిన జగన్‌ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్‌ది అని ఆయన వ్యాఖ్యానించారు. చంద్రబాబు తీరు ఓడదాటే వరకూ ఓడ మల్లన్న దాటిన తర్వాత బోడిమల్లన్న అన్న చందంగ ఉందని, మంచినీరు దొరకడం లేదేమో కానీ ఏపీలో ముందు ఏరులై పారుతోందన్నారు. తల్లికి వందనం పథకానికి ఎలాంటి షరతులు పెట్టకుండా వెంటనే ఇవ్వాలని సామాజీక విప్లవంలో పేటెంట్ తెచ్చుకున్న జగన్ ఆలోచనలు అమలు చేయాలని ఆయన కోరారు. 72919 కోట్లను విద్య కోసం జగన్ మోహన్ రెడ్డి ఖర్చు చేశారని ఆయన అన్నారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలలు, జిజిహెచ్‌లో పూర్తి స్థాయి నియామకాలు

**విజయవాడ,ఏప్రిల్27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం మెడికల్ కాలేజీలు, సర్వజన వైద్యశాలలు(జీజీహెచ్)ల్లో నియామకాలకు చర్యలు చేపట్టింది.సుదీర్ఘకాలం నుంచి పూర్తి స్థాయి సూపరింటెండెంట్లు లేని జీజీహెచ్‌ల్లో ఖాళీలను భర్తీ చేస్తోంది. కొత్త ప్రిన్సిపాళ్లు, సూపరిం టెండెంట్ల నియామకానికి సీఎంచంద్రబాబు ఆమోదం తెలిపారు. ఆంధ్ర వైద్యకళాశాలకు కొత్త ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సంధ్యాదేవిని నియ మించారు. కాకినాడ ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ విష్ణువర్ధన్‌ను, నెల్లూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రాజేశ్వరిని నియమించారు. ఒంగోలు జీజీహెచ్‌కు కొత్త సూపరింటెండెంట్‌గా డాక్టర్ సుబ్రహ్మణ్యం, శ్రీకాకుళం జీజీహెచ్ కు సూపరింటెండెంట్‌గా డాక్టర్ అమూల్య, తిరుపతి జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ రాధ నియమితులయ్యారు. విజయవాడ జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ తిజు రావుకు పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. మచిలీ పట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్‌గా డాక్టర్ వి.మన్నథరావును నియమించారు. 8 మంది ప్రొఫెసర్లకు వైద్య విద్య అదనపు డైరెక్టర్ హో దాకు పదోన్నతి కల్పించారు.ఇదే సందర్భంలో పీపీపీ ప్రాతిపదికన మెడికల్ కాలేజీల నిర్మాణం, రాయితీ ఒప్పందాలు, ఆర్ఎఫ్‌పీల పరిశీలనకు ఓ కమిటీని ఏర్పాటు చేస్తూ కొద్దిరోజుల కిందటే ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంలో బోధనాసుపత్రుల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వానికి కేపీఎంజీ కన్సల్టెన్సీ ఓ నివేదికను సమర్పించింది. ఈ నివేదికపై అధ్యయనంచేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేసేందుకుగానూ ప్రభుత్వం ఈకమిటీని నియ మించింది. వైద్యారోగ్యకుటుంబసంక్షేమశాఖ కమిషనర్ నేతృత్వంలో కమిటీని నియమించారు. కమిటీలో సభ్యులుగా ఏపీఎంఎస్ఐడీసీ, ఎన్టీఆర్ వైద్యసేవాట్రస్టు, వైద్యవిద్యాడైరెక్టర్ తదితరులను నియమిస్తూ ఉత్తర్వులు వెలువ డ్డాయి.ఈమేరకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలు జారీ చేశారు.

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం బారులు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఆలయాధికారులు ఆదివారం సాయంత్రం అందించిన సమాచారం మేరకు 30వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు ప్రారంభించినప్పటి నుంచి లేని విధంగా 8766 పూజలు జరిగాయి.స్వామి అమ్మవార్ల అభిషేకాలు 139 జరిగాయి. ఒక్కరోజు టిక్కెట్లు ద్వారా ఆలయానికి రూ.1.02కోట్లుకు పైగా వచ్చినట్లు సమాచారం. టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన భక్తులు 10442 మంది ప్రత్యేక దర్శన టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని, ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు. అయితే శనివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

చేరుకున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది. తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది.

**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి ఎన్నో స్థలాలను కేటాయిస్తున్నా చాలటం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడుపగలాల్సిందే. ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. ఆదివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతరరాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.

# ఆర్డిటికి నిధుల కొనసాగింపు బాధ్యత చంద్రబాబుదే

## ప్రధాని, సీఎంకు లేఖ రాసిన వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త బ్యూరో:** కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన చొరవ తీసుకుని ఆర్డిటి సంస్థకు ఎఫ్‌సిఆర్‌ఏ (ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్) రిజిస్ట్రేషన్‌లు పునరుద్ధరించడంలో చొరవ తీసుకోవాలని వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ. ఎన్నో దశాబ్దాలుగా అనంతపురం జిల్లాలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన, మహిళా సాధికారత, క్రీడల అభివృద్ధిలో ఆర్డిటి సంస్థ కీలకంగా పని చేస్తోందన్నారు. అనంతపురం జిల్లాతోపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలు, తెలంగాణ రాష్ట్రంలో ఆర్డిటి సంస్థ పలు సేవలను అందిస్తోందన్నారు. దాదాపు 3,500 గ్రామాలలో గ్రామీణ అభివృద్ధి, కుటుంబాల ఆదాయం పెంచే పనులు చేస్తూ ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన 4.5 లక్షలకుపైగా ప్రజలకు ఆర్డిటి సేవలు అందిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అందించడంతోపాటు పదే విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థికంగా బాసటగా నిలుస్తోందన్నారు. వీటితోపాటు ఆర్డిటి సంస్థ ఇప్పటి వరకు 84,791 మంది నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. పార్టీలకు, మతాలకు సంబంధం లేకుండా దేశంలోని ఎంతో మంది ప్రముఖుల మన్ననలు ఆర్డిటి పొందిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆర్డిటి సంస్థ తెలుగు రాష్ట్రాల్లో చేస్తున్న సేవలు తెలియనివి కావన్నారు. ఒక వేళ ఆర్డిటి విదులపై అభ్యం తరాలు ఉంటే ఏమిటో స్పష్టంగా చెప్పాలని అలా కాకుండా నిధులను అడ్డుకునే ప్రయత్నం చేయడం



పిఎం, సీఎంలకు రాసిన లేఖను చూపుతున్న అనంత వెంకటరామిరెడ్డి

సమంజసం కాదన్నారు. ఎఫ్‌సిఆర్‌ఏ పునరుద్ధరణ కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని సీఎం చంద్రబాబుకు రాసిన లేఖను ఈ సందర్భంగా మీడియాకు ఆయన విడుదల చేశారు. అంతేకాకుండా ఆర్డిటి సేవలను వివరిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సైతం ఆయన వివరించారు.

# తిరుమల సమాచారం

## ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు భారీ విరాళాలు

# ఇద్దరు దాతలు రూ.2కోట్లు అందజేత

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న వివిధ ట్రస్ట్‌లకు దాతలు భారీగా విరాళాలందిస్తున్నారు. ఆదివారం ఉదయం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా కార్పొరేట్




సామాజిక బాధ్యత (సిఎస్ఆర్)క్రింద 1.50కోట్ల రూపాయలు చెక్కును అందించారు. ఉదయం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరికి ఆ బ్యాంకు సంస్థ జోనల్ హెడ్ కె.ధారాసింగ్‌నాయక్, రీజనల్ హెడ్ ఈ.వెంకటేశ్వర్లు ఈ విరాళాలను అందజేశారు.

**రూ.50లక్షలు ఆపన్నహృదయ పథకానికి:** అలాగే తమిళనాడు చెన్నైకి చెందిన పొన్ ప్యూర్ కెమికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎం.పొన్నుస్వామి, ఈడి ఎంపి సూర్యప్రకాశ్ 50లక్షలు రూపాయలు చెక్కును ఆదివారం అందజేశారు. ఈ విరాళాలను వెంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌లో బాగంగా వెంకటేశ్వర ఆపన్నహృదయ పథకానికి వినియోగించాలని దాత టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కోరారు.

# నగరవనంలో చెట్ల నరికివేతపై విచారణ

## విశ్రాంత పిసిసిఎఫ్ రాక

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం తిరుపతి కపిలతీర్థం సమీపం లోని నగరవనం(దివ్యారామం)లో పచ్చనిచెట్లు నరికివేయడంపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. చెట్లునరకడం, ఆపై పర్యావరణానికి దెబ్బతీసేలా వ్యవహరించడం, కంచెను కూడా తొలగించడంపై సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలతో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. అసలు యాత్రాస్థలం తిరుపతిలో అటవీశాఖ పరిధిలోని దివ్యారామంలో చెట్లను ఎందుకు తొలగించారు?కంచే ఎందుకు తీసేశారనే కోణంలో విచారణ సాగనుంది. ఆదివారం ఉదయం విశ్రాంత పిసిసిఎఫ్ మల్లిఖార్జునరావు తిరుపతికి చేరుకున్నారు. అటవీశాఖ సరిహద్దుకంచే తీసేయడంలో వన్యప్రాణులు నగరరోడ్లపైకి వచ్చే ప్రమాదం ఉంది. తక్షణం మరమ్మతులు చేసి కంచే వేయాలని ఆదేశించారు. ఇందులో సీనియర్ సిటిజన్లు ఉదయం, సాయంత్రం వాకింగ్ చేయడం,వాక్‌ట్రాక్ ఏర్పాటు కూడా ఉంది.

# హిట్ 3 విజయం సాధించాలని వేడుకున్నా

## శ్రీవారి దర్శనంలో సినీనటుడు నాని

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తాజా చిత్రం హిట్ 3 విజయవంతంగా విడుదల కావాలని, ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు సినీనటుడు నాని తెలిపారు. ఆదివారం వేకువజామున తిరుమలేశుని సుప్రభాతసేవలో సినీనటుడు నాని, నటి శ్రీనిధిశెట్టి చిత్ర బృందంతో కలసి దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న



హిట్ 3 విడుదలకు సిద్దమైందని, చిత్రం విజయవంతం కావాలని కోరారు.

# మొదటిఘాట్‌లో వాహనం బోల్తా



**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనానంతరం తిరుమల నుండి తిరుపతికి దిగుతున్న యాత్రికుల వాహనం మొదటి ఘాట్‌లో అదుపుతప్పింది. మొదటిఘాట్‌లో చివరన వినాయకుని ఆలయం వద్ద వాహనం టైర్ పేలడంతో బోల్తాపడింది. తుఫాన్ వాహనం బోల్తాతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. యాత్రికులు గాయాలతో బయటపడ్డారు. బాధితులను రుయాకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే అలిపిరి ఏవిఎస్ఒ ప్రభు తమ సిబ్బందితో అక్కడకు చేరుకుని వాహనాన్ని క్రిందకు తరలించారు. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఎండ తీవ్రతకు వాహనం టైర్ పేలిందని డ్రైవర్ తెలిపారు.తిరుమలకు కాలం చెల్లిన వాహనాలను అనుమతించడం, యాత్రికులు ఆ వాహనాల్లో వస్తుండటంతో ఘాట్‌లో ప్రమాదాలకు గురవుతున్నాయని పోలీసులు తెలిపారు.

# 'కల్తీనెయ్యి' కేసులో కదిలిన 'సిట్'

## మరో ఇద్దరు నిందితులు కస్టడీలోకి

**తిరుమల,ఏప్రిల్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో కీలక సూత్రధారులెవరని తేల్చేవిష యంలో సిబిఐ సిట్ మళ్ళీ దర్యాప్తు ప్రారం భించింది. ఈ కేసులో కల్తీ జరిగిందనే ఆరోప ణలపై భోలేబాబాడెయిరీలో పనిచేసే ఆశిష్‌ను అరెస్టు చేయగా, ఆ డెయిరీకి చెందిన ఫుడ్ జిఎం హరిద్వార్, ఎ12 హరిమోహన్‌లను ఆదివారం సిట్ అధికారులు నెల్లూరు కోర్టునుండి కస్టడీకి తీసుకున్నారు. ఐదురోజుల పాటు వారిని తిరుపతి అలిపిరిలోని టిటిడి భవనంలో విచారణ చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు టెండర్లు, ఎలా కల్తీ చేశారు, ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై ప్రశ్నలు సంధించినా ముభావంగా సమాధానాలు చెప్పారనేది తెలుస్తోంది. ఇంకా నాలుగురోజులు వారిని కస్టడీలోఉంచుకుని కీలక సూత్రధారులను తేల్చేపనిలో నిమగ్నం కానున్నారు. లడ్డూతయారీలో నెయ్యిసరఫరా చేసిన డెయిరీలు కల్తీచేశాయనే నిర్ధారణకు సిబిఐ సిట్ అధికారులు కూడా వచ్చేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో ట్విస్ట్‌ను వీడించి అసలైన వారిని పట్టుకోవాలని దూకుడు పెంచారు. "కల్తీనెయ్యి" కేసులో ఇంకా సస్పెన్స్ ఎందుకో!?



కీలక సూత్రధారులెవరో తేల్చేదెన్నడు?? అనే కథనం రెండురోజుల క్రిందట "వార్త"ప్రధానంగా ప్రచురించింది. గోప్యత పాటిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో టెండర్లు పిలిచి దక్కించుకుని ,అర్హత సామర్థ్యం లేకపోయినా నెయ్యిసరఫరా చేసేలా సహకారమందించిన వారెవరని తేల్చడంలో సిట్ అధికారులు ఇప్పటికే ఆధారాలు సేకరించినా మౌనంగా ఉండటం అనుమానాలకు తావిస్తోంది అనే కథనంతో సిట్ అధికారులు కదిలారు. కోర్టులో ఉన్న వారిని సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఈ కల్తీనెయ్యి వ్యవహారంలో ఇప్పటికే ఆరుమంది పాత్రధారులను అరెస్టు చేసిన విషయం విదితమే.

# ఇండోనేషియా వర్సిటీతో ఎస్వీయూ ఒప్పందం

**తిరుపతి విద్య, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** ఇండోనేషియా బాండుంగ్లో లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ యూనివర్సిటీతో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పలుఅంశాలపై అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.బోధన, పరిశోధన రంగాల్లో రెండు విశ్వవిద్యాలయాల మధ్య పరస్పర సహకారం అంది పుచ్చుకోవాలని నిర్ణయించారు.ఈ మేరకు ఆదివారం వర్సిటీలో ఇండోనేషియా యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టర్ మిత్ర డి జమల్ బృందంతో ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు సమావేశమై పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.ఇందులో భాగంగా రిజిస్ట్రార్ భూపతి నాయుడు నేతృత్వంలో జూలై నెలలో



ఇండోనేషియాలో ఎస్వీయూ ప్రతినిధుల బృందం పర్యటించనుంది.మాజీ రెక్టార్ ప్రొఫెసర్ సీకే జయశంకర్,ఫిజిక్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ బి దేవప్రసాదరాజు, ఇంటర్నేషనల్ డీన్ ప్రొఫెసర్ ఎస్ కిషోర్ బృందం ఇండోనేషియాలో పర్యటించనున్నారు.

# వార్త

ఏ కాలంలోనైనా, ఏ జాతికైనా దాని భవిష్యత్తు ఇరవై ఐదేళ్లలోపు వయస్సున్న యువకుల భావాలపైనే ఉంటుంది.

-కార్లయిల్

## విషమిస్తున్న విష సంస్కృతి!

ఆటపాటల్లో వైద్య, విద్య సాంకేతిక రంగాల్లో దేశ యువత ఎంతో కీర్తి ప్రతిష్టలు సంపాదించి భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదకద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తమవుతుంది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశ ప్రతిష్టను మంటగలుపుతున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. ఈ వ్యాపారంలో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్నప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సరైన సాక్ష్యాలు లేకపోవడంతో వెల్లడించలేకపోతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదకద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతుందన్న విషయం ఏనాడో గుర్తించారు. దీన్ని అడ్డుకొని కట్టడి చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలుఅంతగా సఫలీకృతం కావడం లేదు. గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తి తెలుగు రాష్ట్రాల్లో భారీగానే జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు పెరిగిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. గతంలో కొందరి రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా ఆరోపణలు వచ్చాయి. ఇక కొకైన్ బ్రౌన్‌షుగర్, చెరస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపులేకుండాపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందుగొందుల్లో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవితకాలం జైలులోనే ముగిసిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం, చట్టంలోని లొసుగులతో తప్పించుకోవడం సులభం అనే భావన పెరిగిపోవడంతో క్రమేపీ ఒక వ్యూహం ప్రకారం వాడకందార్లను పెంచుకుంటున్నారు. ఈ వ్యాపారం లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. గతవారంలో హైదరాబాద్‌లో మత్తుకోసం ఏకంగా నొప్పి మాత్రలతో తయారు చేసి అమ్ముకునే ముఠా ఒకటి హైదరాబాద్, బాలాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఈ ఇంజెక్షన్ తీసుకున్న ముగ్గురిలో ఒక మైనర్ బాలుడు ఇంటికి వెళ్లి తీవ్ర అస్వస్థకు గురయ్యాడు. తల్లికి తాను మత్తు ఇంజెక్షన్ తీసుకున్నానని చెప్పడంతో హుటాహుటిన ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న సమయంలో మరణించాడు. మరో ఇద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మత్తు పదార్థాలు తయారు చేసిన మరొక యువకుడితోసహా మాత్రలు విక్రయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మొన్న మంగళవారం ఖమ్మం నగరంలో ఏకంగా ఐదువేల కిలోలకుపైగా గంజాయి చాక్లెట్లను ఆబ్కారీ పోలీసులు పట్టుకొని అమ్ముతన్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అయితే ఇవి ఎక్కడ తయారు అవుతున్నాయి? ఎవరు సరఫరా చేస్తున్నారు? తదితర విషయాల కోసం దర్యాప్తు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మత్తుతో తయారు చేసిన చాక్లెట్లు పెద్ద ఎత్తున సరఫరా అవుతున్నట్లు ఇటీవల తరుచుగాబయట పడుతున్నది. పోలీసులు పట్టుకుంటున్నా పాత్రధారుల వరకే పరిమితమవుతున్నారు. సూత్రధారులు బయటపడడం లేదు. మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని నిరోధించడంలో పాలకులు విఫలమవుతున్నారనే ఆరోపణలను కొట్టివేయలేం. అనర్థాలన్నింటికి మాదకద్రవ్యాలతో పాటు మద్యం కూడా కీలకపాత్ర వహిస్తుందనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యం ఆదాయమే మహాప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకోవడంతో పెట్టిన పెట్టుబడి తిరిగి రాబట్టుకునేందుకు కొందరు మద్యం వ్యాపారులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. ఈ మాదకద్రవ్యాల మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ఉన్నత చదువులు చదువుతన్న విద్యార్థులు కూడా ఈ మాదకద్రవ్యాల మత్తులో ఎలా వ్యవహరిస్తున్నారో రోడ్ల మీదనే ఘర్షణలు పడుతున్న సంఘటనలు అద్దంపడుతున్నాయి. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్ఠగా భావించవచ్చు. ఈ విష సంస్కృతి నగరాల్లోనే కాదు పట్టణాలు దాటి క్రమేపీ జిల్లాలకు మండలాలకు చివరకు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు ఈ నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, కేబరే, క్లబ్‌లు రికార్డు డ్యాన్స్‌లు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. ఈ నేరాలు పెరగడానికి ఈ విష సంస్కృతి కూడా ఒక కారణమని అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. దీనిని రూపుమాపేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాల్సిన తరుణమిది.

నొప్పించేమాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.



తిరుక్కురళ్

దేశానికి గాని, సమాజానికిగాని సంఖ్యాబలం ఒక్కటే చాలదు. వారు ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుంది.



అంబేద్కర్

## పహల్గాం ఘటన ఓ హెచ్చరిక!

*స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో మతపరంగాకాశ్మీర్ ప్రజలను తమవైపు తిప్పుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నించిన మాట నిజం. అందులో భాగంగానే కాశ్మీర్ పండితుల మీదదాడులు ముమ్మరం చేసి మిలిటెంట్లు వారిని కాందిశీకులుగా కొన్నేళ్లు మార్చగలిగారు. తర్వాత కాశ్మీరు వాసులు ఆర్థికాభివృద్ధితో పాటు స్థిరత్వాన్ని పొందటంతో పాక్ ఉగ్రవాదం మతవాదం మిలిటెంట్లను, ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపటం, నిఘా వ్యవస్థల తోడ్పాటుతో మిలటరీ చర్యలతో కొంతవరకు సద్దుమణిగా యి. పాకిస్థాన్ ఆర్థికంగా, రాజకీయ అస్థిరత్వంతో బలహీన పడటంతో దేశప్రజలు ఆ పాలకుల మీద నమ్మకాన్ని కోల్పో తున్నారు. ప్రక్కనున్న భారతదేశ ప్రగతిని బాహాటంగానే మెచ్చుకునే పరిస్థితి ఏర్పడటంతో గత్యంతరంలేక పహల్గాం లాంటి సంఘటనలను ఉగ్రవాదుల ద్వారా సృష్టిస్తున్నారు. ఇక ఈ ఎత్తుగడలకు కాలం చెల్లిందని పాక్ ప్రవర్తన మార్చుకోక తప్పదని త్వరలోనే తెలిసివస్తుంది. భారత ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటూ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.*



రావులపాటి సీతారాంరావు

శ్రీనగర్‌లోని అన్ని పక్షాలనూ, ప్రజలనూ దగ్గరకు తీసుకొని కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టులను ఆ ప్రాంతాలలో ఏకాకులను చేస్తేనే ఆశించిన ఫలితాలు రాబట్టవచ్చు! ఈ మధ్యకాలంలో ఎవరు ఏమి రాజకీయంగా మాట్లాడినా జమ్మూకాశ్మీర్‌లలోని ప్రజలు వారి భవిష్యత్తు భారత దేశంతోనే ముడిపడి ఉందన్న నమ్మకాన్ని క్రమేపీ దృఢపర్చుకుంటున్నారు. నిన్నగాక మొన్న వెలువడిన సివిల్ సర్వీసు పరీక్షలలో ఎన్నడూ లేనివిధంగా ఈ ప్రాంతాలలోని అభ్యర్థులు ఉత్తీర్ణమవటం, యువత వారి భవిష్యత్తు కోసం భారత్‌వైపే మొగ్గుచూపుతున్నదని తేటతెల్లమవుతున్నది. మారణకాండ జరిగిన పహల్గాంలో ఒక ముస్లిం యువకుడు పర్యాటకులను కాపాడటం కోసం ప్రాణాలు ధారపోయటం ఎవరూ మర్చిపోలేరు. ఉగ్ర క్యాంపులను పూర్తిగా తుడిచిపెట్టాలి. కేంద్రం ఏచర్య తీసుకున్నా మద్దతు ఇస్తాం. ఉగ్రవాదంపై కలిసికట్టుగా పోరాడుదాం అని అఖిల పక్ష సమావేశం ప్రకటించడం దేశంలో ఎలాంటి విభేదాలూ, పొరపొచ్చాలు పాక్‌పై పోరాటం చేయడంలో లేవని ప్రపంచానికి చాటి చెప్పినట్లయింది. అంతమొందించేందుకు ఎంత వరకైనా పోతాం, ఆ ఉగ్రవాదులు భూమిమీద ఎక్కడదాక్కున్నా పట్టుకుంటాం అని ప్రధాన మంత్రి చెప్పడం, ప్రజావాణిని వినిపించినట్లయింది. సిమ్లా ఒప్పందం నిలిపివేతతోపాటు మరికొన్ని చర్యలు వాఘా బార్డర్ మూసివేత, వాణిజ్యం నిలిపివేత, వీసాల రద్దు, సింధూజలాల ఒప్పందం రద్దులాంటి చర్యలు నైతిక స్థైర్యాన్ని పెంచటంతోపాటు, ప్రభుత్వం రాజీలేని పోరాటం పాక్‌తో చేయబోతున్నదని స్పష్టపర్చినట్లయింది. నిఘా వైఫల్యంపై విచారణ జరిపే విషయంలో అనవసరపు ప్రచారాలూ, ఆర్భాటాలూ, పనికిరావు. ఇలాంటి 'ఇంటెలిజెన్స్' చర్యలు గుట్టుచప్పుడుకాకుండా చేస్తేనే అసలు రహస్యాలు బయటకువస్తాయి. అయితే పర్యాటకులకు భద్రత విషయంలో అన్నికట్టుదిట్టమైన చర్యలు ప్రతి పర్యాటకుడికి ధైర్యం కలిగించే రీతిలో కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటేనే పర్యాటకం అభివృద్ధి చెందుతుంది. ఈ విషయంలో ఆర్థిక కట్టుబాట్లు, సత్వరం తొలగించి అన్ని విధాలా కాశ్మీర్‌లో నార్మలసీ వచ్చిందనే అభిప్రాయం కలిగిస్తేనే కాశ్మీర్ ఆర్థికంగా కూడా కోలుకోగలదు. ఎటుచూసినా, పారామిలటరీ లోకల్ పోలీసులతోపాటు సైనిక దళాలు కనిపించే విధంగా భద్రతా చర్యలు తీసుకుంటేనే పర్యాటకులకే కాదు, అక్కడి సామాన్యులకు కూడా ధైర్యం కలుగుతుంది. పర్యాటకుల మతాన్ని బయటపెట్టి పహల్గాంలో జరిపిన దారుణమారణకాండ విద్వేషాలను భారతదేశంలో రెచ్చగొట్టటానికే! ఆ కుయుక్తుల వలలో పడకూడదు, సమైక్యత నినాదంతో భిన్నత్వంలో ఏకత్వం కలిగివున్న దేశంగా అన్ని విధాలా ప్రవర్తించటమేకాకుండా ఆచరణలో కూడా ఆ పరిణామాన్ని అన్నివిధాలా చూపించగలుగుతే ఉగ్రవాదులను, సైనిక దళాల అవసరం లేకుండానే సామాన్య ప్రజానీకం కూడా జల్లెడ పట్టినట్లు వారిని ఏరిపారివేసే సమర్థత సంపాదించుకోగలదు. ఆరోజు కోసం దేశ ప్రజలతోపాటు ప్రభుత్వాలు శక్తివంచన లేకుండా ప్రయత్నించక తప్పదు. పాక్ ఆర్మీ చీఫ్ అనవసరపు ప్రేలాపనలకు జీవితాంతం క్రుంగిపోక తప్పని పరిస్థితి కల్పిస్తే పాక్ ఆర్మీ చవకబారు ఎత్తుగడలకు మంగళం పాడినట్లవుతుంది. టూరిజం మీద ఆధారపడిన కాశ్మీర్ ప్రజలను పాల్‌గాం సంఘటన దెబ్బతీసింది. జీవనాధారాన్ని ఈ విధమైన ఉగ్రవాదుల దుశ్చర్యలతో కోల్పోవటం కాశ్మీరు వాసులు సహించలేరు. అన్నం ఉంటేనే మతం మదిలో మెదులుతుంది. కడుపు మీద కొట్టి సహకారం తీసుకోవాలనే పాక్ ప్రభుత్వ దుర్బుద్ధికి పేదల మతం, ప్రజలమతం 'ఆకలి' అనేది నిర్దుష్టంగా కాశ్మీర్ ప్రజలే తెల్పగలరు. ఆకలి ఒక్కటే కాదు, సుపరిపాలనతోబాటు దేశభక్తి, అనుబంధం, ఏ దేశవాసులకైనా ముఖ్యం అనేది చెప్పకనే చెప్పగలరు. ఇవన్నీ మృగ్యమవుతున్న పాక్ వైపు కాశ్మీరు వారు కన్నెత్తి చూసే ప్రసక్తే లేదని ఇప్పటికైనా దేశవిభజన జరిగి ఇన్నేళ్ల తర్వాతైనా పాకిస్థాన్ గుర్తించి బుద్ధిని మార్చుకొని బుద్ధిగా ఉంటేనే ఆ దేశానికి మేలు జరుగుతుంది. ఇప్పటికే ఆ దేశంలో ఇమడలేక బంగ్లాదేశ్ బయటకు వచ్చింది. బెలూచిస్థాన్ కూడా రేపోమాపో స్వతంత్ర దేశంగా మారిపోయినా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. అరబ్బు దేశాలు, ముస్లిం దేశాలు ఒక్కొక్కటి పాకిస్థాన్ కుటిలనీతిని, చైనాతో ఆర్థిక సహాయం కోసం ఆమాటకొస్తే అన్ని దేశాలతోటి కేవలం లాభాపేక్షతోనే మతాన్ని అడ్డుపెట్టుకుని స్నేహం చేస్తుందని, ఇప్పటికే బహిర్గతం అవటంతో పాక్‌కు దూరంగా దేశాలు జరుగుతున్నాయి. దేశంగా ఏకాకి దశను పొందే రోజు త్వరలో పాకిస్థాన్ కు వచ్చినా ఎవరూ సానుభూతి కూడా చూపని పరిస్థితిని ఆ దేశమే కల్పిచుకుంటున్నది. ఎవరు మాత్రం ఏం చేయగలరు? అమెరికా వైస్ ప్రసిడెంట్ మనదేశ పర్యటనలో ఉన్న ప్పుడు ఈ ఘటనకు తలపడటానికి కారణం జమ్మూకాశ్మీర్ కు స్పెషల్ స్టేటస్ లేకపోయినా, నార్మలసీ ఆర్థికాభివృద్ధి కాశ్మీరు సాధించింది అన్న నిజాన్ని అదేం లేదని ప్రపంచానికి చాటి చెప్పడానికి వేసిన ఎత్తుగడగా ఇతర దేశాలు గ్రహించగల్గాయి. అందుకే అన్ని దేశాలు భారతదేశానికి జరిగిన సంఘటనకు విభ్రాంతి ప్రకటించడంతోపాటు సానుభూతిని కూడా మరుక్షణమే తెల్పాయి. ఇది గమనించిన పాకిస్థాన్ సరిహద్దులలో క్షిపణుల ప్రయోగంతోపాటు లైన్‌ఆఫ్ కంట్రోల్ (ఎల్.ఓ.సి) దగ్గర చొరబాట్లు చేసే అలజడిని ప్రయత్నాలను కూడా భారతసైన్యం పారా మిలటరీ దళాలు త్రిప్పి కొట్టడంతో దిక్కుతోచని స్థితిలో యుద్ధ వాతావరణాన్ని సృష్టించడానికి ఎత్తుగడలు వేస్తున్నది. అయితే భారతదేశ పౌరులు, కాశ్మీర్‌వాసులతో సహా ఉగ్రవాదాన్ని ఎదుర్కోటానికి సిద్ధంగా ఉన్నారు. 1990 నుంచి ఏదోరకమైన అలజడిని సరిహద్దు ప్రాంతాలతో పాక్‌తోబాటు మిలిటెంట్లు సృష్టిస్తున్నప్పటికి మన సైన్యం, తెలిగ్గానే త్రిప్పికొట్టున్నది. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో మతపరంగా కాశ్మీర్ ప్రజలను తమవైపు తిప్పుకోవాలని పాకిస్థాన్ ప్రయత్నించిన మాట నిజం. అందులో భాగంగానే కాశ్మీర్ పండితుల మీదదాడులు ముమ్మరం చేసి మిలిటెంట్లు వారిని కాందిశీకులుగా కొన్నేళ్లు మార్చగలిగారు. తర్వాత కాశ్మీరు వాసులు ఆర్థికాభివృద్ధితో పాటు స్థిరత్వాన్ని పొందటంతో పాక్ ఉగ్రవాదం మతవాదం మిలిటెంట్లను, ఉగ్రవాదులను భారతదేశంలోకి పంపటం, నిఘా వ్యవస్థల తోడ్పాటుతో మిలటరీ చర్యలతో కొంతవరకు సద్దుమణిగాయి. పాకిస్థాన్ ఆర్థికంగా, రాజకీయ అస్థిరత్వంతో బలహీన పడటంతో దేశప్రజలు ఆ పాలకుల మీద నమ్మకాన్ని కోల్పోతున్నారు. ప్రక్కనున్న భారతదేశ ప్రగతిని బాహాటంగానే మెచ్చుకునే పరిస్థితి ఏర్పడటంతో గత్యంతరంలేక పహల్గాం లాంటి సంఘటనలను ఉగ్రవాదుల ద్వారా సృష్టిస్తున్నారు. ఇక ఈ ఎత్తుగడలకు కాలం చెల్లిందని పాక్ ప్రవర్తన మార్చుకోక తప్పదని త్వరలోనే తెలిసివస్తుంది. భారత ప్రభుత్వం ఈ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటూ ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలి.



## పటిష్ఠ ప్రజారోగ్య వ్యవస్థ అవశ్యం

సంపతి రమేష్ మహారాజ్

ఒక దేశాభివృద్ధికి పటిష్టమైన విద్య, వైద్య రంగాలు మూలస్తంభం లాంటివి. వాటిని విస్మరిస్తే దేశాల పురోగతి శూన్యం. మానవ వనరుల వృద్ధి కూడా జరగదు. నేటి ఆధునిక కాలంలో ఆధునిక వైద్య సేవలు అందుబాటులో వచ్చినప్పటికీ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య భద్రత ప్రమాదంగా మారింది. దీనికి ప్రధాన కారణం ప్రజల్లో ఆరోగ్యం స్పృహ కొరవడడం, ప్రజల ఆర్థిక స్థితి దిగజారిపోవడం. కావున ఆరోగ్య సమస్యలకు కారణాలను తెలుసుకుంటూ సరైన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో మానవాళి తీవ్ర ఆరోగ్య ముప్పును ఎదుర్కునే అవకాశం ఉంది. ఆరోగ్య సమస్యలకు తొలి దశలోనే చర్యలు చేపట్టడం వల్ల మంచి ఫలితాలు వస్తాయి. పుట్టిన బిడ్డ నుంచి చనిపోయే వృద్ధుని వరకు వయసుతో నిమిత్తం లేకుండా అనేక వ్యాధులు చుట్టూ ముడుతున్నాయి. ముఖ్యంగా జీవనశైలి లేదా ఆసంక్రమిత వ్యాధులైన క్యాన్సర్, మధుమేహం, గుండెపోటు, రక్తపోటు కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. క్షయ, న్యూమోనియా, కలరా, టైఫాయిడ్, హైపటైటిస్, డెంగ్యూ, మలేరియా అమీబియాసిస్ లాంటి సంక్రామిత వ్యాధులు తీవ్రంగా వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధులు అభివృద్ధి చెందుతున్న, పేద దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. మహమ్మారి కాలంలో కాలుష్యంతో క్యాన్సర్, ఆస్తమా, గుండె జబ్బుల తీవ్రత పెరిగిందని పలు అధ్యయనాల్లో తేలింది. జనాభా పెరుగుదల, పరిశ్రమలు వాహనాల కాలుష్యం రకరకాల రోగాలకు కారణం అవుతున్నాయి. మరోవైపు పోషకాహార లోపంఅనేది నేడు అత్యంత ప్రమాదకరంగా మారింది. స్త్రీలు, చిన్న పిల్లలు వీటి బారినపడి అనేక రోగాలకు గురికావడం జరుగుతుంది. ప్రస్తుతం ఆహార పదార్థాల కలుషితం సైతంప్రధాన సమస్యగా మారింది. పారిశుద్ధ్య వ్యవస్థలో భాగమైన స్వచ్ఛమైన తాగునీరు, మురుగునీటి వ్యవస్థ సరిగా అందకపోవడం వలన అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీనికితోడు బిజీ జీవితంలో మానవుడు రోజురోజుకు శారీరక శ్రమకు దూరం కావడం వలన అనేక జీవనశైలి వ్యాధుల బారినపడుతున్నారని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కరోనా వంటి వ్యాధితో విశ్వమానవళి అల్లకల్లోలమైనది. సరైన వైద్యం అందక లక్షలాది ప్రాణాలు గాలిలో కలిశాయి. మానవ ఆరోగ్యంపై మరింత స్పృహని పెంచింది. అంతేకాకుండా వైద్య రంగంలో, మనుషుల జీవనశైలిలో పెను మార్పులు వచ్చాయి. అయినప్పటికీ ప్రతి ఏటా అంతుచిక్కని వ్యాధులతో ప్రజలు అసువులు బాస్తున్నారు. కావున ప్రతిదేశం ఆరోగ్య సంక్షోభాన్ని నివారించడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. ముఖ్యంగా అధిక జనాభా గల భారత్ వంటి దేశంలో ఆరోగ్య స్పృహ మరింత పెరగాలి. దేశంలో ఎక్కడైనా ప్రతి పౌరుడికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్య సేవలను పొందే విధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. గ్రామ ఆరోగ్యం, పారిశుద్ధ కమిటీలు క్రియాశీలకంగా పని చేసే విధంగా చూడాలి. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి. ప్రాథమిక జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో సరిపడ సిబ్బందిని , వైద్యులను నియమించాలి. తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పల్లె ,బస్తి దావాఖానాలలో మౌలిక సదుపాయాలు పెంచాలి. హాస్పిటల్‌లో అన్ని రకాల మందులను ఉచితంగా అందించాలి. శిశు సంరక్షణ గర్భిణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. వృద్ధాప్య సమస్యలకు ఉచితపరీక్షలు చేసి మందులివ్వాలి.క్యాన్సర్ వ్యాధులను గుర్తించేందుకు విరివిరిగా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలి. జనరిక్ మందులను అందుబాటులోకితేవాలి. కార్పొ రేట్ ఆసుపత్రుల నియంత్రణ, రోగుల హక్కుల రక్షణపై చర్యలు తీసుకోవాలి. వైద్యం అనేది ఒకవ్యాపారం కాకుండా సామాజిక బాధ్యత అనే స్పృహ ప్రతిడాక్టర్ కలిగి ఉండాలి. చిన్నపిల్లలు, మహిళల్లో ఎదురవుతున్న రక్తహీనత పౌష్టికా హార సమస్యను పరిష్కరించడానికి పోషణ్ అభియాన్ కార్య క్రమాన్నిపటిష్టంగా అమలుపరచాలి.అందరికీ ఉచితవైద్యాన్ని అందించే ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని లక్ష్యసిద్ధితో ముందుకు తీసుకెళ్లాలి.



# ప్రజావాక్కు

### ప్రభుత్వానికి అండగా ఉండాలి

కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాద ముస్లిం ముష్కరులు కావించిన మారణకాండ భారత్ దేశంతో బాటు అమెరికా మొదలైన దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో భారతదేశానికి అండగా నిలవగలమని హామీలిచ్చాయి. ప్రతీఉగ్రవాది జన్మలో చవిచూడని, ఊహించని రీతిలో బుద్ధిచెప్పగలమని ప్రధాని మోడి గారు బాధతో కోపంతో కఠినంగా మాట్లాడారు. పుల్వామా దాడి దరిమిలా చేసిన సర్జికల్ స్ట్రైక్ పాకిస్థాన్‌కు సరిపోయినట్టు లేదు. తమ దేశం మీద భారత్ ఎక్కడ దాడి చేస్తుందనే భయంతో పాక్ వణికిపోతోంది. ఉన్నత అధికారులతో మంతనాలు జరుపుతున్నది. పహల్గామ్ మారణకాండతో తమకు సంబంధం లేదని బుకాయిస్తున్నది. లష్కర్ ఇ తొయిబా జన్మస్థానం పాకిస్థాన్ కాదా? టెర్రరిస్టులనందరిని తుదముట్టించాలనే భారత ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగినదే. ప్రతిపక్ష పార్టీలన్ని ప్రభుత్వానికి సహకరించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### సీనియర్లకు ఎక్కువ వేతనాలుండాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా శాఖకు సంబంధించి మే జూన్ నెలల్లో స్కూల్స్ ప్రారంభమయ్యే నాటికి టీచర్లకు ప్రమోషన్లుఇవ్వడానికి,ట్రాన్స్ఫర్లు చెయ్యడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈనేపథ్యంలో ఎవరు ప్రాతినిధ్యం వారు చేస్తూఉన్నారు. ప్రమోషన్లు ఇప్పుడు ప్రాతిపదిక సీనియారిటీ అవ్వాలి కానీ గత కొన్ని దశాబ్దాలుగా అలా జరగడంలేదు. సీనియర్లకు ఎక్కువ వేతనం జూనియర్లకు తక్కువ వేతనం ఉండాలి. ఇలా జరగడానికి కారణాలు ప్రస్తుత ప్రభుత్వాధినేతలు, విద్యాశాఖ అధికారులు పరిశీలించి తగు న్యాయం చేయాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### ఉద్యోగుల రిటైర్మెంట్ పెన్షన్

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 20 సంవత్సరాలకు పైగా సర్వీసు పూర్తి చేసిన వారికి పూర్తి పెన్షన్ అనగా జీవితంలో సగంగతంలో వచ్చేది.10సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన వారికి కూడా సగం పెన్షన్ వచ్చే విధంగా సర్వీసులు లెక్కచేసి ప్రభుత్వ రిటైర్మెంట్ పెన్షన్ ఉద్యోగులకు ఇవ్వాలి. పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్

### మిగులు టీచర్లను స్కూళ్లకే కేటాయించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ కొత్తగా క్లస్టర్ అకడమిక్ టీచర్లవిధానం ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. బదలీల అనంతరం మిగులుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఎస్జీటీలను క్లస్టర్‌అకడమిక్ టీచర్లుగా గుర్తించి,వారిని కస్టర్లకు కేటాయించి, ఆ క్లస్టర్ పరిధిలోని పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్లు సెలవు పెడితే వీరి సేవలను వినియోగించుకోనున్నట్లు తెలుపుతోంది. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలల్లో ఏకోపాధ్యాయ పాఠశాలలు అధికంగా ఉన్నాయి. తెలంగాణాలో ప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు టీచర్లను కేటాయిస్తుంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోమాత్రం ప్రాథమిక పాఠశాలలో బేసిక్ ప్రైమరీల్లో 20 వరకు ఒక టీచర్, ఫౌండేషన్ స్కూళ్లలో 30 వరకు ఒక టీచర్ మాత్రమే కేటాయిస్తున్నారు. మిగిలిన ఎస్జీటీ టీచర్లను బేసిక్ ప్రైమరీల్లో, ఫౌండేషన్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా రెండో టీచరుగా కేటాయించాలి. అప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్య సాధ్యమవుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### కల్తీని నిరోధించలేమా?

కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అన్ని రాష్ట్రాల్లో ఆహార పదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ వున్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు,ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తు వున్నారు. ఆహార పదార్థాలల్లో రుచి కోసం రంగులు కలపడం,మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులువచ్చి జీర్ణాశయం దెబ్బ తినడం, అల్సర్ల్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ వున్నారు. సంబంధిత ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తు వున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసివానిని సీజ్ చేయాలి.

- కె. నాగరాజు, నల్గొండ

### మొక్కలకు పెంచాలి


మానవాళి ప్రతీ రోజూ కాలుష్యంతో పోరాడుతూ, వాతావరణ మార్పుల ప్రభావాన్ని అనుభవిస్తూ, మొక్కల అవసరం తెలిసి కూడా వాటిని విచక్షణా రహితంగా కొట్టేస్తున్నారు. రోడ్లు వేస్తున్నారని, కాలువలు కడుతున్నారని, ఇతరత్రా అభివృద్ధి పనుల పేరిట వృక్షాలను నరికివేస్తున్నారు. వాటి స్థానంలో మరో చోటనైనా కొత్తమొక్కలు నాటడంలేదు.మనకు, భవిష్యత్తు తరాలకు మొక్కల అవసరం ఉందన్న సంగతి గ్రహించాలి.

-డి. వెంకటరెడ్డి, బెంగుళూరు

## లారీ డ్రైవర్ల కష్టాలు తీరేదెన్నడు?

డి జె మోహన రావు

వ్యవసాయ రంగం తరువాత మన దేశంలో అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్నది రవాణా రంగమే. దేశాభివృద్ధికి ఈ రంగం వెన్నెముకలాంటిది. భారతీయట్రక్కింగ్ పరిశ్రమ మన ఆర్థిక వ్యవస్థకు ఒక బలమైన ఆధారం. ఇది మన జీడీపీలో ఆరు శాతానికి పైగా తోడ్పడుతూ లక్షలాది మందికి జీవనాధారంగా నిలుస్తోంది. ఈ కీలకమైన రంగంలో ట్రక్కు డ్రైవర్లు ఒక ముఖ్యమైన శక్తి వనరులు. మన దేశంలో సుమారు 80 లక్షల మందికి పైగా ట్రక్కు డ్రైవర్లు ఉన్నారని అంచనా. వారి సౌకర్యాలను మెరుగుపరచడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించడం నిజంగా అభినందించదగిన విషయం. 2025 నుండి కొత్తగా తయారయ్యే ఎన్2, ఎన్3 వర్గాల ట్రక్కుల డ్రైవర్ క్యాబిన్‌లో ఎయిర్ కండిషనింగ్ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఇదివరకే ఆదేశాలు జారీ చేసింది. వేడి వాతావరణంలో డ్రైవర్ల అలసటను తగ్గించి వారి పని సామర్థ్యాన్ని పెంచాలనే సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. 2022 నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం మన దేశం తన దేశీయ సరుకు రవాణాలో 70శాతం రోడ్డు మార్గం ద్వారానే నిర్వహిస్తోంది. భారతీయ రహదారులపై తిరిగే ట్రక్కుల సంఖ్య 2022లో 40లక్షలుండగా 2050 నాటికి అది 1కోటి 70 లక్షలకు చేరుకుంటుందని నివేదికలు అంచనా వేస్తున్నాయి. రహదారి వాహనాల్లో ట్రక్కులు కేవలం 2శాతం మాత్రమే ఉన్నప్పటికీ మనదేశంలోని 28లక్షల ట్రక్కులు కలిసి సంవత్సరానికి 10 వేల కోట్ల కిలోమీటర్లకు పైగా ప్రయాణిస్తూ 460 కోట్ల టన్నుల సరుకును రవాణా చేస్తున్నాయి. ప్రస్తుతం వార్షిక రవాణా డిమాండ్ 2.2 ట్రిలియన్ టన్నుకిలో మీటర్లుగా ఉంది. ఇది 2050 నాటికి నాలుగు రెట్లు పెరిగి 9.6 ట్రిలియన్ టన్నుకిలోమీటర్లకు చేరుకుంటుందని అంచనా. రవాణా డిమాండ్ అనేది జనాభా, భూ వినియోగం, ఆర్థిక ప్రభావాలతో సహా వివిధ బాహ్య కారకాల కలయికతో ఏర్పడే ప్రయాణ అవసరాన్ని సూచిస్తుంది. రోడ్డు రవాణా రహదారుల మంత్రిత్వశాఖ, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో విడుదల చేసిన గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలలో ట్రక్కులు కూడా ఒకటి. భారతదేశంలోని "రోడ్డు ప్రమాదాలు 2022 వార్షిక నివేదికలోని గణాంకాలను చూస్తే, 2022లోమొత్తం రోడ్డు ప్రమాదాలలో 32.9 శాతం (1,51,997), మొత్తం మరణాలలో 35.7 శాతం (55,571) జాతీయ రహదారులపైనే సంభవించాయి.కొంతమంది డ్రైవర్లు మద్యం లేదా వాహనాల అధిక బరువు వంటి అంశాలు ఈ ప్రమాదాలకు ముఖ్య కారణాలుగా ఉన్నాయి. జాతీయ రహదారులపై ట్రక్కు డ్రైవర్లు అనేక కష్టమైన సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పరిష్కరించి వారికి మంచి డ్రైవింగ్ అనుభవాన్ని, వారి జీవనోపాధిపై భరోసా ఇవ్వడం చాలా ముఖ్యం. ఈ డ్రైవర్లు తరచుగా సరైన ఆహారం, నిద్ర, విశ్రాంతి లేక చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. చాలా మందికి వారి ట్రక్కే ప్రయాణంలో తాత్కాలిక ఇల్లు. ఈ రంగం ఎదుగుతున్నప్పటికీ, పరిష్కారానికి ప్రత్యే



క విధానం అవసరమయ్యే అనేక సంక్లిష్టమైన సమస్యలతో పోరాడుతోంది. జాతీయ రహదారులపై ప్రయాణించే ట్రక్కు డ్రైవర్లు తరచుగా తక్కువ సమయంలో సుదూర ప్రాంతాలకు సరుకు చేర్చాలనే ఒత్తిడికి గురవుతారు. దీనివల్ల వారు రోజుకు ఎక్కువ గంటలు డ్రైవింగ్ చేయాల్సి వస్తుంది. ఫలితంగా వాహనాల వేగం పెరుగుతుంది. పరిశోధనల ప్రకారం చాలామంది డ్రైవర్లు రోజుకు 14గంటల వరకు వాహనాలు నడుపుతున్నారు. ఇది ప్రమాదాల తీవ్రతను గణనీయంగా పెంచుతుంది. వారి నిరంతరాయమైన పని కారణంగా దాదాపు 50శాతం ట్రక్కు డ్రైవర్లు డ్రైవింగ్ సంబంధిత ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కువసేపు కూర్చోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. సమయం లేకపోవడం లేదా వారికి అలవాటైన భోజనం అందుబాటులో లేకపోవడం వల్ల 70శాతం కంటే ఎక్కువ మంది డ్రైవర్లు పోషకమైన ఆహారం తీసుకోలేకపోతున్నారు. ఇది ఊబకాయం, ఎముకలు, కండరాల సంబంధిత రుగ్మతలు, అధిక రక్తపోటు, నిద్రలేమి, అధిక ఒత్తిడి స్థాయిలు, డీహైడ్రేషన్ వంటి అనేక ఆరోగ్య సమస్యలకు వారిని గురి చేస్తుంది. చాలా మంది స్థానిక భాష తెలియకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రయాణంలో అనారోగ్యానికి గురైతే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా సరైన వైద్య సంరక్షణ పొందలేకపోతున్నారు. వాహనాలు మొరాయించినా లేదా ప్రమాదాలకు గురైనా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అంతేకాకుండా కొన్ని మార్గాల్లో దోపిడీలు సర్వసాధారణం. సరుకు దొంగతనాలు తరచుగా జరుగుతున్నాయి. దురదృష్టవశాత్తు ఈ నేరాలను ప్రతిఘటించే డ్రైవర్లు హత్యకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది. స్థానిక సమాజాల నుండి మద్దతు తరచుగా ఉండదు.ఇంటి నుండి ఎక్కువ కాలం దూరంగా ఉండటం అనేక మంది డ్రైవర్లలో మానసిక వేదనకు దారితీస్తుంది. యువత ఈ వృత్తిని స్థిరమైన కెరీర్‌మార్గంగా ఎంచుకోవడానికి వెనుకడుగు వేయడానికి ఇది ఒక కారణం. మన దేశంలో ట్రక్కు డ్రైవర్ సగటు వార్షిక జీతం సుమారు 3,14,600లేదా నెలకు 17,040,ఇది జాతీయ సగటు జీతం 72,900కంటే 19శాతం తక్కువ. ఈ రంగంలో అధికారికీకరణ ఇంకా అభివృద్ధి చెందుతున్న దశలోనే ఉండటంవల్ల ట్రక్కింగ్ వాంఛనీయ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి అర్హత కలిగిన డ్రైవర్లకొరత ఇటీవలి కాలంలో ఈరంగాన్ని వేధిస్తున్న ఒక నిరంతర సమస్య. మన దేశంలో డ్రైవర్‌టూట్రక్ నిష్పత్తి ఇప్పటికీ 1000 ట్రక్కులకు 750 కంటే తక్కువగా ఉంది. దీని ఫలితంగా కొన్నిసమయాల్లో 25శాతం నుండి30శాతం ట్రక్కులు డ్రైవర్లు లేక పోవడంవల్ల ఖాళీగాఉండిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ట్రక్కు యజమానులను డ్రైవర్లకు నెలవారీ జీతంఇచ్చేలా ఒప్పించాలి. కనీస వేతన ప్రమాణాలను అమలుచేయాలి. రహదారులపై పెట్రోలింగ్‌ను పెంచడం ద్వారా డ్రైవర్లు తమ ప్రయాణాలలో ఎదుర్కొనే అనేక సమస్యలను పరిష్కరించాలి. డ్రైవర్లకోసం జాతీయ రహదారులపై ప్రత్యేక విశ్రాంతిస్థలాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం. రాత్రిపూట బస చేయడానికి వసతి సౌకర్యాలు కల్పించాలి. ప్రతి 400 కిలోమీటర్లకు హైవేల వెంటవారి ప్రత్యేక అవసరాల కోసం ఆసుపత్రులను ఏర్పాటు చేయాలి. ప్రతి డ్రైవర్‌ను సమగ్ర ప్రమాదబీమా పరిధిలోకి తీసుకురావాలి. ఈ చర్యలన్నీ ఒకేసారి సాధ్యం కానప్పటికీ, డ్రైవర్లకు క్రమంగా సౌకర్యాలు కల్పిస్తే మనం నిస్సందేహంగా ఉన్నతమైన నాణ్యమైన సేవలను పొందగలం.

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలూకా ఎన్నిక



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలూకా ఎన్నికలు స్థానిక ఒంగోలు ఎమ్మార్వో ఆఫీసు కాంపౌండ్ లోని సంఘం భవనంలో జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా షేక్ మసూద్ అలీ సహాయక ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఈ ఎన్నికలకు ప్రత్యర్థులు ఎవరు లేనందున నమోదు కాబడిన ప్యానెల్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక అతిధిగా విచ్చేసి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు తాలూకా ప్యానెల్ వివరాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలూకా ఎన్నికలు స్థానిక ఒంగోలు ఎమ్మార్వో ఆఫీసు కాంపౌండ్‌లోని సంఘం భవనంలో జరిగాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారులుగా షేక్ మసూద్ అలీ సహాయక ఎన్నికల అధికారిగా శ్రీనివాస్ యాదవ్ ఎన్నికల ప్రక్రియను జరిపించారు. ఈ ఎన్నికలకు ప్రత్యర్థులు ఎవరు లేనందున నమోదు కాబడిన ప్యానెల్‌ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి ప్రత్యేక అతిధిగా విచ్చేసి నూతనంగా ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఒంగోలు తాలూకా ప్యానెల్ వివరాలు అధ్యక్షులు అనుమాల సురేష్, కార్యదర్శిగా కే.శ్రీదేవి, కోశాధికారి డాక్టర్ జి.వెంకటరామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వనజ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా డాక్టర్ ప్రమీద, ఉపాధ్యక్షులుగా ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, కే.అంకబాబు, జే.చంద్రశేఖర్, షేక్ కరిముల్లా, ఎంవీ బాబురావు, డి.రాజ్యలక్ష్మి, బి.గౌరీ, ఆర్.సుధాకర్, ఎస్‌కే జోహార్‌వలి, జాయింట్ సెక్రటరీలుగా కే.ప్రసన్న, ఏ.హరిబాబు, కే.సందీప్, కే.ప్రతిమ, జి.సుజాత, ఎం.సునీత, డి.మాచిరాజులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు తాలూకా యూనిట్ సభ్యులుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించడం జరిగింది.

## ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికలు ప్రకాశం జిల్లా ఫైనాన్షియల్ కాంప్లెక్స్ ఒంగోలు నందు జరిగాయి. ఈ ఎన్నికలకు నెల్లూరు జిల్లాట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.కిరణ్ కుమార్ వ్యవహారించగా ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి ఎన్‌వీ కృష్ణ, కార్యదర్శిగా ఒంగోలు జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న పి.అంకబాబు, సహాధ్యక్షులుగా గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి పీవీఎల్ ఎన్.వరకుమార్, మహిళా ఉపాధ్యక్షురాలుగా జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న కే.లావణ్య, ఉపాధ్యక్షులుగా జిల్లా ట్రెజరీలో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పని చేస్తున్న బి.అక్కేశ్వరరావు, పొదిలి సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న ఎస్‌కే కరిముల్లా, కే.వెంకటేశ్వర్లు, మహిళా సంయుక్త కార్యదర్శులుగా జిల్లా ట్రెజరీలో జూనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న పి.హేమలత, మిగతా సంయుక్త కార్యదర్శులుగా కనిగిరి సబ్ ట్రెజరీలో జూనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న కే.ప్రసాద్ చంద్ర, యర్రగొండపాలెంలో జూనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న డి.అనిల్, కోశాధికారిగా జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న కే.రామకృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా కందుకూరు సబ్ ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పని చేస్తున్న సీహెచ్ ఫణీంద్ర, జిల్లా ట్రెజరీలో ఆఫీసు సబార్డినేట్‌గా పని చేస్తున్న ఐ.కిషోర్‌బాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికలకు ఉప ఎన్నికల అధికారిగా సీహెచ్ విజయ కృష్ణ పరిశీలకులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమణారెడ్డిలు వ్యవహారించారు. రాష్ట్ర నాయకులు పాముల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్‌కు ఇంటర్ విద్యాప్రణాళిక

- ప్రథమ సంవత్సరంలో సిలబస్ మార్పు - కొత్తగా ఎంబైపీసీ కోర్సు ఏర్పాటు
- జూన్ 2వ తేదీ నుంచి కొత్త విద్యాసంవత్సరం

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఇంటర్ విద్యలో 2025-26 విద్యాసంవత్సరం నుంచి అమలు చేయనున్న నూతన సంస్కరణలు కార్పొరేట్ విద్యావ్యవస్థకు దన్నుగా మారనున్నాయి. ఈ సంస్కరణలు కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే ఇంటర్ పరీక్షలు ముగిశాయి. రిజల్ట్ కూడా వచ్చేసింది. తాజా విద్యాసంవత్సరానికి సంబంధించి ఈనెల మొదటి వారం నుంచే అడ్మిషన్లు చేసుకోవచ్చని ఇంటర్ బోర్డు అనుమతి ఇచ్చేసింది. కొత్త సిలబస్‌లతో పాటు కోర్సులు అమల్లోకి రానున్నాయి. ఈ విద్యాసంవత్సరం నుంచి ఇంటర్‌లో నూతన సంస్కరణలు అమలు కానున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సరం సిలబస్‌ను పూర్తిగా మార్చేశారు. కొత్త పాఠ్యపుస్తకాలను ముద్రించి ఇవ్వనున్నారు. ఎంపీసీలో ఇంగ్లీష్ల విద్యా లాంగ్వేజ్‌తో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు ఉంటాయి. గతంలో మ్యాథ్స్-ఏ, మ్యాథ్స్-బి సబ్జెక్టులు ఉండేవి. వీటికి విడివిడిగా పరీక్షలు నిర్వహించే వారు. ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్‌లో ఒకే పరీక్ష ఉంటుంది. బైపీసీలో ఇంగ్లీష్ ద్వితీయ లాంగ్వేజ్‌తో పాటు బయాలజి, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు ఉంటాయి. ఇప్పటి వరకు ప్రథమ, ద్వితీయ లాంగ్వేజీలతో పాటు బొటని, జువాలజి, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులు ఉన్నాయి. వాటికి విడివిడిగా పరీక్షలు నిర్వహించే వారు. తృతీయ లాంగ్వేజ్‌కు సంబంధించి గతంలో పది ఆపన్స్‌లు ఉండేవి. ఈ విద్యాసంవత్సరంలో మరో 14 కలిపి మొత్తం 24 ఆప్షన్లు ఇచ్చారు. ఈ ఆప్షన్లలో రెండో లాంగ్వేజిగా గ్రూపు సబ్జెక్టును ఎంచుకోవచ్చు. ఎంపీసీ, బైపీసీతో పాటు ఎంబైపీసీతో కొత్త కోర్సు ప్రవేశపెట్టారు. ఎంబైపీసీలో బయాలజి, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ సబ్జెక్టులు ఉంటాయి. ఈ కోర్సు విద్యార్థులు నిట్‌తో పాటు జేఈఈ మెయిన్స్ పరీక్ష రాసే విధంగా అవకాశం కల్పించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 2026-27 విద్యాసంవత్సరంలో సిలబస్‌ను మార్పు చేయనున్నారు. గతంలో పరీక్షల్లో ఒక్క మార్కు ప్రశ్నలు ఉండేవి కావు, ఈ విద్యాసంవత్సరం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొత్తం మార్కుల్లో 10శాతం మార్కులకు ఒక మార్కు ప్రశ్నలు ఇవ్వనున్నారు. ఆర్ట్స్ గ్రూపుల్లో కేవలం సిలబస్‌ను మాత్రమే మార్పులు చేస్తున్నారు. కోర్సులు మాత్రమే అవే ఉంటాయి. కళాశాలలు వేళలు కూడా మార్పులు చేశారు. గతంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు ఏడు పిరియడ్‌లు ఉండేవి. ఈ సంవత్సరంలో ఉదయం నుంచి సాయంత్రం 5గంటల వరకు 8పిరియడ్‌లు నిర్వహించాలని నిర్ణయించారు. నూతన సిలబస్‌కు సంబంధించి అధ్యాపకులకు కూడా శిక్షణ ఇవ్వనున్నారు. గతంలో పరీక్షలు అనంతరం వేసవి సెలవులు ఇచ్చే వారు, జూన్ 1వ తేదీ నుంచి జూనియర్ కళాశాలలను పున:ప్రారంభించే పద్దతి ఉండేది. అయితే ఎన్నడూ లేని విధంగా తాజాగా ఏప్రిల్ 1వ తేదీ నుంచి జూనియర్ కళాశాలను పున:ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం వెనుక కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు మేలు చేకూర్చేందుకే అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పుడే అడ్మిసన్లు కళాశాలలు ప్రారంభించడం తమపై ఒత్తిడి పెంచడమే అని తల్లిదండ్రులు వాపోతున్నారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రి అందజేత



**చీరాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

చీరాల రోటరీ కమ్యూనిటీ హాల్ నందు గీతా యంగ్ సైంటిస్ట్ అండ్ రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల వారు సంయుక్తంగా నిర్వహించిన వస్తు మార్పిడి కార్యక్రమంలో పాత పుస్తకాలు, న్యూస్ పేపర్స్, ప్లాస్టిక్ వస్తువులు 1800 కేజీలు 130 మంది విద్యార్థుల దగ్గర సేకరించి, దానికి సమానంగా నూతన విద్యా సంవత్సరంనకు ఉపయోగపడే రూ.21000లు విలువు గల నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, స్కేల్స్, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. 50 కేజీలు పైగా పాత పుస్తకాలు తెచ్చిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ, సీహెచ్ బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, గీతా సంస్థ కిరణ్, పద్మ, సుధ, నవీన, రీఫాత్, బాజీ, గుర్రం రాఘవరావు, జాలాది కృష్ణ, డాక్టర్ బాబురావు, చీరాల కృష్ణమూర్తి, చారగుళ్ళ గురుప్రసాద్, జీవై ప్రసాద్, డీవీ సురేష్ పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడికి నిరసనగా ర్యాలీ



**టంగుటూరు ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన టంగుటూరులో జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ క్రైస్తవ సోదరులు ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువుఉ సువార్తికులు, సంఘ పెద్దలు, పరిచారకులు మాట్లాడారు. తొలుత ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## కుండపోయి.. ప్లాస్టిక్ బిందెలొచ్చే



**తాళ్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

వేసవిలో ఈత కల్లు ఫేమస్. గీత కార్మికులు ఈత చెట్టు ఎక్కి గెలలను జాగ్రత్తగా చెక్కి వాటి నుంచి వచ్చే కల్లును ఒడిసిపట్టేందుకు మట్టి కుండలను కడతారు. అయితే అవి తరచూ పగిలిపోయే అవకాశం ఉంది. దీంతో ఓ కల్లు గీత కార్మికుడు విభిన్నంగా ఆలోచించి మట్టి కుండలకు బదులు ప్లాస్టిక్ బిందులు కట్టాడు. మండలం నాగంబొట్లపాలెం నుంచి తూర్పు గంగవరం వెళ్లే మార్గంలో ఈత చెట్లుకు బిందెలు కట్టి ఉండటంతో ఆ మార్గంలో వెళ్లే వారు ఆసక్తిగా గమనిస్తున్నారు. గీత కార్మికుడా మజాకా అంటూ వ్యాఖ్యానిస్తున్నారు.

# ఆఫ్‌లైన్ లేఅవుట్‌లకు మోక్షం

- స్థానిక సంస్థలకు సమకూరనున్న ఆదాయం - పాత ఫైళ్లకు బూజులు దులిపే పనుల్లో టౌన్‌ప్లానింగ్ సిబ్బంది
- మార్కెట్ ఫీజులో 50 శాతం చెల్లించి పునరుద్దరణకు అవకాశం

**ఒంగోలు, ప్రభాతవార్త**

నగరాలు, పట్టణాల్లో ఆఫ్‌లైన్ (మ్యానువల్) విధానంలో అనుమతులు తీసుకున్న లేఅవుట్లలో పనులు పూర్తి చేయని వాటిని తిరిగి పునరుద్దరించుకోవడానికి రియల్టర్లకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీని వల్ల పురపాలక కార్పొరేషన్లకు ఆదాయం సమకూరుతుంది. 2018కి ముందు లేఅవుట్లు మంజూరు పొందిన రియల్టర్లు అక్కడ లేఅవుట్లు వేశక ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా కాలపరిమితి ముగిసిన వాటిని మార్కెట్ ఫీజులో 50 శాతం చెల్లించి తాజాగా పునరుద్దరణకు అర్బన్ డవలప్‌మెంట్ అదారిటీలకు అవకాశం కల్పించారు. జాప్యం జరిగిన సంవత్సరాలకు గడువు పూర్తయిన తరువాత కాలాన్ని పరిగణలోకి తీసుకుని ఆలస్యం ఫీజు వసూళ్ల చేసి వాటికి అనుమతులు ఇస్తారు. ప్రస్తుత కరెంటు, గెజిట్ రేట్స్ వసూళ్ల చేస్తారు. రియల్టర్ల నుంచి వచ్చిన విజ్ఞప్తులతో పాటు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరక్టర్ ప్రతిపాదించే అంశాలను చేయాల్సిన లేఅవుట్లపై నగర, పురపాలక శాఖ ద్వారా ప్రభుత్వానికి నివేదించగా ఈ ప్రక్రియకు గ్రీన్ సిగ్నల్ లభించింది. గతంలో వైసీపీ ప్రభుత్వం లేఅవుట్ల వ్యవహారంలో భారీ ఫీజు వసూళ్లకు పాల్పడటం భూ మార్పిడి ఫీజును 3శాతం నుంచి 5శాతం వసూళ్ల చేయడం వల్ల రియల్టర్లు ఆశలు వదులుకున్నారు. ప్రభుత్వం తాజాగా ఇచ్చిన రివ్యాలిడేషన్ ప్రక్రియతో పాత రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు కొంత ఊరట లభించినట్లే. జిల్లా కేంద్రమైన ఒంగోలు విషయానికి వస్తే చుట్టు పక్కల గ్రామ పంచాయతీలు విలీనం కావడంతో అక్కడ నిలిచిన లేఅవుట్లపై ఆదాయం సమకూరనున్నది. కొత్తగా పేర్నమిట్ట, మంగమూరు, త్రోవగుంట, ఏడుగుండ్లపాడు, పెళ్లూరు, కొప్పోలులకు ఆదాయం సమకూరనున్నది. దాదాపుగా ఏడేళ్ల క్రితమే లేఅవుట్లు మంజూరు పొందిన వారి ఫైళ్లను పురపాలక సంఘాల్లో పాతవాటికి బూజుదులపాల్సి వచ్చింది. అవి ఎక్కడ ఉన్నాయో వెతికే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. పాత పాలకవర్గాలు అటు ఇటు మారడం అప్పటి అధికారులు ఇక్కడ పని చేయకపోవడంతో పాత ఫైళ్లపై కమీషనర్లే ప్రత్యేక చొరవ తీసుకోవాల్సి ఉంటుంది. దీనిపై త్వరలోనే జిల్లా స్థాయిలోనూ అర్బన్ అధారిటి స్థాయిలో ఒంగోలు టౌన్, అండ్ కంట్రీ ప్లానింగ్ డైరక్టర్ పరిధిలోనూ రియల్టర్లతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ మున్సిపాలిటీలకు కార్పొరేషన్‌లో విలీనమైన పంచాయతీలకు ఉపయోగం ఉంటుందని రియల్టర్లు ఆలస్యరుసుముతో పాత వాటిని పునరుద్దరించుకోవడానికి ముందుకు రావాలని అధికారులు కోరుతున్నారు. ఆయా మున్సిపాలిటీలు, అర్బన్ డవలప్‌మెంట్ అధారిటీలు ప్రత్యేక శ్రద్ద పెట్టాల్సి ఉంటుంది.

## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు పురస్కారం



**చీరాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

బాపట్ల జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం, దేవల మనుబ్రహ్మ దేవాంగ సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పందిళ్ళపల్లి, వేటపాలెం, దేశాయిపేట, జాండ్రపేట ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు నగదు పురస్కారంతో పాటు మెమోంటో అందజేసి సత్కరించారు. బండ్ల బాపయ్య డిగ్రీ కాలేజీ విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సత్రం మల్లేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు. అత్యధిక మార్కులు సాధించిన సజ్జా దివ్యశ్రీ 596/600లకు రూ.2116 నగదు అందజేసి శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. అద ఏవిధంగా అత్యధిక మార్కులు సాధించిన కుందుం శ్యామ సాయిశ్రీ 589, పృధ్వి ధనుష్ 589, గుత్తి మోహిత్ విజయ్ కుమార్ 587, బండ్ల షణ్ముఖ ప్రియ 585, పేరక గీతిక 585, పేరిచెట్ల కనిష్క 578, గుంటూరు యామిని యోజిత 576, పింజల యశ్వంత్ మణికుమార్ 584, బాలం శ్రీనివాసులు 571లను సత్కరించి నగదు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమంలో బండ్ల బాపయ్య హిందూ డిగ్రీ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ సత్రం మల్లేశ్వరరావు, దేవాంగ సంక్షేమ సంఘం కుర్మా రాహుల్డీ, ఒలుకుల మోహన్‌రావు, కర్ణ లక్షారావు, యారాసు అరుణ్‌బాబు, చింతా రాము, పృధ్వి ఆదిశేషు, భూషణ్ శ్రీనివాసరావు, నాసిక జగన్‌మోహన్‌రావు, గుత్తి బాలసుబ్రహ్మణ్యం, జాగాబత్తుని పోతురాజు, పిచ్చుక భార్గవ్ రామ్, దోగుపర్తి రాజేష్, పింజల సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకార భృతి విడుదలపై మత్స్యకారులు హర్షం



**చీరాల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

చీరాల నియోజకవర్గం వార్డు సముద్రం తీరాన మత్స్యకార యార్డు వద్ద వేట విరామ భృతి అందించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మత్స్యకారులు పెద్ద ఎత్తున నారా చంద్రబాబు నాయుడుకి మద్దులూరు మాలకొండయ్య ఫ్లెక్సీ ప్రేమ్‌కి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, పిక్కి కోదండం రామకృష్ణ, జనసేన విజయ్, చిన్నారావు, గురన్న, అప్పారావు, గోసాల శ్రీను, ఏసోబు, మహేష్‌బాబు, బుల్లియ, మత్స్యకారులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుల మధ్య ఫ్లెక్సీల రగడ

- ఆదిమూలపు సురేష్ ఫ్లెక్సీలలో ఎమ్మెలేనయ తాటిపర్తి, ఎమ్మెల్యే అనుచరుల ఫోటోలు
- ఫెక్సీలలోని ఫోటోలను తొలగించాలని ఎమ్మెల్యే అనుచరుల వత్తిడి



**యర్రగొండపాలెం రూరల్, ఏప్రిల్ 27 ,ప్రభాతవార్త**

యర్రగొండపాలెంలో ఫ్లెక్సీ రగడ చోటుచేసుకుంది. మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆయన అభిమానులు ఆదివారం ఏర్పాటు చేసిన ఫెక్సీలు వివాదానికి దారితీసింది. వైసిపికి చెందిన మనిషి అయినప్పటికీ ఆయనను రాష్ట్ర పార్టీ యర్రగొండపాలెం నుంచి కొండేపికి పంపించడం జరిగింది. కాబట్టి ఆయన ప్రస్తుతం కొండేపి నియోజకవర్గానికి నాయకుడంటూ బహిరంగంగానే చెబుతుండటం తెలిసిందే. ఆయన అనుచరులు కొందరు ప్రతిసారి పార్టీ కార్యక్రమాలు జరిగినప్పుడు ఆయన పేరును యర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో జనంలో చర్చకు దారితీసేందుకు ప్రయత్నాలు చేస్తుండటం గమనార్హం. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు మేనెల 3వ తేదీ ఉండటంతో ఆయన ఫ్లెక్సీలు పట్టణంలో ఏర్పాటు చేసేందుకు పార్టీ నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే విషయం తెలుసుకున్న ఆదిమూలపు సురేష్ అనుచరులు కొందరు ఆయన పుట్టినరోజు ఏప్రిల్ 27 ఉండటంతో రాత్రికి రాత్రే ఎమ్మెల్యే ఫ్లెక్సీలు ఉండగానే అవే ఫ్రేములమీద ఆదిమూలపు సురేష్ ఫ్లెక్సీలను వేయించి ఎవరైతే ఎమ్మెల్యే అనుచరులు పార్టీలో పదవులు పొందిన చిన్న చితక నాయకుల ఫోటోలతో ఆదిమూలపు సురేష్‌కు అభినందనలు తెలుపుతూ ఫ్లెక్సీలను పట్టనంలోని ప్రధాన సెంటర్లలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఆదివారం ఉదయం ఫ్లెక్సీల విషయంలో వైసిపి పార్టీలో రగడ జరిగింది. పార్టీ అధ్యక్షులు ఏకుల ముసాలారెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఫ్లెక్సీల విషయంలో నాయకుల మధ్య తర్జనభర్జనలు జరిగినట్లు తెలిస్తుంది. సమావేశం అనంతరం ఆదిమూలపు సరేష్ ఫెక్లీలో తమ అనుమతి లేకుండా ఫోటోలను తొలగించాలని ఎమ్మెల్యే వర్గీయులు ఆదిమూలపు సురేష్ వర్గానికి చెందిన నాయకులకు హెచ్చరించినట్లు పట్టణంలో చర్చ జరుగుతుంది. అయితే ఫ్లెక్సీ విషయంలో కొందరు నాయకులు ఆదిమూలపు సురేష్ యర్రగొండపాలెం నియోజకవర్గానికి సంబంధం లేని నాయకుడని ఆయన ఫ్లెక్సీలో మా ఫోటోలు వేసి ఎమ్మెల్యే దృష్టిలో మమ్మల్ని బదలామ్ చేయడం ఏమిటని వ్యతిరేకించారు. ఆదిమూలపు సురేష్ టైమ్‌లో పదవులు పొందిన కొందరు నాయకులు ఫ్లెక్సీలలో తమ ఫోటోలు తొలగించమని చెప్పలేక, ఉంచమని చెప్పలేక సతమతం అయినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ముసాలా రెడ్డి, మాజీ ఎంపిపి బాలగురవయ్య తదితరులు ఉన్నారు.

### మాజీ మంత్రి సురేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు



**టంగుటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం మండల ఎంపీటీసీ కొమ్ముప్రభాదాసు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీరయ్య చౌదరి హత్య కేసును చేధించిన పోలీసులు..?

**నాగులుప్పలపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

ముప్పవరపు సురేష్, వీరగంధం దేవేంద్రనాథ్‌చౌదరిలకు చెందిన చేపల చెరువుల, మద్యం షాపుల విషయంలో వీరయ్య చౌదరి తో తలెత్తిన వివాదమే హత్యకు దారి చేసినట్లు నిర్ధారణ..? వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరికి చెందిన రొయ్యల చెరువులపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి నిలుపుదల చేయించిన వీరయ్య చౌదరి. దీంతో రెండు కోట్ల మేర వీరగంధంకు నష్టం వాటిల్లింది. దీంతో పాటు వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరికి చెందిన రెండు మద్యం దుకాణాలపై తరచుగా పోలీసులతో దాడులు చేయించి ఆర్థికంగా దెబ్బతీసి చివరకు నాగులుప్పలపాడులోని మద్యం షాపుతో పాటు మరో షాపును తన చేతుల్లోకి వచ్చేలా చేసిన వీరయ్య చౌదరి. దీంతో ఇటు వీరగంధంతో పాటు అటు వీరగంధానికి పెట్టుబడి దారుడుగా ఉన్న ముప్పవరపు సురేష్‌లు కలిసి వీరయ్య చౌదరిని హత్య చేయాలని భావించి ప్రణాళిక ప్రకారం హత్య చేసినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. దేవేంద్రనాథ్‌చౌదరికి పెట్టుబడి దారుడుగా ఉన్న ముప్పవరపు సురేష్ విదేశాల్లో అక్రమ గోల్డ్ వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. ప్రస్తుతం ముప్పవరపు సురేష్ విదేశాల్లోనే ఉన్నాడు. చీమకుర్తిలోని ఆర్‌ఎస్ ఫ్యామిలీ దాబా వద్ద దొరికిన స్కూటీ చాయిస్ నంబర్ ఆధారంగా అడ్రస్ ట్రేస్ చేశారు పోలీసులు. సదరు స్కూటీ వీరగంధం దేవేంద్రనాథ్ చౌదరి బామ్మర్దిగా గుర్తించారు. వీరగంధం, వీరయ్య చౌదరి మధ్య పాతపగలు ఉండటంతో హత్య అనంతరం ప్రత్యర్థిపై అనుబానంతో దేవేంద్రనాథ్ చౌదరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు దొరికిన స్కూటీ అడ్రస్ ఆధారంగా వీరగంధం బామర్దిని అదుపులోకి తీసుకుని కూపీలాగిన పోలీసులు దీంతో హత్యలో పాల్గొన్న ఓ నిందితున్ని వైజాగ్ ప్రాంతంలో తలదాచుకోగా అదుపులోకి పోలీసులు తీసుకున్నారు.

**గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయికి ఎదిగిన యువనేత :**



మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి ఈ పేరు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తెలియని వారు ఉండరు. ఆయన అమ్మనబ్రోలు గ్రామంలో మేనమామ మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు ఇంట జన్మించాడు. చిన్ననాటి నుండి చురుకుగా ఉండేవారు. బాల్యంలో విద్యాభ్యాసం 1973 విద్యాభ్యాసాన్ని అమ్మనబ్రోలు ఉన్నత పాఠశాలలో సాగించాడు. పాఠశాలలో తోటి విద్యార్థుల్లో పాఠశాల ఎస్‌పీఎల్‌గా ఎన్నికయ్యారు. అనంతరం ఇంటర్మీడియట్ ఒంగోలులోని ఈదర హరిబాబు స్థాపించిన జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. విశాఖపట్నంలోని ఆంధ్ర యూనివర్సిటీలో లా పూర్తి చేసి డిగ్రీ పట్టా పొందాడు. ఆయన మామ మాజీ ఎమ్మెల్యే బాబు విద్యార్థి దశ నుండి ఎలా రాజకీయ రంగ ప్రవేశం చేసి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎలా ఎదిగారో అదే దారిలో వీరయ్య చౌదరి విద్యార్థి దశ నుండి అంచలంచలుగా ఎదిగి 1994లో ఈదర హరిబాబు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన గెలుపుకు విద్యాసంఘాలు, యువకులను సమన్వయం చేయటంలో ముప్పవరపు వీరయ్య చౌదరి ముందు వరుసలో ఉన్నారు. ఈదరకు రాజకీయంగా చేదోడు వాదోడుగా ఉంటూ గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి యువనేతగా ఎదిగారు. అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఉప సర్పంచ్‌గా ఎన్నికై అమ్మనబ్రోలు గ్రామంలో అభివృద్ధికి తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల్లో ఆయన పోటీ చేసి తెలుగుదేశం పార్టీ తరుపున అధ్యక్ష పీఠాన్ని చేజిక్కించుకున్నారు. ఐదు సంవత్సరాలే గడిచే సరికి గ్రామాల్లో తిరుగులేని నేతగా ఎదిగాడు.

**ఉద్యమాల బాట :**

యువ నేతగా ఎదిగిన ముప్పవరపు వీరయ్య చౌదరి పేదల కష్టాలు కన్నీళ్లు తుడవటంలో ముందు వరుసలో ఉన్నారు. కనపర్తి సముద్ర తీరంలో జెన్కో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అప్పటి ప్రభుత్వ సన్నాహాలు ప్రారంభించింది. జెన్కో థర్మల్ నిర్మించడం ఆ ప్రాంత ప్రజలు వ్యతిరేకించారు. థర్మల్ పవర్ స్టేషన్ నిర్మించడానికి వ్యతిరేకంగా ఆరు గ్రామాలు ప్రజలను సమాయత్వం చేసి ఆ గ్రామాల్లో పాదయాత్ర నిర్వహించి నాలుగు రోజులు పోరాట ఉద్యమంతో జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద కలెక్టర్‌కు వినతిపత్రం అందించి జెన్కో థర్మల్ పవర్ రద్దు చేయించిన ఘనత ఆయనకే దక్కింది. అమరావతి పాదయాత్ర చేస్తున్న రైతులకు బాసటగా నిలిచేందుకు నాగులుప్పలపాడు మండలంలో వారి కోసం ఆందోళనలు చేపట్టి పోలీసు వాళ్యాన్ని చేదించి పాదయాత్రను ముందుకు సాగించి పాదయాత్ర రైతులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం యాత్రకు యువనేత కార్యకర్తలు నాయకులతో సంతనూతలపాడు నియోజకవర్గంతో పాటు జిల్లాలో ఆయన పర్యటించిన అన్ని గ్రామాల్లో మద్దతుగా నిలిచి తాగునీరు, ఇతర వసతులు ఏర్పాటు చేశారు. దీంతో అధిష్టానం నుంచి గుర్తింపు చురుకైన యువనేతగా ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

## పందిళ్లమ్మ దేవాలయంలో చోరీ

**వేటపాలెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మండలంలోని పందిళ్లపల్లి శివారులో వేంచేసి ఉన్న పందిళ్లమ్మ తల్లి దేవాలయంలో శనివారం అర్ధరాత్రి చోరీజరిగింది. ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలు నిర్వహించడానికి వెళ్లిన పూజారికి గుడితాళాలు పగలగొట్టి ఉండటం గమనించి గ్రామ పెద్దలకు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు హుటాహుటీన ఘనట స్థలానికి చేరుకుని పరిశీలించారు. దుండగులు ఆలయంలోని బీరువా ను పగలగొట్టి అలానే అమ్మవారి వెండి కళ్ళు, వెండి వస్తువులను అపహరించినట్లు గుర్తించారు. అలానే హుండీని సైతం దుండగులు తీసుకెళ్లినట్లు గమనించారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాలు ప్రకారం హుండీలో సుమారుగా 50 వేలకు పైన నగదుతో పాటు 500 గ్రాముల వరకు వెండీ వస్తువుల అపహరణకు గురైనట్లు తెలియజేశారు. వేటపాలెం ఎస్సై క్లూస్ టీంను పిలిపించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. అలానే ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# అంబేద్కర్ నాలెడ్జి సెంటర్‌కు పుస్తకాలు బహుకరణ

సింగరాయకొండ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త



పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కొండెపి నియోజకవర్గ సమన్వయ కర్త, పిఏసి సభ్యులు ఆదిమూలపు సురేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండెపి మండలం అంబేద్కర్ నగర్‌లోని నూతనంగా నిర్మించిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కు పిఏసి సభ్యులు ఆదిమూలపు సురేష్ తన ఆర్థిక సహాయంతో 840 పుస్తకాలు ను అందజేశారు. అంబేద్కర్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.పలువురు నాయకులు, కార్యకర్తలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ కొని గుర్తు తెలియని వృద్ధురాలు మృతి

సింగరాయకొండ, ఏప్రిల్ 27,(ప్రభాతవార్త



ఆర్టీసీ బస్సు ఢీకొని ఓ గుర్తు తెలియని 70 సంవత్సరాలు వృద్ధురాలు మృతి చెందిన సంఘటన స్థానిక ఆర్టీసీ బస్సు స్టేషన్ సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాలు మేరకు సింగరాయకొండ ఆర్టీసీ బస్సు స్టేషన్ లోపలికి వెళ్ళు మార్గం మసీద్ వద్ద మతిస్థిమితం లేక కళ్ళు కనరాక రోడ్డు దాటుతున్న 70 సంవత్సరాలు వృద్ధురాలును ఆర్టీసీ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ఎనక వైపు టైర్ కింద పడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ బి.మహేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటన పై వీఆర్వో ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్.ఐ తెలిపారు.ఈ వృద్ధురాలు మృతి దేహం వద్ద ఒంటిమీద పింకు బ్లూ డిజైన్ గల వైట్ దుస్తులు మెడలో ఎరుపు రంగు పూసల దండ, సిలువ బొమ్మతో బులుగు రంగు పూసల దండ, ఏఎస్ఐస అను పేరు తో చెప్పులు ధరించి ఉన్నదని ఎస్ఐ తెలిపారు. ఎవరికైనా ఈ వృద్ధురాలు వివరాలు తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్లో 9121102135 నెంబర్ కి తెలియచేయవలసిందిగా ఎస్ఐ తెలిపారు.

# రేషన్ కార్డు దారులకు గుడ్ న్యూస్

దొనకొండ,ఏప్రిల్ 27,(ప్రభాతవార్త

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యమిస్తూ పేదలకు పోషక విలువలతో కూడిన కందిపప్పు, తృణధాన్యాలను ప్రభుత్వం ఇవ్వనుంది. జూన్ నుంచి రేషన్లో సరుకులతో పాటు సబ్సిడీపై కేజీ కందిపప్పు, ఉచితంగా రాగులు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో మూడు నెలలకు సరిపడా కందిపప్పు, ఏడాదికి సరిపడా రాగుల సేకరణకు టెండర్లు ఆహ్వానించింది.

# రాతి ముఖమండప నిర్మాణానికి విరివిగా విరాళాలు

అద్దంకి , ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి రాతి ముఖమండప నిర్మాణానికి అద్దంకి, కాకానిపాలెం వాస్తవ్యులు కీ.శే. కాకాని హనుమంతరావు కుమార్తెలు శ్రీమతి మేడా రాధిక, రు.1,01,116/-లు మరియు శ్రీమతి భీమని విజయలక్ష్మి రు.1,01,116/-లు విరాళములు, ఎసి ఎం. తిమ్మానాయుడు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకాని అశోక్,వడ్డపల్లి పూర్ణచంద్ర రావు, తదితరులు వున్నారు. అదే విధంగా జె.పంగులూరు మండల కళ్యాపురం గ్రామ వాస్తవ్యులు కీ.శే. చల్లగుండ్ల రాఘవయ్య చౌదరి జ్ఞాపార్థం, భార్య విజయకుమారి శ్రీస్వామి వారి రాతిముఖమండప నిర్మాణానికి రు.1,01,116/-లు సమర్పించారు. అదే విధంగా ముప్పవరం గ్రా వాస్తవ్యులు ధూళిపాళ్ళ రామచంద్ర ప్రసాద్ ధర్మపత్ని నాగేశ్వరి శ్రీ స్వామి వారి రాతి ముఖమండప నిర్మాణానికి రు.1,00,116/- విరాళంగా సమర్పించారు.

# రోడ్డు ప్రమాదంలో నేపాల్ వాసులు ఇరువురికి గాయాలు

కొరిశపాడు , ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



మేదరమెట్ల – అద్దంకి రోడ్డులోని బొద్దువానిపాలెం సమీపంలో జరిగిన ప్రమాదంలో ఇరువురి నేపాల్ వాసులకు గాయాలు అయ్యాయి. నేపాల్‌కు చెందిన భీమ్, రాజు అనే వ్యక్తులు మోపెడ్ వాహనంపై మేదరమెట్ల వైపు నుండి అద్దంకి వస్తుండగా వాహనం అదుపు తప్పి ఇరువురు రోడ్డు మార్జిన్‌లో పడిపోయారు. 108 సమాచారం ఇవ్వడంతో వీరిని అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. వీరు అద్దంకిలో నూడిల్స్ పాయింట్‌లో పనిచేస్తున్నట్లు సమాచారం.

# ద్విచక్ర వాహన దారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి - సి.ఐ.సుబ్బరాజు

అద్దంకి ,ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నవారు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని అద్దంకి పట్టణ సి.ఐ. సుబ్బరాజు సూచించారు. ఆదివారం అద్దంకిలోని దామావారి పాలెం సమీపంలోగల కలవకూరు జంక్షన్ వద్ద ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్విచక్ర వాహన చోదకుడుతోపాటు దానిపై ప్రయాణిస్తున్న రెండవ వ్యక్తి కూడ భద్రత దృష్ట్య హెల్మెట్ ధరించాలని, సి.ఐ. సూచించారు. ఈ నిబంధనలను పాటించకపోతే ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతిలో చట్టం మేరకు అపరాధ రుసుము విధించనున్నట్లు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ఈ నిబంధనలను పాటించాలని ఆయన సూచించారు.

# చిన్న పత్రికల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా సందిరెడ్డి రెండవ సారి ఎన్నిక

అద్దంకి , ఏప్రిల్ 27 (ప్రభాతవార్త



జాతీయ, చిన్న, మధ్యతరహా పత్రిక సంపాదకుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా సందిరెడ్డి కొండలరావును రెండవ సారి ఎన్నుకొన్నారు. ఈ అసోసియేషన్ జాతీయ స్థాయి సమావేశం రెండు రోజులుగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా కొండలరావును రెండవసారి ఎన్నుకొన్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలియజేశారు.

# ఈ నెల 28 నుండి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

సంతమాగులూరు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త

ఈ నెల 28 నుండి జూన్ 6వతేదీవరకు సంతమాగులూరుశాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి తెలిపారు. ఈ శిబిరాన్ని స్థానిక యువకులు బాల బాలికలు, విద్యార్థులు ,వయోజనులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# విజయవంతంగా ముగిసిన కొమ్మాలపాడు ఉరుసు మహోత్సవం



సంతమాగులూరు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త

సంతమాగులూరు మండలం కొమ్మాలపాడు గ్రామంలో శనివారం నుండి రెండు రోజుల పాటు జరిగిన శ్రీఖాదర్ మస్తాన్ అలీషా , దరియా హుస్సేన్ అలీషా మరియు ఖాజిసా అలీ ఖాదర్ 122వ ఉరుసు మహోత్సవం ఆదివారం సాయంత్రం విజయవంతంగా ముగిసింది. రెండవ రోజు దర్గా దర్మకర్తలు షేక్ దరియాహుస్సేన్ సోదరులు ఆధ్వర్యంలో దర్గాలో పెద్దలకు సాంప్రదాయ బద్ధంగా ఆరాధన జరిగినది అనంతరం జరిగిన గంధ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులుతీర్చుకున్నారు.దర్గాప్రాంతాన్ని విద్యుత్ దీపాలవెలుగులతో శోభాయమానంగా అలంకరించారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇరువురికి గాయాలు

బల్లికురవ, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త

కొమ్మినేనివారిపాలెం రహదారిలో ఆదివారం తెల్లవారుజామున అద్దంకి బ్రాంచి కెనాల్ మూలమలుపు సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కొమ్మినేనివారిపాలెం గ్రామానికి చెందిన బొబ్బల లక్ష్మణ్, వి.కొప్పెరపాడుకు చెందిన దమ్ము సాయిలు తీవ్రంగా గాయపడ్డారు. అంబడిపూడిలో జరుగుతున్న వీరాంజనేయస్వామితిరునాళ్ళ సందర్భంగా బొబ్బల లక్ష్మణ్ తిరునాళ్ళ నుండి తిరిగి వెళ్తూ కొప్పెరపాడు నుండి తిరునాళ్లకు వస్తూ దమ్ము సాయిలు ఎదురెదురుగా ఢీకొన్నారు. క్షతగాత్రులను నరసరావుపేట వైద్యశాలకు తరలించారు.

# సంతమాగులూరు గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం

సంతమాగులూరు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



సంతమాగులూరు శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం లోబాగంగా ఆదివారం గ్రంథాలయ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన తరగతులు నిర్వహించారు. గ్రంథాలయంలో ప్రతి ఆదివారం , పాఠశాల శలవు దినాల్లో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం వల్ల చిన్నారులకు"ఆనమ శిక్షణతో పాటు సరళీకృత విధానంతో చదువుపై మక్కువ కలుగుతుందని స్థానికులు తెలిపారు.

# వివాహిత ఆత్మహత్యాయత్నం

బల్లికురవ, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త

మండలంలోని చిన్న అంబడిపూడి గ్రామంలో భార్యభర్తల మధ్య తలెత్తిన స్వల్ప విభేదాలు కారణంగా శనివారం రాత్రి పల్లపు అనూష ఎలుకల పేస్టు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గుర్తించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. గుంటుపల్లి 108 సిబ్బంది ఈఎంటీ అశోక్, పైలెట్ భాషాలు సంఘటన స్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అనంతరం అద్దంకి వైద్యశాలకు తరలించారు. అనూష వైద్యశాలలో కోలుకుంటుంది.

# విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

- ఎన్ఎస్ఎస్ ముగింపు సమావేశంలో శ్రీవిద్య

సీఎస్‌పురం, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతో పాటు సేవా దృక్పథం అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఇన్‌ఛార్జి, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్య అన్నారు. కదిరి బాబూరావు వృత్తిసాయ కళాశాలలో నాల్గో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో భాగంగా నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమం ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా శీలంవారిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో శ్రీవిద్య మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామంలో పారిశుధ్యం, బ్లీచింగ్, రైతులకు విత్తనాలు, పంటల సాగు, ఎరువుల వాడకంపై అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మునగల నారాయణరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం గ్రామ పంచాయతీ నూతన కమిటీ

వెలిగండ్ల, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని చోడవరం గ్రామ పంచాయతీకి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ పంచాయతీ అధ్యక్షులుగా సానా బాల కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కమ్మరికుంట ఏసును ఏకగ్రీవంగా గ్రామంలో పార్టీ సమావేశం పెట్టి ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, వెలిగండ్ల ఎంపీటీసీ సభ్యులు చీలకల వెంకటేశ్వర్లురెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్ కుమార్, మండల టీడీపీ నాయకులు కొండా విజయభాస్కర్‌రెడ్డి, బొబ్బా తిరుపతిరెడ్డి, సానా వెంకట నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ సానా జయపాల్‌రెడ్డి, మేకల నారాయణ, సానా నారాయణరెడ్డి, తాజా మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సూరపురెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ సేఫ్టీ రూల్స్ తప్పక పాటించాలి - ఎస్సై బి.శివరామయ్య

మద్దిపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



వ్యతిరేక దిశలో ప్రయాణం చేయడం, వాహనాలను అతివేగంగా నడుపుట ద్వారా ప్రమాదాలు కొని తెచ్చుకునే పరిస్థితి ఉంటుందని ఎస్సై బి.శివరామయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని సీతారాంపురం కొష్టాలు సెంటర్ వద్ద, వెల్లంపల్లి చిన్న బ్రిడ్జి వద్ద, రాచవారిపాలెం జంక్షన్‌వద్ద, గ్రోత్ సెంటర్ వద్ద వ్యతిరేక దిశలో వాహనాలు నడుపుట వలన రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బి.శివరామయ్య ప్రధాన కూడలి వద్ద వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కూడా పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం సైడుకూర్చొని పెట్టడం కాని చేయరాదని, ఆటో డ్రైవర్లు సూచించారు. ద్విచక్ర వాహనం నడుపు ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్, కారు ఇతర వాహనాలు నడిపేవారు సీటు బెల్టు ధరించి ప్రయాణించాలని, తాగి వాహనాలు నడపవద్దని వ్యతిరేక దిశలో ప్రయాణాలు చేయడం ప్రమాదకరం కావున రోడ్డు సేఫ్టీ రూల్స్ తప్పక పాటించాలని వాహనదారులకు ఎస్సై బి.శివరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసుస్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యకారులకు చేయూతనందించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు


సంతనూతలపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విశిష్ట సేవలు అందించినందుకు గాను రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆదకా స్వాములు ఆదివారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏటా రెండు నెలల కాలంలో ముఖ్యంగా వేట నిషేధ కాలంలో మత్స్యకార కుటుంబాల జీవన నిమిత్తం ఇచ్చే జీవన భృతి ఎన్నికల హామీల్లో భాగా పది వేల రూపాయల నుండి రూ.20వేల వరకు పెంచి సీఎం చంద్రబాబు నాయుడు వారికి స్వయంగా పంపిణీ చేసినందుకు స్వాములు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్ర నిర్మూలనకు కేంద్రంతో రాష్ట్రం మద్దతు ఇస్తామని సీఎం చంద్రబాబునాయుడు ఈ మేరకు ప్రకటించడం ఎంతో హర్షణీయమన్నారు. పాకిస్తాన్ వర్గీయులు పర్యటన నిమిత్తం జమ్మూ కాశ్మీర్ పరిసర ప్రాంతాలకు విచ్చేసిన భారతీయులకు దారుణంగా హతమార్చడంపై స్వాములు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు కేంద్రం, పాకిస్తాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న దృశ్య కేంద్ర ప్రభుత్వం తీసుకునేటువంటి నిర్ణయానికి అయినా టీడీపీ తరుపున తమ పూర్తి మద్దతు కలదని రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆదకా స్వాములు పేర్కొన్నారు.

# మాజీ మంత్రి సురేష్‌కు అభినందనలు తెలిపిన జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ రమణమ్మ, చెంచిరెడ్డి దంపతులు

సంతనూతలపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



మాజీ మంత్రి కొండపి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరాయకొండలో జరిగిన వేడుకల్లో సంతనూతలపాడు జడ్పీటీసీ,జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా విభాగంఅధ్యక్షురాలు దుంపారమణమ్మ, సంతనూతలపాడు మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి దంపతులు మాజీ మంత్రి సురేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు సింగిల్‌విండో అధ్యక్షులు దుంపా యల్లమందారెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మేధావుల సంఘం సంయుక్త కార్యదర్శి మండవ కిరణ్ కుమార్, మీమకుర్తి పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కె.శేఖర్‌రెడ్డి, వైఎస్ఆర్సీపీ నాయకులు వసంతరావు, జిల్లా వైఎస్ఆర్సీపీ మహిళా సంఘ నేతలు మాధవి, ప్రభావతి, తదితరులు మాజీ మంత్రి సురేష్‌కు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# ఆర్థిక లావాదేవీలపై లోకేస్ శిక్షణా కార్యక్రమం

మద్దిపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



మద్దిపాడు మండల మహిళా సమాఖ్య డీఆర్డీఏ వెలుగు కార్యాలయం నందు ఆదివారం సమైఖ్య సంఘాల ఆర్థిక లావాదేవీలపై లోకోస్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఏపీఎం కాకుమాను సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ట్రైనర్స్ పి.ఈశ్వరి, పి.సుబినా, మద్దిపాడు మండల మహిళా సమాఖ్య గ్రామ సమాఖ్యలలో జరుగు ఆర్థిక లావాదేవీలపై లోకోస్ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల్లో భాగంగా ఆదివారం నాడు మొదటి రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పల్లె శ్రావణి, ఎల్ఎస్ఎస్‌సీజీ వెంకట సుబ్బయ్య, మండలంలోని వీఓఏలు, సీసీలు, నాగులుప్పలపాడు మండలంలోని సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి విశేష పూజలు

తాళ్లూరు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడులో ప్రముఖ పుణ్యక్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. పూజారులు మెట్టెల బాలరాజు, పి.విజయలక్ష్మీ అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎస్.కామేశ్వర శర్మ, అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి, జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో జి.వాసుబాబు, ఛైర్మన్ కొనగా గురుబ్రహ్మం, ఆర్ఎస్ కాటూరి ప్రసాద్, సిబ్బంది పర్యవేక్షించారు.

# ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- కంటి పరీక్షలకు భారీగా తరలివచ్చిన ప్రజలు
- కిక్కిరిసిన ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం

మార్టూరు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్టు, గ్రీన్ స్పార్క్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక షామియానాలు, మహిళలకు పురుషులకు వేర్వేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మంచినీటి సౌకర్యం భోజనం సదుపాయం కల్పించారు. ఉదయం 7గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వెయ్యి మంది హాజరు కాగా బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం పురుషులకు, మహిళలకు వేర్వేరుగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 325 మందిని కంటి ఆపరేషన్లకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత సర్వేయ సంచమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరూ కంటి సమస్యతో బాధపడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. నిరంతర ప్రజా సేవకుడిగా ప్రజలకు వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే ఏలూరి ప్రతినిత్యం ప్రజల కోసం ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువయ్యారని కొనియాడారు. ప్రజా శ్రేయస్సు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి చేస్తున్న సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. రాజకీయాలకు రాకముందు నుంచి నిరంతరం ప్రజాసేవకు అంకితమైన ప్రజలు మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి ఎదిగారని గుర్తు చేశారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే ఏలూరి హ్యాట్రిక్ విజేతగా నిలిచారని, ఎన్నికల సమయం వరకే రాజకీయాలు చేస్తూ త్వరగా ప్రజలందరూ తమవాళ్లుగా ఏ సమస్య వచ్చిన ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండేపు ఆదినారాయణ, మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఫరూక్, తెలుగుదేశంపార్టీ నాయకులు శివ నాగేశ్వరరావు, శివ, ఉప సర్పంచ్ సాధినేని రంగారావు, కొత్తపల్లి మధు, కోటా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం






సంతనూతలపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త

సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్‌లో వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు, సులోచన దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ కూలింగ్ చలివేంద్రం వద్ద మూడవ ఆదివారం నాడు దాతలు క్లాత్ మర్చంట్ నల్లమల్లి లక్ష్మీ శ్రీనివాస్ కాంతారావు అలియాస్ శ్రీనివాసరావు సుకన్య రాణి దంపతులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మద్దిపాడు ఎంపీడీఓ డీఎస్‌పీ ప్రసాద్, రూప్నీ లక్ష్మీ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్రప్రసాదరావు, జీఎల్ ప్రసాదరావులు పర్యవేక్షించారు. మొదటి దాతలు ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని మద్దిపాడు ఎంపీడీఓ ప్రసాద్ ప్రారంభించారు. తదుపరి ఎంపీడీఓ డీఎస్‌పీ ప్రసాద్, రూప్నీ లక్ష్మీ దంపతులను ఈ సందర్భంగా దాతలు నల్లమల్లి శ్రీనివాసరావు, సుకన్య రాణి దంపతులు, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది వంద్రావతి, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి జీఎల్ ప్రసాదరావు ఈ సందర్భంగా సత్కరించారు. వేసవిలో తాగునీటిని, అదే విధంగా మజ్జిగ పంపిణీని ఏర్పాటు చేస్తున్న వాసవి క్లబ్ ప్రతినిధులను ఎంపీడీఓ ప్రసాద్ ఈ ప్రసంగంలో అభినందించారు . ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి శేషారావు, గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, సెక్రటరీ వేమూరి అంజనేయులు, వాసవి మహిళా క్లబ్ అధ్యక్షురాలు చలువాది చంద్రావతి, సెక్రటరీ శిఖాకొల్లి జయశ్రీ, వాసవి మహిళా క్లబ్ మాజీ అధ్యక్షులు జి.సులోచన, ఎస్.విజయలక్ష్మి, వాసవి మహిళా క్లబ్ ప్రతినిధులు కే.రేవతి అనూష, ఎస్.పద్మశ్రీ, ఆర్యవైశ్య కళ్యాణ మండపం సెక్రటరీ పబ్బిశెట్టి అంజనేయులు, సంతనూతలపాడు ఉప సర్పంచ్ బీవీ సుబ్బయ్య, వాసవి క్లబ్, ఆర్యవైశ్య నాయకులు పాదర్తి సుబ్రహ్మణ్యం, వేమూరి ప్రసన్న రాజేష్, ముసగా మారుతీరావు, సిహెచ్ బ్రహ్మయ్య, ఎస్.రాజేష్, అంకిశెట్టి, వేమూరి ప్రసన్న రాకేష్, సిహెచ్ రాము, మనుబోతు బ్రహ్మయ్య, బొద్ద హరి, సాధినేని హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ సెల్ నాయకులు కోటయ్యకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ఘన నివాళులు


సంతనూతలపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



సంతనూతలపాడు మండలం ఎనికపాడు అంబేద్కర్ నగర్లో ఆదివారం నాడు ఎస్సీ సెల్ టీడీపీ నాయకులు కోతి కోటేశ్వరరావు తండ్రి కోటయ్యకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ తదితరులు ఘన నివాళులర్పించారు. కోటయ్య కుమారులైన యల్లమంద, బాలకోటయ్య, కోటేశ్వరరావు, చిన్న బుజ్జిలకు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కోటయ్య చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్‌కుమార్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, ఎనికపాడు సర్పంచ్ తలారి వెంకట్రావు, బీజేపీ జిల్లా నాయకులు సంకే సుబ్బారావు, మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంటు టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ఎస్సీ సెల్ నాయకులు సుకతోటి ఈశ్వరరావు, జి.వెజ్రయ్య, తలారి కోటయ్య, ఎస్.కొండలరావు, ఇస్తర్ల శ్రీనివాసరావు, టి.జాన్సన్, బుడంగుంట నాగేశ్వరరావు, పాలపర్తి శ్రీనివాసరావు, ఎస్.సుందరరావు, అబ్బూరి అశోక్, వి.కోటేశ్వరరావు, డి.బాబురావు, నాగరాజు, ఏ.సుబ్బారావు, మార్పురి శ్రీను, రామాంజనేయులు, నంద్యాల శ్రీనివాసరావు, మార్పురి చిన్న, జి.అంజనేయులు, దాసరి వెంకటేశ్వర్లు, డి.ప్రకాశం, బి.అనిల్, పాలేటి లక్ష్మీనారాయణ, తదితరులు కోటయ్యకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఈ నెల 20న మండల సర్వసభ్య సమావేశం

మద్దిపాడు, ఏప్రిల్ 27, (ప్రభాతవార్త



స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం 10.30గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ డీఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరు కావాలని తెలియజేశారు. నిర్ణీత సమర్పించే అధికారులు మంగళవారం నాటికి ఎంపీడీఓ కార్యాలయానికి ఆయా శాఖ అధికారుల నుంచి సమాచారం ఇవ్వాలని ఎంపీడీఓ డీఎస్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

## ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ క్యాండిల్ ర్యాలీ..



మార్కాపురం ఏప్రిల్ 27, ప్రభాతవార్త
కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ మార్కాపురం విశ్రాంత మాజీ సైనిక ఉద్యోగులు పట్టణంలోని జై జవాన్ స్థూపం నుండి గడియార స్తంభం వరకు ఆదివారం రాత్రి క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు, అనంతరం స్థానిక కోర్ట్ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఉగ్రవాదులను వెంటనే ఎదుర్కొనేందుకు ఆర్మీ సైన్యం సిద్ధంగా ఉండాలని ఇలాంటి ఉగ్రవాదుల చర్యలకు ప్రతిఘటించి అడ్డుకట్ట వేయాలని భావోద్వేగంగా సూచించారు. ఈ కార్యక్రమంలో. రిటైర్డ్ ఆర్మీ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ రామకృష్ణ, జనరల్ సెక్రటరీ శేష సాయి, అరికట్ల వెంకటనారాయణరెడ్డి, మరియు యూనియన్ నాయకులు మాజీ సైనికులు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు, పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



బల్లికురవ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మండలంలోని అంబడిపూడి గ్రామంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నరసరావుపేట అమూల్య వైద్యశాలకు చెందిన డాక్టర్ చదలవాడ ఆదిత్య, అద్దంకి క్రాంతి నర్సింగ్ హోమ్‌కు చెందిన డాక్టర్ చదలవాడ వరుణ్ తేజ, నరసరావుపేట వెంకటేశ్వర వైద్యశాలకు చెందిన డాక్టర్ బొల్లు ప్రశాంతిలు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. వివిధ రకాల జబ్బులకు సంబంధించి 370 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో 16 మందికి ఆపరేషన్లు అవసరమైన వారుగా గుర్తించి మెరుగైన వైద్య సేవలకు సిఫార్సు చేశారు. మిగిలిన వారికి ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు. ఈ శిబిరం నిర్వహణకు మాజీ సర్పంచ్ మందలపు లక్ష్మీ సుధాకర్, రాయి మరియమ్మ, వీరాంజనేయులు, బి.వేణుబాబులు సహకరించారు.

## బీజేపీలో చేరిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి



తాళ్లూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మండలంలో బొద్దికూరపాడు గ్రామానికి చెందిన రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మూలం రెడ్డి ప్రసాద్‌రెడ్డి వైఎస్సార్‌సీపీని వీడి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌లు ఆయనకు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రసాద్‌రెడ్డి వైసీపీని వీడడంతో మండలంలో వైసీపీకి షాక్ తగిలినట్లు అయింది. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ నాయకులు మాదపాకుల శ్రీనివాసులు, తిండి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28 నుంచి వేసవి విజ్ఞాన శిబిరం

సీఎస్‌పురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
వేసవి సెలవులలో విద్యార్థులు ఎలక్ట్రానిక్ పరికరాల ఉచ్చులో పడకుండా పుస్తక పఠనం చేయడం ద్వారా మంచి అలవాట్లకు దగ్గర చేసేందుకు స్థానిక గ్రంధాలయంలో ఈనెల 28నుంచి జూన్ 6వ తేదీ వరకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహిస్తున్నట్లు గ్రంధ పాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో కథలు చదివి వినిపించడం, ఆటలు ఆడించడం, పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, సంగీతం, నృత్యం, చదరంగం, క్యారమ్స్, తదితరాలు నేర్పించనున్నట్లు చెప్పారు. 6 నుండి 10 తరగతుల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 28 నుంచి గ్రంధాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం

జరుగుమల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
జరుగుమల్లి తెలుగు విజ్ఞాన సమాచార కేంద్రం గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేసినట్లు గ్రంధపాలకురాలు పి.లక్ష్మీనరసమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం వేళల్లో శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో పుస్తక పఠనం, క్విజ్, ఆటల పోటీలు ఏర్పాటు చేస్తామని తద్వారా విద్యార్థుల్లో ప్రతిభ వెలికి తీసేందుకు దోహదం చేస్తాయని చెప్పాఉ. ఈ విజ్ఞాన శిబిరానికి తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా పంపించాలని కోరారు.

## మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ జన్మదిన వేడుకలు



జరుగుమల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర పీఏసీ సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదిన వేడుకలు ఆదివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా జరుగుమల్లి మండల నాయకులు మదన మనోహర్, మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు పిన్నిక శ్రీనివాసులు, ప్రచార కమిటీ సభ్యులు కనపర్తి శేషారెడ్డి, దుంపా అనిల్ కుమార్‌రెడ్డి, మధు, నరేష్, కసుకుర్తి పున్నారావు, శ్రీనివాసరావు, మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

## నేటి నుండి వేసవి గ్రంధాలయ శిక్షణా తరగతులు



టంగుటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
టంగుటూరు శాఖా గ్రంధాలయంలో నేటి నుండి ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం కానుంది. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడనున్నాయని గ్రంధపాలకుడు గుమ్మడి వర్ధనేరాజు తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్, క్యారమ్స్ వంటి అంశాల్లో విద్యార్థులకు శిక్షణ కల్పించనున్నారు. ఈ శిబిరానికి స్వచ్ఛందంగా శిక్షణ అందించదలచిన ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలను అందించాలని గ్రంధపాలకుడు కోరారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రోత్సహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా తాలుక గ్రంధాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.

## స్విమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



టంగుటూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మండల కేంద్రమైన టంగుటూరులోని పంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న ఊర చెరువు వాకింగ్ ట్రాక్ దగ్గర ఆదివారం నాడు స్విమ్స్ హాస్పిటల్ వారు ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. అందులో భాగంగా మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు పరిశీలించుకున్నారు. క్యాంపును ప్రారంభించారు. ఈ క్యాంపులో వాకింగ్ చేసేవారు, గ్రామస్థులు, వైద్య పరిస్థితి చేయించుకుని వారి స్థితి గతులను డాక్టర్ల ద్వారా పరీక్షించుకుని అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్‌కు రావాలని డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డాక్టర్లు సిబ్బంది, వాకింగ్‌కు వచ్చిన వారు పాల్గొన్నారు. ఎక్కువగా షుగర్, బీపీలు సమస్యలతోనే ఉన్నారని వారు తెలిపారు.

## విద్యార్థులకు అందించే ప్రోత్సాహం చదువుతో మరింత రాణించేలా చేస్తుంది




చిన్నగంజాం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు అందించే ప్రోత్సాహం వారిని చదువులో మరింత రాణించేలా చేస్తుందని రిటైల్ మున్సిపల్ కమీషనర్ తుమ్మలపెంట సీతారామాంజనేయులు అన్నారు. మండలంలోని సోపిరాల గ్రామంలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో 520 మార్కులకు పైగా వచ్చిన విద్యార్థులను ప్రోత్సహించి అభినందనలు తెలియజేసే కార్యక్రమాన్ని స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. సోపిరాల గ్రామంలో 520 మార్కులకు పైగా వచ్చిన 25 మంది విద్యార్థులతో పాటు మరో 8 మందికి కలిపి మొత్తం 33 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రులు సమక్షంలో శాలువాలు కప్పి ప్రతి ఒక్క విద్యార్థికి విజ్ఞానాన్ని అందించే విలువైన విజ్ఞాన గ్రంధాలను, నగదు ప్రోత్సాహకాలను అందజేసి సత్కరించారు. విద్యార్థులకు విలువైన గ్రందాలను రిటైర్డ్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కుర్ర రామ సుబ్బారావు సమకూర్చగా, నగదు ప్రోత్సాహకాలను రిటైర్డ్ కెనరా బ్యాంకు మేనేజర్ తుమ్మలపెంట వెంకట సుబ్బారావు దంపతులు, కుర్రా సుబ్బారావు, సీతా మహాలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సమకూర్చి అందజేశారు. ఈ సందర్భంగా సీతారామాంజనేయులు మాట్లాడుతూ సోపిరాల గ్రామంలో ఉత్తమ మార్కులు సాధించేందుకు విద్యార్థులు కష్టపడి చదివారని, ఇదే విధంగా ప్రతి ఏడాది మెరిట్ సాధించే విద్యార్థుల కోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్రం రామ సుబ్బారావు, ఏడుగుండల్లా నాగేశ్వరరావు, టీవీ సుబ్బారావు, పి.పద్మనాభయ్య, పి.హరిబాబు, టి.సీతారామయ్య, ఎన్.హరినాథ్‌బాబు, సాంబశివరావు, శరభారావు తదితరులు పాల్గొన్నారు.

## వద్దిమడుగులో పొగాకు బ్యారన్ దగ్ధం

### - రూ.5 లక్షలు ఆస్తినష్టం





కొనకనమిట్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
మండలంలోని వద్దిమడుగులో అంకిరెడ్డి చంచమ్మకు చెందిన పొగాకు బ్యార్నిలో ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగి సుమారు 5 లక్షల వరకు నష్టం వాటిల్లింది. ఈబ్యార్నిని ఏరువ తిరుపతయ్య లీజుకు తీసుకుని పొగాకు క్యూరింగ్ చేసుకుంటున్నారు. ఆదివారం ఉదయం పొగాకు క్యూరింగ్ జరుగుతున్న సమయం లో మొద్దు గొట్టంపై కర్ర జారి పడటంతో ఈ అగ్ని ప్రమాదం జరిగింది. అకస్మాత్తుగా మంగలు వ్యాపించాయి. చుట్టు పక్కల ఉన్న ప్రజలు హుటాహుటీన చేరుకుని మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన ఫలితం దక్కకపోవడంతో మార్కాపురం యంత్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక యంత్ర సిబ్బంది వచ్చి మంటలని అదుపులోకి తీసుకువచ్చారు. ఎప్పటికి పూర్తిగా పొగాకు కర్రలు, టయర్లు, గొట్టాలు కాలిపోయాయని లీజుకు తీసుకున్న ఎరువ తిరుపతయ్య, ఇరువురు రైతులు వాపోయారు. సుమారు ఐదు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని పొగాకు బోర్డు అధికారులు ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో నీటి బోరు చోరీ



గిద్దలూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
గిద్దలూరు మండలంలోని అంకాలమ్మ పల్లి ఎస్సీ పాలెంలోని ఎలిమెంటరీ ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని నీటి బోరును గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం అటువైపు వెళ్ళిన కొంతమంది వ్యక్తులు నీటిబోరు చోరీకి గురైనట్లుగా గుర్తించారు. ఇటీవలనే పాఠశాలకు వేసవి సెలవులు ఇవ్వడంతో దొంగలు తమ చేతికి పనిచెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన నీటిబోరును చోరీ చేసిన దొంగలను పట్టుకుని కఠినంగా శిక్షించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బైక్ ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు





మద్దిపాడు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
బస్సు దిగి నడిసి వెళ్తున్న వ్యక్తిని బైక్ ఢీకొనడంతో ఇరువురికి తీవ్ర గాయాలు అయిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేదరమెట్ల నుంచి ఒంగోలు వెళ్తున్న ఆర్టీసీ నుంచి దిగిన జార్ఖండ్‌కు చెందిన సాదు తివారి అనే వ్యక్తి తాను పని చేస్తున్న గుళ్ళపల్లి గ్రోత్ సెంటర్ సమీపంలోని వెంకట బాలాజీ గ్రానైట్ ఎక్స్‌ఫోర్ట్ కంపెనీ జాతీయ రహదారిపై నడుస్తూ కంపెనీలోకి వెళ్తున్నాడు. ఈ క్రమంలో గుళ్ళపల్లి గ్రామానికి చెందిన సాదినేని ఆంజనేయులు గుళ్ళపల్లి గ్రోత్ సెంటర్‌లో తన విధులను నిర్వహించుకొని గుళ్ళపల్లి వెళ్లే క్రమంలో ఘటన స్థలం వద్ద నడుస్తూ వెళ్తున్న వ్యక్తిని వెనుకవైపు నుంచి బలంగా బైక్‌తో ఢీకొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో సాధినేని ఆంజనేయులకు తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇతను గ్రోత్ సెంటర్లో వైద్యం చేయించుకుని ఇంటికి వెళ్లినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడినటువంటి సాదు తివారిని 108 వాహనం ద్వారా వైద్య నిమిత్తం రిమ్స్ తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై బి.శివరామయ్య తెలిపారు.

## జార్జ్ ఫార్మసీ కళాశాలలో ఓమెగా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ విజయవంతం





మార్కాపురం రూరల్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
జార్జ్ ఫార్మసీ కళాశాలలో ప్రముఖ సంస్థ ఓమెగా హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధి దృష్ట్యా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. విద్యార్థుల ఎంపిక కోసం లిఖిత పరీక్షలు మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాన్ని ఓమెగా హెల్త్‌కేర్ సంస్థ హెచ్‌ఆర్ మనోజ్ కుమార్ సజావుగా నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 40మంది విద్యార్థులు ఎంపిక య్యారు. ఎంపికైన విద్యార్థుల కు సంస్థ ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు శ్రేష్టమైన ఉపాధి అవకాశాలు అందించడమే మా కళాశాల ప్రధాన లక్ష్యంగా ఉందన్నారు. ప్రఖ్యాత సంస్థలు ఇలాంటి క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహించడం గర్వకారణమని అన్నారు. ప్రధాన అతిధులందరూ ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తు ప్రగతికి శుభాకాంక్షలు తెలిపారు. జార్జ్ ఫార్మసీ కళాశాల భవిష్యత్తులో మరిన్ని సంస్థల ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించి విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఏ సతీష్, ప్రిన్సిపాల్ డా. వై జయరావు, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోడపాడులో ఇరువర్గాల మధ్య ఘర్షణ




మార్కాపురం రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త
మార్కాపురం మండలంలోని బోడపాడు గ్రామంలో ఆదివారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. గాయపడిన వారిని స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక స్థానికుల సమాచారం మేరకు రాజకీయ నేపథ్యంలో వైసిపి, టిడిపి నాయకుల మధ్య గొడవ జరిగినట్లు తెలుస్తుంది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గజ్జ పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా



గిద్దలూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
గిద్దలూరు మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన గజ్జ పుల్లయ్య ఇటీవల కాలంలో మరణించగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైఎస్సార్సీపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు ఆదివారం తిమ్మాపురం గ్రామంలోని గజ్జ పుల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుల్లయ మృతికిగల వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కోటా రమేష్ తదితరులు ఉన్నారు.

## హిందు జనసంఘ్ ఆధ్వర్యంలో అర్చక, పురోహిత, వేద పండితుల సమావేశము




ఒంగోలు కల్చరల్,ఏప్రిల్ 27, ప్రభాతవార్త
ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర వున్నబ్రహ్మణ సేవసమితిశుభప్రదం కమ్యూనిటీ భవనంలో ఆదివారం హిందు జనసంఘ్ ఆధ్వర్యంలో అర్చక, పురోహిత, వేద పండితుల సమావేశము నిర్వహించారు.ఈ సమావేశంలో హిందూ జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనరసింహామూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూభారతదేశంలో సనాతన ధర్మం పరిరక్షణ ఎప్పుడు మంచి ఉన్నతమైన స్థితిలో నిలవాలని పరిరక్షణకు అందరూ కంకణ బద్ధులుగా నిలబడాలని భారతదేశంలోని ప్రజలు అందరూ కూడా సర్వేజనా సుఖినోభవంతు లోకా సమస్త సుఖినోభవంతు గా ఉండాలని కోరుకుంటారని తెలిపారు. ఒంగోలు నగర ప్రముఖ వేద పురోహితులు వ్యామజాల ప్రసన్న కుమార్ మాట్లాడుతూ సనాతన ధర్మం గురించి రాబోయే రోజులలో హిందూజనసంఘ్ ఆధ్వర్యంలో మరిన్ని సమావేశాలు నిర్వహిస్తానని వ్యవస్థాపక అధ్యక్షులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హిందు జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు లక్ష్మీనరసింహమూర్తి,వ్యామజాల ప్రసన్నకుమార్,అర్చకులు పురోహితులు పాల్గోన్నారు.

## మైమరపించిన వీణా వాదనం భక్తులను తన్మయులను చేసిన మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందం





ఒంగోలు కల్చరల్,ఏప్రిల్ 27, ప్రభాతవార్త
ఒంగోలు కొండమీద శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఒంగోలుకు చెందిన లలితా గాయత్రి సంగీత నిలయం కళాకారులు మద్దులూరి లక్ష్మీ వసుంధర బృందం తమ వీణా వాదనం సంగీత ప్రదర్శనతో భక్తులను కళాభిమానులను తన్మయులను చేయడంతో పాటు మైమరపింప చేసారు. ముద్దుగారే యశోద , చక్కటి తల్లికి చాంగు భళా, అదివో అల్లదివో వంటి తాళ్లపాక అన్నమాచార్యులు విరచిత సంకీర్తనలతో పాటు పాహి రామా ప్రభో వంటి పలు భక్తిరస సంకీర్తనలను వీణలపై సుతారంగా పలికించి వీణావాదనంలో తమ ప్రజ్ఞను రుజువుచేసి కళాభిమానుల అభినందనలను అందుకున్నారు. చక్కటి వీణా వాదనం సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులను పలువురు అభినందించారు. వీణా వాదనం సంగీత కళాకారులు మద్దులూరి లక్ష్మీ వసుంధర, ఎన్ జీ ప్రవల్లిక, ఎం మానసి లనుశ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీరాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ అభినందించడంతో పాటు ఘనంగా సత్కరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు సంగీతాభిమానులు హాజరయ్యారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అంద చేసారు.


## బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరం

ఒంగోలు - ప్రభాతవార్త
మే నెల ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ శిబిరంమే నెల ఒకటవ తేదీ నుండి 31 వ తేదీ వరకు బాల బాలికలకు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ లో వేసవి శిక్షణ క్యాంపు నిర్వహిస్తున్నట్లు లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ అద్దంకి మురళి కృష్ణ ఒక ప్రకటన లో తెలియ చేసారు.మే 1వ తేదీ నుండి ప్రారంభం కానున్న బ్యాడ్మింటన్ వేసవి శిక్షణ క్యాంపు లో బ్యాడ్మింటన్ క్రీడకు శిక్షణ శిబిరం ఏర్పాటు చేసినట్లు మురళి కృష్ణ తెలిపారు. ఉదయం 6 గంటల నుండి 7.30 వరకు, 9 నుండి 10.30 వరకు సాయంత్రం 5.30 నుండి 7.30 వరకు కోచ్ ల పర్యవేక్షణ లో చిన్నారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల ఔత్సహిక బాల బాలికలు తమ పేర్లను ఫోన్ నెంబర్స్ 93982 60109 !! 8328298418 ని సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకో వాలని అద్దంకి మురళి కృష్ణ కోరారు.

## చిరువ్యాపారస్తులతో కుచించిపోయిన జెండాచెట్లు రోడ్డు.. ట్రాఫిక్‌కు తప్పని తిప్పలు

### - దుర్వాసనతో విద్యార్థుల విద్యాభ్యాసానికి అంతరాయం

### - రోగులకు తప్పని దుర్వాసన - రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న చిరువ్యాపారస్తులు



కొండపి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త
కొండపిలోని ప్రభుత్వ వైద్యశాల నుంచి జెండా చెట్టు సెంటర్ వరకు ఉన్న ఆర్ అండ్‌బి రోడ్డు చిరు వ్యాపారస్తులతో కుచించుకుపోయి ట్రాఫిక్‌కు తీవ్రఅంతరాయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులతో పాటు ఆసుపత్రి నుంచి ప్రభుత్వ హైస్కూల్ ప్రధాన ద్వారం వరకు ఉన్న ప్రహరి ఆనుకొని బంకులు పందెర్లతో అతిక్రమించడంతో రోడ్డు వైశాల్యం తగ్గిపోయింది. దాని వలన ప్రయాణీకులకు వాహనాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతంలో ప్రస్తుత మంత్రి డోలాశ్రీబాల వీరాంజనేయ స్వామి ట్రాఫిక్ సమస్యను గుర్తించి పాఠశాల ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న అక్రమ బంకులను తొలగించి రోడ్డు మధ్యలో డివైడర్‌ను ఏర్పాటు చేసి ఇరువైపులా వచ్చే విధంగా రోడ్డను విభజింపజేయించేవారు. దాని వలన ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోయింది. ఇటీవల చిరు వ్యాపారస్తుల పేరుతో కొందరు పంచాయితీ కార్యదర్శిని లోబరచుకొని షాపుకు కొంత డబ్బును చెల్లించి తిరిగి కూరగాయల దుకాణాలు, పండ్ల వ్యాపారాలు, పలు రకాల వ్యాపారాలు చేసి రోడ్డుమీదుగా చొచ్చుకొని వచ్చారు. ఇదే అదునుగా చేపల వ్యాపారస్తులు ప్రహరీ ప్రక్కన అమ్మకాలు చదువుతండడంతో కొనుగోలుదారులతో నిరంతరం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. అదేవిధంగా చేపలు కొనుగోలు చేసిన వారికి అక్కడే చేపలు శుభ్రపరచి ఇవ్వడం వలన తీవ్ర దుర్గంధం వెదజల్లుతుంది.దీని వలన పక్కనే పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముక్కుపుటాలు అదిరే దుర్వాసనతో విద్యాభ్యాసం కొనసాగించడం కష్టంగానే ఉన్నట్లు ఉపాధ్యాయులు అనుకుంటున్నారు. అదేవిధంగా ఆసుపత్రికి వెళ్తే వ్యాధి తగ్గిపోతుందని ఆశించిన రోగులకు ప్రహరీ గోడ ప్రక్కన నుంచి వచ్చే దుర్వాసన వ్యాదిని మరింత ఎక్కువ చేస్తుందని రోగులే బహిరంగంగా అంటున్నారు.ఈ కొనుగోలుదారులతో నిత్యం ట్రాఫిక్ అంతరాయం జరుగుతున్నా పటించుకునేవారు లేరు అని ప్రజలనుంచి విమర్శలు వినిపిస్తున్నాయి. రోడ్డుపై ఇంత ఇబ్బందులు,ఆటంకాలు జరుగుతున్నా అధికారులకు తెలియదా అంటే తెలుసుననే చెప్పవచ్చు. మరి అధికారులు ఎందుకు ఊరుకున్నారో ప్రహరీ గోడ ప్రక్కన వ్యాపారాలు ఏర్పాటు చేసిన వారికి అధికారులకు లాలూచి ఏంటో వారికే తెలియాలని ప్రజలు బహిరంగంగానే విమర్శించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యను తొలగించడంతోపాటు పాఠశాలకు, ప్రభుత్వ వైద్యశాలకు ఈ దుర్వాసన ఇబ్బందుల నుండి తొలగించాలని విద్యార్థులతల్లిదండ్రులు, ఆసుపత్రికి వచ్చే రోగులు,వాహనదారులు కోరుతున్నారు.

# సాయి చంద్రిక మొబైల్ షోరూం లక్కీ డ్రా

## - పాల్గొన్న దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి





**దర్శి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

దర్శి అద్దంకి రోడ్డులోని సాయి చంద్రిక మొబైల్ షోరూం వారు నిర్వహించిన లక్కీ డ్రా ఆదివారం కురిచేడు రోడ్డులోని పీటీఎస్ కళ్యాణ మండపం నందు జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దర్శి ఎమ్మెల్యే వైసీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మలు పాల్గొని నాల్గవ యూనికాన్ బైక్ లక్కీడ్రాలో పాల్గొని విజేతలకి బహుమతులని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి చంద్రిక మొబైల్ షోరూం అధినేత చిన్ని, వైసీపీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షుడు ముత్తినీడి సాంబశివరావు, మాజీ సర్పంచ్ గొంది అప్పిరెడ్డి, వైసీపీ నాయకులు రహంతుల్లా, పొనుగంటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు



**దర్శి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జున స్వామిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన సతీమణి శిద్దా లక్ష్మీపద్మావతిలు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాలు అందించి శిద్దా రాఘవరావుకి ఆశీర్వాదాలు అందజేశారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

## - గ్రంథపాలకురాలు విజయకుమారి



**దర్శి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

ఈనెల 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు దర్శిలోని గ్రంథాలయంలో వేసవి శిక్షనా తరగతులు నిర్వహించనున్నట్లు గ్రంథపాలకురాలు విజయకుమారి తెలిపారు. ఈ తరగతులకు ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు శిక్షణ నిర్వహించబడును.ఇందులో కథలుచెప్పుట, కథలుచెప్పించుట, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, క్యారమ్స్, చెస్, డాన్సులు, ఆటలు, పాటలు, ఇతర అంశాలు నేర్పించబను. పై అంశాలలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు స్వచ్ఛందంగా ఆసక్తి ఉన్న ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలు అందించగలరని గ్రంథపాలకురాలు విజయకుమారి అభ్యర్ధించారు. ఈ క్యాంపు జరిగిన అనంతరం పిల్లలకు ఎవరైనా దాతలు ముందుకు వచ్చి స్నాక్స్, మజ్జిగ శీతల పానియాలు అందించవచ్చును. ఈ అవకాశం సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రోత్సహించి పంపవలసిందిగా తెలిపారు.

# పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి

## - టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్





**దర్శి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

పార్టీ బలోపేతం కోసమే బూత్ కమిటీలను నియమిస్తున్నామని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నూతన కమిటీలు ఏర్పాట్లలో భాగంగా దర్శి వార్డు కమిటీలు నియమించడం జరిగింది. ఆదివారం కొన్ని వార్డు సభ్యులు అధ్యక్షులుగా డాక్టర్ టీడీపీ నాయకులు కడియాల లలిత్‌సాగర్ అభినందించడం జరిగింది.వార్డు అధ్యక్షులు సందుజనార్ధన్, సందు కొండలు, జీసీ అనిల్, కుటాల శ్రీను, నీలిశెట్టి నారాయణ,పాశంశ్రీను, నారపుశెట్టి శ్రీనివాసులు,కోరి లక్ష్మీనారాయణ, పటాన్ సుభాన్,చిరుకోటి నరేష్,ఆవుల రమణారెడ్డి, నేలకుర్తి మాల్యాద్రి, పుప్పాల సురేష్, సారెడ్డి శ్రీనివాసరెడ్డి,దొంతశ్రీను, జెమినీనాగేశ్వరరావులను నియమించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ ఛైర్మన్ దారంనాగవేణి సుబ్బారావు, టౌన్‌పార్టీ అధ్యక్షుడు యాదగిరివాసు, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు సందు వెంకటరామయ్య, మాజీ ఏఎంసీ ఛైర్మన్ కర్ణ శ్రీనివాసరావు, కౌన్సిలర్ ఇత్తడిదినకర్, టీడీపీనాయకులు జూపల్లి కోటేశ్వరరావు, తిరుమల వెంకీ, బిల్లా తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీప్రియను ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే ముత్తుముల



**గిద్దలూరు, ఏప్రిల్ 27,ప్రభాతవార్త**

రాచర్ల మండలంలోని జడ్‌పిహైస్కూల్ ఆకవీడులో చదువుకున్న విద్యార్ధిని బచ్చిగారి లక్ష్మీప్రియ 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో విశిష్ట ర్యాంకును సంపాదించింది. ఈ అసాధారణ విజయాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి విద్యార్థిని లక్ష్మీప్రియను ఆదివారం ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీప్రియ వంటి మేధావులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత స్థాయిలో విద్యను అభ్యసిస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్వకారణం అని, లక్ష్మీప్రియ ప్రతిభకు అనుగుణంగా ఐఐటిలో సీటు లభించే అవకాశం ఉందని, అక్కడ కూడా మరింత కృషిచేసి తన ప్రతిభతో గర్వకారణంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకవీడు జడ్‌పిహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సుధాకర్ రావు, విద్యార్థినీ తండ్రి శేఖర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతర విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ

## - దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ



**త్రిపురాంతకం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ కార్యాలయ పరిధిలోని త్రిపురాంతకం పోలీస్ స్టేషన్‌లోని రికార్డులను దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులు డిఎస్‌పి లక్ష్మీనారాయణతో మీ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పనితీరు ఎలా ఉన్నది, వచ్చిన సందర్భం ఏమిటి అని ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్ రికార్డులను ప్రతి సంవత్సరం వార్షిక తనిఖీ నిమిత్తం వచ్చానని ఆయన తెలిపారు. గతంలో ఈ స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాల తీరును చూసి చాలా బాగున్నదని, నమోదు చేసిన రికార్డులను భద్రపరచి ఆయా కేసుల పూర్వాపరాలను తనిఖీ చేశానని ఆయన అన్నారు. రికార్డులన్నీ చట్టపరంగా నమోదు చేసి చక్కగా భద్రపరిచారని ఈ రికార్డులను బట్టి ఎప్పుడు వచ్చినా కేసు పూర్వాపరాలనుబట్టి ఉన్నత స్థాయి అధికారులకు ఏవిషయం అడిగినా తెలియజేసేందుకు వీలు కలుగుతుందని ఆయన అన్నారు. త్రిపురాంతకం పోలీస్ స్టేషన్ రికార్డులు నమోదు చేయడంలో భద్రపరచడములో మేటిగా ఉన్నదని డిఎస్‌పి లక్ష్మీనారాయణ అన్నారు. త్రిపురాతకం పోలీస్ స్టేషన్ పనితీరును పర్యవేక్షిస్తున్న ఉన్నత స్థాయి అధికారులైన సిఐ, ఎస్సైలు శాఖపరంగా పనిచేస్తున్నారని ఈ విషయంలో రికార్డులు తనిఖీ చేసినప్పుడు తమకే తెలియాలని విలేకరుల సమాధానం ఈ రికార్డులు ప్రతి ఏడాది ఈ విధ:గా భద్రం చేసి ఏదైనా అవసరమైతే కేసు పూర్వాపరాలను తెలుసుకునేందుకు ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేసేందుకు సులువుగా ఉంటుందని ఆయన ఈ ప్రాంత సమస్యలపై స్థానిక పోలీసులు, అధికారులు ఎప్పటికప్పుడు అధికారుల ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం వీలైనంతవరకు కేసుల విచారణలో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి ఇక్కడ అధికారులు మంచిగానే పనిచేస్తున్నారని, లక్ష్మీనారాయణ రికార్డుల తనిఖీలు నిర్వహిస్తున్నప్పుడు త్రిపురాంతకం పోలీస్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జి అస్సాను, ఎస్సై శివబసవరాజులు, ఏఎస్సైలు సయ్యద్ సంజయ్, భాస్కర్ రెడ్డిలు కూడా డిఎస్‌పి లక్ష్మీనారాయణ వెంట ఉన్నారు.

# మహిళలకు ఉచిత బ్యూటీషన్ శిక్షణ



**కనిగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

కనిగిరిలోని ఐడియల్ కంప్యూటర్స్ లోని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ఉన్న వనిత ట్రైనింగ్ సెంటర్ ద్వారా మహిళలకు ఉచిత బ్యూటీషన్, వ్యాపార నిర్వహణ శిక్షణ అందించ నున్నట్లు ట్రైనింగ్ సెంటర్ డైరక్టర్ డి.సుమ ఆదివారం తెలిపారు. 18 నుండి 58 సంవత్సరాల మధ్య వయసు కలిగిన మహిళలు ఈ శిక్షణకు అర్హులు అని చెప్పారు. శిక్షణ కార్యక్రమం 30 రోజుల పాటు కొనసాగుతుందని, శిక్షణ పూర్తైన అనంతరం గవర్నమెంట్ రికగ్నైజ్డ్ సర్టిఫికేట్ అందజేయనున్నట్లు చెప్పారు. ఈ సర్టిఫికేట్ ఆధారంగా బ్యాంకు రుణాలు పొందడం కూడా వీలవుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళలు పూర్తి వివరాల కోసం 9441126340 నంబర్ ను సంప్రదించగలరని ఆమె సూచించారు.

# కేజీబీవీ నిర్మాణాలను పరిశీలించిన టీడీపీ నాయకులు



**కనిగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

కనిగిరి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరువతో మంజూరైన జూనియర్ కళాశాల నూతన గదుల నిర్మాణ పనులను ఆదివారం కొత్తూరు టీడీపీ నాయకులు పరిశీలించారు. రూ.1.50 కోట్ల వ్యయంతో ఈ గదులు నిర్మించబడుతున్నాయి. ఈ కార్యక్రమం లో తమ్మినేని సురేంద్రరెడ్డి, అచ్చాల రవి, ఉండేల శ్రీను, శ్రీకాంత్, పిల్లికిరణ్, రవి కుమార్ తదితరులు పరిశీలించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బాలికలకు నూతన వసతులతో పాటు మెరుగైన విద్య సౌకర్యాలు అందుతున్నాయని, దీంతో బాలికలు విద్యా రంగంలో అభివృద్ధి చెందటానికి ఓ మంచి అవకాశం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గం అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నందున ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు.

# కనిగిరి శాఖా గ్రంధాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం



**కనిగిరి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

కనిగిరి శాఖా గ్రంధాలయంలో రేపటి నుండి ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం కానుంది. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేదీ వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహించబడనున్నాయని గ్రంధపాలకుడు షేక్ అహ్మద్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఉచిత శిక్షణ అందించనున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యూజిక్, డ్యాన్స్, క్యారమ్స్ వంటి అంశాల్లో విద్యాభ్యాసం కల్పించనున్నారు. ఈ శిబిరానికి స్వచ్ఛందంగా శిక్షణ అందించదలచిన ఫ్యాకల్టీలు ముందుకు వచ్చి తమ సేవలను అందించాలని గ్రంధపాలకుడు కోరారు. అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమ పిల్లలను ప్రోత్సహించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆపద సమయంలో ఆదుకుంటున్న పామూరు మానవత సంస్థ






**పామూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

ఆపద సమయంలో ఉన్న వారి ఒక కన్నీటి బొట్టునైన ఆపగలిగితే అది మనం చేసే సహాయంగా భావించాలని మానవత సంస్థ సభ్యులు తెలిపారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మానవత సంస్థ అనతికాలంలోనే వేలాది మందికి ఉపయోగపడి పామూరు సంస్థ జిల్లా, రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుంది. పూర్తి కాలం సంస్థ సేవకే అంకితమైన కొందరు దాతల ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం, ఆపదలో ఉన్న వారికి సహాయ సహకారాలు అందించడం తరచు చేస్తుంది. అందులో భాగంగా పామూరుకు చెందిన షేక్ బేగం అనారోగ్యంతో బాధపడుతుందని తెలుసుకుని రూ.7500ల నగదును అందజేయడం జరిగింది. అదే విధంగా ఈనెలలో గోపాలపురం వద్ద బైక్ యాక్సిడెంట్ అయి ఇరువురు గాయాలై చికిత్స పొందుతున్న శ్రీరామ్ మణివర్ధన్, శ్రీరామ్ మనోమర్‌కు రూ.10వేలు నగదును వైద్య ఖర్చులు నిమిత్తం అందించారు. అదే విధంగా గోపాలపురంలో డయాలసిస్ పేషెంట్ అయిన పందిటి మాలకొండయ్యకు సంస్థ తరుపున రూ.5వేలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. అదే విధంగా సీఎస్‌పురం, పీసీపల్లి, కనిగిరి మండలంలోని కొన్ని గ్రామాలు, వరికుంటపాడు, ఉదయగిరి మండలాలకు చెందిన అనేక మంది పేదలు మృతి చెందిందే ఉచితంగా ఫ్రీజర్ బాక్సులు అందించడంతో పాటు ఖర్చు కూబా భరిస్తుంది. అనాధలు, పేదవారి శవాలను స్మశాన వాటికకకు తీసుకెళ్లేందుకు వాహనాన్ని అందుబాటులో ఉంచారు. ఆదివారం నాడు అనారోగ్యానికి గురై ఆదుకున్న వారిలో సంస్థ అధ్యక్షులు మెడబలిమి ముసలయ్య, ముఖ్య అతిధి ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పీఎండీ రెహమాన్, సంస్థ ప్రధాన కార్యదర్శి బాబురావు, ఆర్థిక కార్యదర్శి తోట రమేష్, కన్వీనర్ వెండిదండి వెంకటేశ్వరరెడ్డి, కాకు నాగేశ్వరరావు, పి.తిరుపతిరెడ్డి, ఎం.తిరుపతిరెడ్డి, మితికెల నారాయణయాదవ్, బీఎస్ రంగారెడ్డి, చేగు కృష్ణయ్య, పి.సత్యనారాయణ, వై.వెంకట సుబ్బయ్య, కే.రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇరువులకు ఆహ్వానపత్రికను అందజేసిన కోటపాటి



**పామూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

పెద్దలు, తనకు విద్యాబుద్దులు నేర్పి గురువులు ఇరుగుల నారాయణరెడ్డికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు తమ కుమార్తె వివాహ ఆహ్వాన పత్రికను ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమాదేవి భర్త టీడీపీ పార్టీ నాయకులు యారవ శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, కోటపాటి నరసింహా రావు, నాగేశ్వరరావు, అశ్వినికుమార్ పాల్గొన్నారు.

# డివైడర్‌ను ఢీకొని వాహన చోదకుడికి తీవ్ర గాయాలు



**పామూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

పామూరు మండలంలోని భూమిరెడ్డిపల్లి గ్రామ సమీపాన నేషనల్ హైవే 565 వద్ద ద్విచక్ర వాహనదారుడు డివైడర్‌ను ఢీకొని తలకు తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. భూమిరెడ్డిపల్లికి గంధం రఫైల్ అనే వ్యక్తి మేకలు కాసే వ్యక్తికి భోజనం తీసుకుని వెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. తీవ్ర గాయాలు అయిన అతన్ని స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములకు వివాహ పత్రికను అందజేసిన కోటపాటి



**పామూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త**

గిద్దలూరు ఎమ్మెల్యే మత్తుముల అశోక్‌రెడ్డికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్‌రావు తమ కుమార్తె ఆహ్వాన పత్రికను శనివారం కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ రమా శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు గల్లా చెన్నయ్య, కోటపాటి నరసింహా రావు, నాగేశ్వరరావు, అశ్విని కుమార్, రామిరెడ్డి పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

## - ఎస్సై కిషోర్‌బాబు



**పామూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై కిషోర్‌బాబు హెచ్చరించారు. ఆదివారం నాడు నేషనల్ హైవే, మమ్మిడాడీ సెంటర్, కనిగిరి రోడ్డులో సిబ్బందితో నిశితంగా తనిఖీలు నిర్వహించారు. అనుమానితులకు టెస్టింగ్‌లు నిర్వహించి భారీ స్థాయిలో ఫైనల్ విధించారు. మద్యం మహమ్మారి వల్ల పలు కుటుంబాలు వీధిన పడుతున్నాయని, అలా జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పౌరులుగా మీపై ఉందని అన్నారు. మద్యం సేవించే అలవాటు ఉన్న వారు తమ ఇళ్లల్లోనే ఒప్పందం చేసుకుని సేవించి భార్య బిడ్డల క్షేమం కోరాలని సూచించారు. హెల్మెట్ లేని వారు భారీ స్థాయిలో రుసుం చెల్లించాల్సి వస్తుందన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే ఫైన్ విధించడం జరుగుతుందన్నారు.

# ఆకుపాటి పొంగళ్ళు వేడుకలో పాల్గొన్న ప్రముఖులు

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు, అభిమానులు





**పామూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

వల్లూరమ్మ దేవస్థానంలో పొంగళ్ళ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీటీసీలు సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ తదుపరి పలువురు నాయకులు ఆకుపాటి వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్, సీఐడీ డీఎస్‌పీ ధనుంజయుడు, ఒంగోలు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మంత్రి శీనన్న, ఒంగోలు మాజీ ఏఎంసీ ఛైర్మన్ ఘన శ్యామ్, ఫైర్ బ్రాండ్ గొర్రెపాటి శీనన్న ,అక్షోభ్య, దవలపర్స్ బాలిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూటి నాగరాజు, ఒంగోలు జనసేన పార్టీ కార్పొరేటర్ నగర అధ్యక్షులు మలగా రమేష్, రాష్ట్ర కాట్వా నాయకులు కనిగిరి పాయింట్ ఆఫ్ కాంట్రాక్ట్ నియోజకవర్గ జనసేన నియోజకవర్గ జనసేన నాయకులు వరికూటి నాగరాజు, దేవస్థాన ఈవో రమేష్, సూర్య బ్యూరో గొట్టిపాటి నాగేశ్వరరావు, ఆమంచి రాజేంద్ర, చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకటరావు, సీని నాయకులు పాల్గొన్నారు .

# ప్రైవేటు పాఠశాల్లో ఫ్రి సీట్ల కోసం దరఖాస్తులు చేసుకోండి

## - మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు



**యర్రగొండపాలెం,ఏప్రిల్27,ప్రభాతవార్త**

విద్యాహక్కు చట్టంలోని సెక్షన్12(1)సి ఆధారంగా ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి లో 25శాతం ఫ్రీ సీట్ల కోసం ధరఖాస్తులు ఈ నెల 28నుండి తీసుకోవడం జరుగుతుందని మండల విద్యాశాఖది పి.ఆంజనేయులు తెలిపారు.ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్‌ఆన్ ఎయిడెడ్ పాఠశాలలో 1వ తరగతిలో ప్రవేశాలలోత 25శాతం విద్యార్థులు చేరేఅవకాశం వుంటుందనీ,అర్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.15-5-2025వ తేది లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు.ఈ సెక్షన్ ప్రకారం ప్రతికూల (ఎస్‌సి,ఎస్‌టి) వర్గాల పిల్లలు,ఆర్థికంగా వెనుకబడినవారు,ఇతర వెనుకబడిన వర్గాల వారు వార్షికాదాయం గ్రామీణంలో రూ.1.20లక్షలు, పట్టణాలల్లో 1.44లక్షలలోపు ఆదాయం వున్నవారు అర్హులనీ,ధృవీకరణ కు ఆధార్,రేషన్‌కార్డు,లేదా డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి జతచేయాల్సివుందనీ ఆయన తెలిపారు.మండంలోని ఉపాధ్యాయులు పిల్లలతల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన పెంపొందించాలనీ ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఆర్.యంటీలు,కోటేశ్వరరావు,మూర్తి, దుర్గారావు,ఎల్లయ్య,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు

## - గ్రంధపాలకుడు శ్రీధర్ రెడ్డి







**రాచర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన రాచర్ల గ్రంధాలయంలో ఈనెల 28వ తేదీ ( అనగా నేడు సోమవారం) నుండి మే నెల 6వ తేదీ వరకు ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని స్థానిక గ్రంధపాలకుడు కె శ్రీధర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు (దాదాపు 15సంవత్సరాలలోపు విద్యార్థులు) చదువుకునే విద్యార్థులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. శిక్షణా తరగతుల్లో తెలుగు కథలు చదివించడం, రాయించడం, స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, పెయింటింగ్, పేపర్ క్రాఫ్ట్, మ్యూజిక్ డ్యాన్స్, క్యారమ్స్ తదితర అంశాలపై ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలపై ఉచితంగా శిక్షణ ఇచ్చుటకు ఆసక్తి కలిగిన ఫ్యాకల్టీలు తమ సేవలు అందించాలని ఆయన వారిని కోరారు. ఈ వేసవి శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారిని ప్రోత్సహించాలని ఆయన కోరారు. శిక్షణా తరగతుల విజయవంతానికి మేధావులు, విద్యావంతులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# యువతకు క్రికెట్ కిట్స్ అందించిన మండల జనసేన అధ్యక్షులు



**త్రిపురాంతకం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త**

మండలంలోని వెంగాయపాలెం గ్రామంలో వేసవి సెలవుల సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు ఆవుల మల్లిఖార్జున యువతకు క్రికెట్ కిట్లు అందించారు.ఈ సందర్భంగా మల్లిఖార్జున మాట్లాడుతూ యువతకు చదువుతోపాటు ఆటల్లో రాణించడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తద్వారా దేశానికి, పుట్టిన గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు, ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కటిక శ్రీనివాసులు, ఇసాక్, మహేష్, అజయ్, పాత అన్నసముద్ర జనసేన నాయకులు పసుపులేటి చిన్న, కృష్ణ, ధర్మవరపు నాసరయ్య, వెంగాయపాలెం జనసేనా నాయకులు రాయ,కొండలు, రావెళ్ళ శివయ్య,రావెళ్ళ చిన్నశివయ్య, నాగేశ్వర రావు, రాయల్ అంజి, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జర్మనీలో చదువుతున్న కంచిపల్లె గ్రామస్తురాలు అనారోగ్యంతో మృతి



**గిద్దలూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**

మండలంలోని కంచిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా కుమార్తె రెహానా భేగం ఉన్నత చదువులకోసం జర్మనీ వెళ్ళి అక్కడ హాల్ పట్టణంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయడం జరిగింది. గత సంవత్సర కాలం నుండి బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడిన పరిస్థితి విషమించడంతో గత సోమవారం తుది శ్వాస విడిచారు. నేడు 28వ తేదీ సోమవారం కంచిపల్లె గ్రామంలో రెహానా భేగం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు. గ్రామానికి సేవలందించాలన్నా గొప్ప సంకల్పంతో ఉన్నత చదువులకోసం విదేశాలకు వెళ్ళి ఈ విధంగా మరణించడం గ్రామస్తులందరినీ శోకసంద్రంలో ముంచివేసింది.





# మీపొలాలన్నీ ఖాళీచేయండి: పంజాబ్‌రైతులకు బిఎస్ఎఫ్ ఆదేశం

**అమృత్‌సర్, ఏప్రిల్ 27:** భారత్ పాకిస్థాన్ మధ్య భీకర యుద్ధం మరో రెండు రోజుల్లోనే ప్రారంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇండియా పాక్ బోర్డ్ వెంబడి ఉన్న పంజాబ్ రైతుల పొలాలను వెంటనే కోసేయాలని బీఎస్ఎఫ్ ఆదేశాలు జారీచేసింది. 48 గంటల్లో పొలాలు ఖాళీ చేయాలని పంజాబ్ రైతులకు బీఎస్ఎఫ్ సూచనచేసింది. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ యుద్ధ సన్నాహాల్లో మునిగిపోయింది. త్రివిధ దళాలను రెడీ చేసింది. ఏ క్షణమైనా దాయాది దేశం పాకిస్థాన్ కు బుద్ధి చెప్పేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. ఇందులో భాగంగా పంజాబ్ రైతులకు బీఎస్ఎఫ్ తాజాగా నోటీసులు జారీ చేసింది. ఇండోపాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో48 గంటల్లో జీరో లైన్ వెంబడి పొలాలను క్లియర్ చేయండి అని రైతులకు బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సూచించింది. సరిహద్దు భద్రతా దళం జీరో లైన్ వెంబడి ఉన్న రైతులకు ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. వేలాది మంది పంజాబ్ రైతులు జీరో లైన్ వెంబడి సరిహద్దు ప్రాంతాలకు సమీపంలో తమ పొలాలను కలిగి ఉన్నారు. వారు పండించిన పంటలు ఇప్పుడు చాలా వరకూ చేతికందాయి. దీంతో వెంటనే పంటను కోసి ఇళ్లకు తెచ్చుకోవాలని, లేదంటే, నిలువెత్తు పంటల్లో విద్రోహులు దాక్కుని దాడి చేసే ప్రమాదముందని సదరు రైతులకు ఇచ్చిన నోటీసుల్లో బీఎస్ఎఫ్ దళం వివరణ ఇచ్చింది. ఇండియా పాకిస్తాన్ మధ్య 530 కి.మీ పొడవైన అంతర్జాతీయ సరిహద్దు ఉంది. దీని వెంబడి దాదాపు 45,000 ఎకరాల భూమిని మన రైతులు సాగు చేస్తున్నారు. అమృత్‌సర్‌లోని రౌడా వాలా ఖుర్ద్‌లోని స్థానిక గురుద్వారా కూడా బిఎస్ఎఫ్ నోటీసుకు సంబంధించి ప్రకటన చేసింది. రౌడా వాలా ఖుర్ద్ మాత్రమే కాకుండా, తరన్‌తరణ్, ఫజిల్కా, ఫిరోజ్‌పూర్ జిల్లాల్లోని గ్రామాలలో ఉన్న గురుద్వారాలు కూడా ఇలాంటి ప్రకటనలు చేశాయి. గురుద్వారా రైతులు వీలైనంత త్వరగా పంటలు కోయాలని కోరుతున్నాయి. ఎందుకంటే యాక్సెస్ గేట్లు త్వరలో మూసివేయ బడతాయని ఆయా గురుద్వారాలు సరిహద్దు ప్రాంత రైతులను అప్రమత్తం చేస్తున్నాయి. పొలాల్లో ఏపుగా పెరిగిన పంటలు సరిహద్దులోకి చొరబడటానికి ప్రయత్నించే విద్రోహుల అడుగుజాడల్ని కనిపించకుండా చేస్తాయి. జీరో లైన్ వెంబడి ఉన్న ప్రాంతాలు క్లియర్ గా ఉంటే, కీలకమైన ప్రాంతాల వెంబడి నిఘా పెంచుకునేందుకు మన భద్రతా దళాలకు వీలు చిక్కుతుంది.

## పేదరికంనుంచి 17.10 కోట్లమందికి విముక్తి

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పనలో భారత్ దూసుకెళ్తోంది. దశాబ్దకాలంగా దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిపోయింది. గత పదేళ్లలో 17.10 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడినట్టు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2011-12లో దేశ జనాభాలో 16.2 శాతం ప్రజలు దుర్భర పేదరికం (రోజుకు 2.15 డాలర్ల కంటే తక్కువ ఆదాయం)లో మగ్గిపోయారని, 2022-23 నాటికి ఆ సంఖ్య 2.3 శాతానికి తగ్గినట్టు ఓ నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం దుర్భర పేదరికంతో బాధపడుతున్నవారు పదేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లో 18.4 శాతం నుంచి 2.8 శాతానికి, పట్టణ ప్రాంతాల్లో 10.7 శాతం నుంచి 1.1 శాతానికి తగ్గారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య అంతరం 7.7 నుంచి 1.7 శాతానికి తగ్గింది. పేదలు క్రమేణా దిగువమధ్య ఆదాయ కేటగిరీలోకి మారుతున్నారు. అలాగే దిగువమధ్యఆదాయ కేటగిరిలో ఉన్నవారు మధ్య తరగతి ఆదాయ కేటగిరిలోకి వెళ్తున్నారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం 69శాతం నుంచి 32.5 శాతానికి, పట్టణాల్లో 43.5 శాతం నుంచి 17.2 శాతానికి తగ్గింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అంతరం 25 నుంచి 15శాతానికి తగ్గింది. ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో భారత్ పురోగతి సాధిస్తోందని ప్రపంచ బ్యాంక్ నివేదిక పేర్కొంది. 2021-22నుంచి యువత కంటే వేగంగా ఉపాధి పెరుగుతోందని వెల్లడించింది. ముఖ్యంగా మహిళలు, గ్రామీణుల్లో స్వయం ఉపాధి పెరుగుతోందని తెలిపింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో పట్టణ నిరుద్యోగం 6.6 శాతానికి తగ్గిందని, 2017-18 నుంచి ఇదే అతి తక్కువ అని వెల్లడించింది. ఉపాధి కోసం గ్రామీణపురుషులు పెద్ద సంఖ్యలో పట్టణాల బాట పడుతున్నారని తెలిపింది. వ్యవసాయ రంగంలో గ్రామీణ మహిళల ఉపాధి మెరుగుపడినట్టు పేర్కొంది. దేశంలో మహిళల ఉపాధిరేటు 31 శాతానికి చేరినట్టు వెల్లడించింది.



## ఢిల్లీలో ఐదువేల మంది పాకిస్థానీలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం దాడి ఘటన అనంతరం పాకిస్తాన్‌పై భారత్ కఠినంగా వ్యవహరిస్తూ వస్తున్నది. ఈ క్రమంలో పాకిస్తానీలను స్వదేశానికి పంపేందుకు ప్రయత్నాలు చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అనేక రాష్ట్రాల్లో ఆయా ప్రాంతాల్లో ఉంటున్న పాకిస్తానీ పౌరులను తిరిగి ఆ దేశానికి పంపే పనిలో పడ్డాయి. అయితే, దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 5వేల మంది పాకిస్తానీలు పౌరులు ఉన్నట్లుగా గుర్తించారు. భారత నిఘా విభాగం ఈ మేరకు జాబితాను ఢిల్లీ పోలీసులకు అందించింది. ఢిల్లీలో నివాసం ఉంటున్న 5వేల మంది పాకిస్తానీ పౌరుల జాబితాను ఐబీ ఢిల్లీ పోలీసులకు అందించి.. స్వదేశానికి వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నది. విదేశీయుల ప్రాంతీయ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఈ జాబితాను ఢిల్లీ పోలీసుల ప్రత్యేక శాఖకు అందించింది. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. జాబితాలో దీర్ఘకాలిక వీసాలు కలిగి ఉన్న, మినహాయింపు పొందిన హిందూ పాకిస్తానీ జాతీయుల పేర్లు సైతం ఉన్నారు. ఈ జాబితా ధ్రువీకరణ కోసం సంబంధిత జిల్లా అధికారులకు అందించి.. వారంతా స్వదేశానికి తిప్పి పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్య, ఈశాన్య జిల్లాల్లో పాకిస్తానీ జాతీయుల సంఖ్య ఎక్కువగా ఉన్నది. ఈ విషయంపై సమావేశం ఏర్పాటు చేశామని ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించినట్లు ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు.

పరిస్థితిని సీనియర్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లుగా తెలిపారు. ఢిల్లీలో నివసిస్తున్న ఈ పాకిస్తానీ పౌరుల గురించి సమాచారాన్ని సేకరించి, వీలైనంత త్వరగా భారతదేశం విడిచి వెళ్లేలా ఢిల్లీ పోలీస్, ఇంటెలిజెన్స్ బ్యూరో ప్రత్యేక శాఖ అధికారులు అప్పగించారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపి 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం సార్క్ వీసాలను రద్దు చేసింది. ఇప్పటికే వీసాలపై భారత్‌కు వచ్చిన వారంతా మే ఒకటో తేదీ వరకు దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.

# హోమ్‌ల్యాండ్‌సెక్రటరీ బ్యాగ్ చోరీచేసిన దుండగుడు

**వాషింగ్టన్,ఏప్రిల్ 27:** అమెరికాలో దేశ అంతర్గతభద్రతకు బాధ్యత వహించే డిపార్టుమెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్రటరీ క్రిస్టీ నియోమ్ ఖరీదైన బ్యాగ్‌ను ఒక దొంగ తస్కరించాడు. సుమారు వారంరోజులపాటు పోలీసులు జల్లెడపట్టి నిందితుడిని అరెస్టుచేసారు. ఈనెల 20న క్రిస్టినియోమ్ తన కుటుంబంతో కలిసి ఈస్టర్ పార్టీ కోసం శ్వేతసౌధానికి సమీపంలో ఉన్న ది ప్యాపిటల్ బర్గర్ రెస్టారెంట్‌కువెళ్లారు. అదే సమయంలో ఓ వ్యక్తి ముదురురంగు దుస్తులు బేస్‌బాల్‌క్యాప్ ముఖానికి సర్జికల్‌మాస్క్ పెట్టుకుని లోపలికి వచ్చాడు. ఒక్కసారి చుట్టూచూసి నియోమ్‌పక్క టేబుల్‌పై కూర్చుని బ్యాగ్‌ను అపహరించుకుపోయాడు. అది ఖరీదైన గూచి బ్రాండ్ బ్యాగ్. దాని ధర రూ.3.76 లక్షలు. అందులో



3వేల డాలర్ల నగదు అంటే 2.56 లక్షలు ఆమె పాస్‌పోర్టు, డిహెచ్ఎస్ బ్యాడ్జ్ అపార్టుమెంట్ తాళం చెవులు రహస్యపత్రాలున్నాయి. దీనితో రంగంలోకి దిగిన పోలీసులు ఆ రెస్టారెంట్‌కు చెందిన సిసికెమేరా దృశ్యాలు తనిఖీచేసారు. ఒక వ్యక్తికదలికలు గుర్తించి అరెస్టుచేసారు. నియోమ్ మాట్లాడుతూ నాబ్యాగ్‌ను కాలిపక్కనే పెట్టుకున్నానని, ఓ వ్యక్తిపక్కనే కూర్చుని కాలితో దానిని కొన్ని అడుగుల దూరం లాగి దానిపై కోట్‌వేసి తీసుకుని వెళ్లిపోయాడు. ఇలాంటి ఘటనల్లో సామాన్యప్రజలేబాధితులుగా ఉంటారనే విషయం తెలుసని ఇపుడు నేరుగా తనలాంటి వ్యక్తులను కూడా టార్గెట్‌చేసారని అన్నారు. అరెస్టు అయిన దొంగ ఈస్ట్ కోస్ట్ గ్యాంగ్ సభ్యుడని విలువైన వస్తువులు చోరీచేయడంలో దిట్ట అని అన్నారు. నియోమ్‌కు రక్షణగా నిరంతరం సాధారణ దుస్తుల్లో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఉంటారు. వారుకూడా దొంగతనం జరిగే సమయంలో అదే రెస్టారెంట్‌లో ఉన్నారు.



## ఇడి కార్యాలయంలో అగ్నిప్రమాదం

**ముంబయి, ఏప్రిల్ 27:** దక్షిణ ముంబైలో భారీ అగ్నిప్రమాదంజరిగింది. బాలార్డ్ ఎస్టేట్‌ప్రాంతంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కార్యాలయం ఖైసర్ ఎ హిందు భవనంలో ఆదివారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టంజరగలేదని అధికారులు తెలిపారు. ఈ భారీ అగ్నిప్రమాదంపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది 12 ఫైరింజన్లతో మంటల్ని ఆర్పే ప్రయత్నంచేసాయి. ఆదివారం తెల్లవారుజామున ఈడీ ఆఫీస్‌లో ప్రమాదంజరగడంపై ఉన్నతాధికారులు ఆరాతీస్తున్నారు. కారింభోయ్‌రోడ్డుపై ఉన్న గ్రాండ్ హోటల్ సమీపంలోని కైసర్ ఐ హింద్ అనేభవనంలో ఆదివారం ఉదయం 2.431 గంటలప్రాంతంలో మంటలు చెలరేగినట్లు ఫైర్‌బ్రిగేడ్‌కు సమాచారం అందింది. అగ్రిప్రమాదంపై సమాచారంఅందినవెంటనే ఫైర్‌బ్రిగేడ్ బృందాలు వెంటనే సంఘటన స్థలానికిచేరుకున్నాయి. మొదట మామూలుగా కనిపించినా ఉదయం 3.30 గంటల సమయంలో మంటలు తీవ్రంగా మారడంతో దాన్ని లెవెల్2 అగ్రిప్రమాదంగా గుర్తించారు. ఈ భవనంలోని నాలుగు ఐదు అంతస్తుల్లో అగ్నిప్రమాదంజరిగినట్లుమున్సిపల్ అధికారి ఒకరు తెలిపారు. ఘటన స్థలానికి 12 ఫైరింజన్లు, ఆరు జంబోవాటర్ ట్యాంకర్లు, ఒక ఏరియల్ వాటర్‌టవర్ టెండర్, ఒక బ్రీతింగ్ ఆపరాటస్‌వాన్, రెస్క్యూవాన్, క్విక్‌రెస్పాన్స్ వాహనం అలాగే అంబులెన్స్‌సైతం అందుబాటులో ఉంచారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాలేదని విచారణ సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# క్రిమియాను ఎప్పటికీ రష్యాలో భాగంగా గుర్తించం

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**కీవ్, ఏప్రిల్ 27:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య శాంతి ఒప్పందంలో భాగంగా, క్రిమియాపై రష్యా నియంత్రణను అమెరికా గుర్తించిందని.. ఇకపై క్రిమియా రష్యాతోనే ఉంటుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేశారు. తాజాగా ఈ విషయమై ఉక్రెయిన్ స్పందిస్తూ అమెరికా చేసిన శాంతి ప్రతిపాదనలో క్రిమియాపై రష్యా అధికారం ఉంటుందని పేర్కొనడం తమను షాక్‌కు గురిచేసిందని పేర్కొంది. క్రిమియాను తామెన్నటికీ రష్యాలో భాగంగా గుర్తించమని.. అమెరికా ప్రతిపాదనను అంగీకరించబోమని తేల్చిచెప్పింది. అమెరికా ప్రతిపాదనకు అసలు అర్థమే లేదని జెలెన్‌స్కీ పార్టీ శాసనసభ్యుడు ఒలెక్సాండర్ మెరెజ్కో అన్నారు. క్రిమియాను రష్యా చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుందని దానిని ఆ దేశానికి పూర్తిగా ఇచ్చేయడం అసాధ్యమని పేర్కొన్నారు.



దీనికి తమ దేశ రాజ్యాంగంలో మార్పులు చేయాల్సి ఉంటుందని దేశవ్యాప్తంగా ప్రజల అంగీకారం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. క్రిమియాను వదులుకోవడం అంటే తమ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి రాజకీయ ఆత్మహత్యతో సమానమని అన్నారు. దీని వల్ల ఆయన భవిష్యత్తులో ఎన్నో చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా దీనిని తమ దేశంలో రాజద్రోహంగా పరిగణిస్తారని ఉక్రెయిన్ ప్రభుత్వం ఎప్పటికీ అటువంటి చర్యలు తీసుకోదని అన్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు ఉక్రెయిన్ ప్రభుత్వం రాజకీయంగా ఎటువంటి నిర్ణయాలు తీసుకున్నప్పటికీ తాము ఈ పోరాటాన్ని ఎన్నటికీ ఆపబోమని ఉక్రెయిన్ సైనిక అధికారులు పేర్కొన్నారు. ఈ యుద్ధం వల్ల ఎందరో సైనికులు ప్రాణాలు కోల్పోయారని.. వారి త్యాగాలకు ఫలితం కచ్చితంగా తమ దేశ ప్రజలకు దక్కాలని అన్నారు. దక్షిణ ఉక్రెయిన్‌లో నల్ల సముద్రం వెంబడి ఉన్న క్రిమియా వ్యూహాత్మక ప్రాంతం 2014లో రష్యా దానిని స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇదే అంశంపై మాట్లాడిన ట్రంప్.. క్రిమియా రష్యాతోనే ఉంటుందని చెప్పారు. అయితే. ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడుతుండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన ఇది సరైన సమయం కాదన్నారు. వారానికి ఐదువేల మంది సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలని పుతిన్‌కు సూచించారు. శనివారం వాటికన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో సమావేశమైన తర్వాత ట్రంప్ రష్యా అధ్యక్షుడిపై విరుచుకుపడ్డారు. పుతిన్‌కు యుద్ధం ఆపాలన్న ఉద్దేశం ఉన్నట్లు కనిపించడం లేదన్న విషయం తనకు అర్థమవుతోందని అన్నారు.



## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో వరదలు

### ఒక్కసారిగా పోటెత్తిన జీలం నది

**ముజఫరాబాద్, ఏప్రిల్ 27:** దాయాదిదేశం పాకిస్థాన్‌కు భారత్ జీలం ఝలక్ ఇచ్చింది. ముమ్ముందు బిగ్‌సినిమా ఎలా ఉంటుందో తెలిసేవిధంగా ఒక ట్రైలర్ విడుదలచేసింది. పాకిస్థాన్ అధికారులకు ఎలాంటిస మాచారం ఇవ్వకుండా భారత్ హటాత్తుగా జీలం నదిలోకి నీటిని విడుదలచేసింది. దీనితో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ర ఆజధాని ముజఫరాబాద్‌వద్ద ఒక్కసారిగా నదిలో నీటిమట్టంపెరిగి వరదలు పోటెత్తాయి నది పొంగి పొర్లుతుండటంతో హతియన్ బాలావద్ద నీటి అత్యాయిక పరిస్థితిని ప్రకటించారు. హతియన్‌బాలాప్రాంతం ముజఫరాబాద్ నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో జీలం నది ఒడ్డున ఉంటుంది. నీటిమట్టం ప్రమాదకర స్థాయిలో ఉందని స్థానిక మసీదుల్లోని మైకులద్వారా ప్రజలకు హెచ్చరికలు జారీచేసారు. ఘరీ దుపట్టా, మజ్హాయ్ వంటి జీలం నది ఒడ్డున ఉన్నగ్రామాల్లో నివసించే ప్రజలు అకస్మాత్తుగా నీటిమట్టం పెరగడంతో భీతిల్లిపోయారు. భారత్ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లానుంచి పాక్ ఆక్రమిత కాశ్మీర్‌చకోతిప్రాంతం గుండా ప్రవహిస్తూ నీటిమట్టం ఒక్కసారిగాపెరిగింది. 20 నుంచి 30 అడుగులు ఎత్తున నీళ్లప్రవహి స్తున్నాయని, 1990వ దశకం దర్వాత ఈస్థాయిలో వరదరావడం ఇదే మొదటిసారనిస్థానికులు పేర్కొంటున్నారు. భారత్ చర్య అంతర్జాతీయ నిబంధనలను జల ఒప్పందాలను పూర్తిగా ఉల్లంఘించడమేనని పాక్ ఆరోపించింది. ఈ ఘటనపై భారత్ వైపునుంచి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం. దీని వల్ల రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలు మరింతపెరిగే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# భారత్ కోసమే 130 అణ్వాయుధాలు

### పాకిస్థాన్ మంత్రి ప్రేలాపనలు

**కరాచి, ఏప్రిల్ 27:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు మరింత దిగజారాయి. భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంటుండడంతో దాయాది దేశం ఆందోళనకు గురవుతున్నది. అయితే, ఆ దేశ నాయకులు మాత్రం భారత్‌పై ప్రేలాపనలు పేలుతూనే ఉన్నారు. తాజాగా పాకిస్తాన్ మంత్రి హనీఫ్ అబ్బాసి అణుదాడి చేస్తామంటూ భారత్‌కు హెచ్చరికలు చేశారు. పాకిస్తాన్ వద్ద భారత్ కోసం 130 అణ్వాయుధాలను సిద్ధం చేసి ఉంచామన్నారు. భారత్ సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దుచేసి నీటి సరఫరాను నిలిపివేస్తే యుద్ధానికి సిద్ధంగా ఉం



డాలన్నారు. మన వద్ద ఉన్న సైనిక పరికరాలు, మన వద్ద ఉన్న క్షిపణులు ప్రదర్శన కోసం కాదని, మన అణ్వాయుధాలను ఎక్కడ మోహరించామో ఎవరికీ తెలియదన్నారు. నేను మళ్లీ చెబుతున్నాను ఈ బాలిస్టిక్ క్షిపణులు అన్నీ భారతదేశాన్ని లక్ష్యంగానే ఉన్నాయన్నారు. వాణిజ్య సంబంధాలు, భారత్ తన చర్యల కఠిన పరిణామాలను గ్రహించడం ప్రారంభించిందని హనీఫ్ అబ్బాసి పేర్కొన్నారు. పాకిస్తాన్ వైమానిక ప్రాంతాన్ని మూసివేయడంతో రెండు రోజుల్లోనే భారత విమానయాన రంగంలో గందరగోళం నెలకొందని.. పరిస్థితి ఇలాగే కొనసాగితే, భారత విమానయాన సంస్థలు పది రోజుల్లోనే దివాళా తీస్తాయన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి భారత దేశం తన భద్రతా వైఫల్యాలను అంగీకరించడానికి బదులుగా పాకిస్తాన్‌ను నిందిస్తోందన్నారు. భారతదేశం నిర్ణయాల తర్వాత పాకిస్తాన్ సైతం అన్ని పరిణా మాలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

## అమెరికాలో విదేశీ విద్యార్థులకు గుడ్‌న్యూస్

### బహిష్కరణపై వెనక్కి తగ్గిన అధ్యక్షుడు ట్రంప్

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 27:** ఉన్నతవిద్య కోసం అమెరికా వెళ్లి బహిష్కరణ ముప్పును ఎదుర్కొంటున్న వందల మంది విద్యార్థులకు భారీ ఉపశమనం లభించింది. వారి వీసాలు/చట్టబద్ధ హోదాలను రద్దు చేస్తూ ఇటీవల తీసుకున్ననిర్ణయంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనక్కి తగ్గారు. దీంతో 187 కళాశాలలకు చెందని 1200 మందికిపైగా విదేశీ విద్యార్థుల వీసాలు, చట్టబద్ధ హోదాలను అధికారులు పునరుద్ధరించారు. అయితే వీరిలో కొంతమంది ఇప్పటికే అమెరికాను వీడారు. మిగిలినవారిలో కొందరు రహస్య ప్రదేశాల్లో తలదాచుకున్నారు. ఇంకొందరు క్లాసులకు వెళ్లడం లేదు. తమ వీసాలరద్దుపై న్యాయస్థానాలను విద్యార్థులు ఆశ్రయించారు. కాలిఫోర్నియా, బోస్టన్ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేశారు విచారణ జరిపిన ఆయా న్యాయస్థానాలు వీసాలరద్దును ఆపాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించాయి. ఈ క్రమంలోనే ఇమ్మిగ్రేషన్‌లోనే ఆయా విద్యార్థుల చట్టబద్ధ హోదాలను తాత్కాలికంగా పునరుద్ధరించింది.

# రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో త్రిదళాధిపతి భేటీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** భారత్-పాక్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ న్యూఢిల్లీలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాంలో ఉగ్రదాడి తర్వాత భద్రతా దళాలు తీసుకుంటున్న చర్యలు, సరిహద్దులో ప్రస్తు పరిస్థితుల గురించి చర్చించినట్లు సమాచారం. మరోవైపు బిఎస్ఎఫ్ డైరెక్టర్ దిల్జిత్‌సింగ్ చైధరీ కూడా నార్త్ బ్లాక్‌కు చేరుకున్నారు. సరిహద్దులో పాక్ బలగాలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న వేళ ఈ వరుస భేటీలకు ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే



పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై భారత ప్రభుత్వం కీలక చర్యలకు ఉపక్రమించింది. వీటిని జీర్ణించుకోలేని పాక్ నేతలు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. ఇదే సమయంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్న పాక్ సైన్యం.. నియంత్రణ రేఖ (ఎల్ఓసి) వెంట దాడులకు పాల్పడుతోంది. వీటిని భారత సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. ఇలా సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పారామిలిటరీ, సైన్యానికి ఇచ్చిన సెలవులు రద్దు చేసి, వెంటనే తిరిగి రావాలని ఆదేశాలు వెళ్లాయి. అటు జమ్మూ కశ్మీర్‌లోనూ భారీగా సైన్యాన్ని మోహరించారు.



## అరేబియా జలాల్లో విధ్వంసక క్షిపణుల పరీక్ష

**అహ్మదాబాద్, ఏప్రిల్ 27:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇప్పుడు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు భారత నౌకాదళం సిద్ధమైంది. ఈ మేరకు తాజాగా అరేబియా సముద్రంలో నౌకా విధ్వంసక క్షిపణులను పరీక్షించింది. అంతేగాక ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించింది. పహల్గాంలో ఉగ్రదాడితో భారత్‌పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో తన సన్నద్ధతను చాటేందుకు ఇండియన్ నేవీ తాజా పరీక్షలు నిర్వహించింది. సముద్రజలాల్లో ఎప్పుడైనా, ఎక్కడైనా భారత ప్రయోజనాలను కాపాడేందుకు తాము సిద్ధమని ఇండియన్ నేవీ ప్రకటించింది. మూడు రోజుల క్రితం కూడా భారత్ ఇదే సముద్రంలో మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ తో సీ స్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించింది. గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ అయిన ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ విషయాన్ని ఇండియన్ నేవీ సోషల్ మీడియాలో తెలిపింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతితక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిణులు లాంటి వాటిని సీ స్కిమ్మింగ్ లక్ష్యాలుగా పేర్కొంటారు.

## తమిళనాడులో బాణసంచా పేలి ఏడుగురు దుర్మరణం



**చెన్నై, ఏప్రిల్ 27:** బాణసంచా కర్మాగారంలో, ఆయల రథోత్సవం సందర్భంగా జరిగిన బాణసంచా పేలుడు ఘటనలో ఏడుగురు దుర్మరణం చెందారు. తమిళనాడులోని విరుదునగర్, సేలం జిల్లాల్లో ఈ ప్రమాదాలు సంభవించాయి. మృతుల్లో ఇద్దరు బాలురు, నలుగురు మహిళలు ఉన్నారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం విరుదునగర్ జిల్లా శివకాశిలోని ఓ బాణసంచా కర్మాగారంలో కార్మికులు రసాయనాల మిశ్రమాన్ని సిద్ధం చేస్తుండగా హఠాత్తుగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మహిళలు మరణించగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. శుక్రవారం రాత్రి సేలం జిల్లా కంచనాయకన్‌పట్టి గ్రామంలో ద్రౌపది అమ్మవారి ఆలయ రథోత్సవం సందర్భంగా మరో ఘటన జరిగింది. కొంతమంది బాణసంచా కాల్చగా, ఆ నిప్పు రవ్వలు ఓ మోటార్‌బైక్‌పై ఉంచిన బాణసంచా బస్తాకు అంటుకున్నాయి. ఆ బస్తాలో ఉన్న శక్తిమంతమైన టపా సులు పేలడంతో 11 యేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ సహా నలుగురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు.

## ఇరాన్‌లో పేలుడు: 25కు చేరిన మృతుల సంఖ్య

**టెహరాన్, ఏప్రిల్ 27:** ఇరాన్‌లో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. ఇప్పటివరకు 25 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.



750 మంది తీవ్రంగా గాయపడినట్లు పేర్కొన్నాయి. దక్షిణ ఇరాన్‌లోని ఓ ఓడరేవులో జరిగిన ఈ ఘటనలో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోని అతిపెద్ద నౌకాశ్రయం సమీపంలో ఈ పేలుడు జరిగింది. పేలుడు ధాటికి సమీపంలోని భవనాల అద్దాలు ధ్వంసం అయ్యాయి. ఒక భవనం నేలకూలింది. దట్టమైన నల్లటి పొగ వ్యాపించింది. దీంతో ఘటనా స్థలానికి సమీపంలో ఉన్న పాఠశాలలు, కార్యాలయాలను తాత్కాలికంగా మూసివేశారు. అయితే, ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి ఇప్పటికే స్పష్టం చేశారు. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని కంటైనర్లు పేలడంతో ప్రమాదం జరిగిందని స్థానిక విపత్తు నిర్వహణ అధికారి మెహర్దాద్ హసన్జాదే చెప్పారు. ఈ ఘటన సంభవించడానికి అసలు కారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

28-4Pg6exHMNWJQE.qxd:28-4Pg6exHMNWJQE.qxd 01/01/01 8:46 AM Page 1




చెట్టుపై పిడుగు పడడంతో మంటలు చెలరేగిన దృశ్యం, మృతి చెందిన యువకులు(ఫైల్)

## పిడుగుపాటుకు ఇద్దరు యువకులు బలి

### మరో ఇద్దరికి గాయాలు

**కౌతాళం, ఏప్రిల్27, ప్రభాతవార్త:** కర్నూలు, జిల్లా కౌతాళం మండలంలోని కాత్రికి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం భారీ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. పిడుగుపడి ఇద్దరు యువకులు మృతిచెందిన ఘటన గ్రామంలో చోటు చేసుకుంది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన తలారి బాలయ్య(22), ఆకోశ్(20)లపై పిడుగుపడడంతో మృతిచెందారు. గ్రామంలో గురువడ, గంగ అనే మరో ఇద్దరు పిడుగు పాటుకు గురై గాయాలపాలయ్యారు. గాయాల పాలైన వారిని ఆసుపత్రికి తరలించారు. అకస్మాత్తుగా పిడుగుపడి ఇద్దరు యువకులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బంధువుల రోదనలు మిన్నంటాయి. గ్రామంలో ఓ చెట్టుపై పిడుగు పడడంతో మంటలు చెలరేగాయి.

**ఆసుపత్రిలో అందుబాటులోని లేని వైద్యులు, ఇబ్బందులు పడిన బాధితులు:** పిడుగుపాటుకు గురై గాయాలపాలైన యువకులను కౌతాళంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమయానికి అంబులెన్సు కూడా రాలేదని వాపోయారు. కౌతాళంలో ప్రభుత్వఆసుపత్రి ఉన్నా వైద్యులు ఉండకపోవడం ఏమిటని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## అపోలో ఆసుపత్రి లీజు రద్దుపై ప్రజా దండయాత్ర

### టుటౌన్ పోలీస్ స్టేషన్‌లో అపోలో వైద్యులు, యాజమాన్యంపై ఫిర్యాదు

**చిత్తూరు రూరల్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:** చిత్తూరు ప్రభుత్వ అపోలో ఆసుపత్రి లీజును సత్వరం ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్‌తో ప్రజా దండయాత్ర పేరిట పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి శ్రీకారం చుట్టినట్లు దక్షిణాది రాష్ట్రాల బీసీ సంక్షేమ సంఘం ఇన్‌ఛార్జి, మాజీ టౌన్ బ్యాంకు ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు షణ్ముగం పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అపోలో ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే తన కుమారై మృతి చెందిందని ఆరోపించారు. ఈ విషయంపై చిత్తూరు టుటౌన్ పోలీస్ స్టేషన్ లో శనివారం రాత్రి అపోలో ఆసుపత్రి వైద్యాధికారులు, యాజమాన్యంపై ఫిర్యాదు చేశాన్నారు. తన కుమారై శ్రీదుర్గ మృతికి అపోలో వైద్యాధికారులదే బాధ్యత వహించాలని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన కుమారై మృతిపై తనకు న్యాయం లభించే వరకు న్యాయపోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సోమవారం నుంచి అపోలో ఆసుపత్రి లీజును ప్రభుత్వం రద్దు చేసే వరకు ప్రజలతో సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. తన కుమారైను అపోలో ఆసుపత్రికి వైద్యం కోసం తీసుకువచ్చి అడ్మిట్ చేసిన సమయంలో సిటి స్కాన్ తీయించి, కనీసం అల్ట్రాసౌండ్ స్కానింగ్ అయినా పెట్టించి అని డాక్టర్లను ప్రశ్నించాలని జరిగిందని, అదేమి లేదు కేవలం తలకు గాయం అయ్యిందని తనకు రాత పూర్వకంగా రాసి ఇవ్వడం జరిగిందన్నారు. ఆపై 18 గంటల అనంతరం తలకు గాయం కావడంతోనే తన కుమారై మృతి చెందిదని పోస్టు మార్టంరిపోర్టు ఇవ్వడం తనకు ఆశ్చర్యం కల్పిస్తుందన్నారు. ఈ సమావేశంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ జాతీయ ప్రధాన కార్యదర్శి శోభారాణి, స్టేట్ మీడియా ఇన్‌ఛార్జ్ ఎం.షాదిక్‌ఖాన్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రవీంద్రరాజు, రాష్ట్ర కార్యదర్శి రుద్రయ్య, రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి పివి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


టుటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న షణ్ముగం

## జగ్గయ్యపేటలో యువకుడి హత్య

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణశివారులోని విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారి-64 పక్కన తిరుమలగిరి గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం ఒక యువకుడి హత్య కలకలం కలిగించింది. తలపై బలమైన బండరాళ్లతో కొట్టటం వలన మృతి చెందినట్లు ముఖమంతా పగిలి రక్తం క్కమై ఉంది. మృతుడు తెలంగాణలోని కోదాడ పట్టణానికి చెందిన షేక్ ఫిరోజ్ (24)గా పోలీసులు గుర్తించారు. ఉదయం వేళల్లో ఆమార్గంలో ప్రయాణించే వారు మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం చేరవేశారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

**ప్రైవేట్ ఉద్యోగి అనుమానాస్పద మృతి:** జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రగుంటపాలెంలో ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్న వెల్లంల సంగీతరావు (35) అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ రాజు తెలిపారు. పెనుగంచిప్రోలుకు చెందిన మృతుడు సంగీతరావు భార్య ఫ్యాన్సీ దుస్తుల దుకాణం నిర్వహిస్తూ ఇద్దరు పిల్లలతో జీవిస్తున్నారు. అయితే ఆదివారం ఉదయం సంగీతరావు బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు ఎస్ఐ రాజు మీడియాకు చెప్పారు. కేసు నమోదుచేసి పట్టణ పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## ఒబిసి ఉద్యోగుల సంక్షేమానికి కృషి: బత్తుల

**విజయవాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఓబిసి ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని సెక్రెటేరియట్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, జలవనరుల శాఖ అసిస్టెంట్ సెక్రెటరీ డా బత్తుల అప్పారావు అన్నారు. ఆదివారం విజయవాడలో ఆయన అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ కార్యవర్గ సమావేశంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి అప్పారావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సహకరిస్తామన్నారు. మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి ఏప్రిల్ 26న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆరోజును సెలవు దినంగా ప్రకటించాలని, అన్ని జిల్లా కేంద్రాల్లో అసోసియేషన్ భవనాలు నిర్మించాలని, భవన నిర్మాణాలకు 100 గజాలు స్థలమివ్వాలని, ఓబిసి ఉద్యోగులనుండి సభ్యత్వ రుసుంతో సభ్యత్వం చేర్పించాలని, అన్ని మండలాల కార్యవర్గ కమిటీల నిర్మాణానికి ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సమావేశంలో సెక్రెటేరియట్ న్యాయశాఖ ఉద్యోగుల ... రాజేంద్ర ప్రకాష్, సంఘం ప్రధాన కార్యదర్శి పి భూషణరావు, కోశాధికారి వై శంకరరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ వి కేదారేశ్వరరావు, ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న బత్తుల అప్పారావు



## ఉగ్రదాడికి నిరసనగా రైల్వేలో శాంతి ర్యాలీ

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 27,ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఆదివారం సాయంత్రం శాంతి ర్యాలీ నిర్వహించారు. డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డీఆర్ఎం సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కొవ్వొత్తుల ర్యాలీ డీఆర్ఎం కార్యాలయం నుంచి ప్రారంభమై ప్రభాతనగర్ మీదుగా రైల్ క్లబ్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మతం పేరిట మారణహోమం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ర్యాలీలో డివిజన్‌లోని అన్ని విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, అనధికారులు,భారత్ స్కౌట్స్,గైడ్స్ కార్యకర్తలు,రైల్వే పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌డిటి సమస్యపై కేంద్రం పెద్దలను ఒప్పించే శక్తి చంద్రబాబుకే ఉంది

### పవన్ కళ్యాణ్, సత్య కుమార్ కూడా జత కట్టాలి



**అనంతపురం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర , తెలంగాణ లోని పలు జిల్లాల్లో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ (ఆర్డిటి) ప్రతి సంవత్సరం జరిగే కోట్లాది రూపాయల అభివృద్ధి, సంక్షేమ , సేవ కార్యక్రమాలు శాశ్వతంగా ఆగిపోనున్నాయి.. ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ ఆక్ట్ కింద విదేశీ నిధులు ఆర్డిటి సంస్థకు వచ్చేందుకు ఈ ఏడాది కేంద్రం అనుమతి నిరాకరించడంతో ఆర్డిటి సంస్థ చిక్కుల్లో పడింది. విదేశాల నుంచి దాతలు, వివిధ సంస్థల నుంచి వచ్చే విదేశీ నిధులు ఆగిపోతే ఆర్డిటి సంస్థ పై ఆధారపడి పనిచేస్తున్న ఎన్నో పథకాలు నిలిచిపోయే ప్రమాదం ఉంది. రెండు రోజుల కిందట కొట్లాది రూపాయల ఖర్చుతో పేద మధ్యతరగతి విద్యార్థులను ఉన్నత చదువులు చదివించే పథకానికి ఆర్డిటి నిలుపుదల ఈ ఒక్క నిర్ణయంతోనే ఎందరో విద్యార్థుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇక్కడ ఆర్డిటికి రాకుండా నిలుపుదల చేస్తే ఆ సంస్థ నేపాల్, శ్రీలంక లాంటి మరో దేశంలో అడుగు పెట్టే ప్రమాదం ఉంది అని చర్చ నడుస్తోంది.ఒక మతాన్ని ప్రోత్సహిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి అందిన ఫిర్యాదు మేరకు విదేశీ నిధులు ఆ సంస్థకు రాకుండా కేంద్రం నిలుపుదల చేసినట్లు ఆ ఆరోపణలు వస్తున్నాయి. ఎక్కడైనా కిందిస్థాయిలో ఒకరిద్దరు సిబ్బంది తప్పు చేసి ఉంటే మొత్తం సంస్థ పైనే నింద వేయడం కరెక్ట్ కాదని అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. చివరకు అధికారంలో ఉన్న తెలుగు తమ్ముళ్ళు, టిడిపి తరఫున గెలుపొందిన ప్రజా ప్రతినిధులను కూడా అంతర్గతంగా ఆ పార్టీ ముఖ్యులు అడిగితే గుడ్ సర్టిఫికెట్ ఇస్తారు. జిల్లాకు చెందిన బిజెపి, జనసేన నేతలు కూడా ఆర్డిటి చేస్తున్న కృషిని అభినందిస్తారు. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటి నీ సమస్యను గట్టెక్కించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి తరఫున కూటమి ప్రభుత్వంలో ఉన్న మంత్రి సత్య కుమార్ లాంటి వాళ్ళు నడుం బిగించి కేంద్రం పెద్దలను ఒప్పించేందుకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ప్రజల్లో బలంగా అభిప్రాయం అవుతోంది. సింధూ నది లేకపోతే పాకిస్తాన్ కు ఏ విధంగా ఇక్కట్లు పడుతుందో ఆర్డిటి పనులు కొనసాగకపోతే ఉమ్మడి అనంతపూర్ జిల్లా కూడా ప్రమాదంలో పడి వివిధ వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం కనిపిస్తోంది. ఆర్డిటి సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తామని ఇప్పటికే ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, అమిలినేని సురేంద్రబాబు తదితర ఎమ్మెల్యేలు ప్రకటించారు. ఆర్డిటిపై సీఎం చంద్రబాబు, ప్రధాన మోడీ స్పందించి తగిన న్యాయం చేయాలని అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి లేఖలు రాశారు. సిపిఐ, సిపిఎం పార్టీలు, ఇతర ప్రజా సంఘాలు ఆర్డిటివి విషయంలో రాజకీయాలకతీతంగా పోరాడేందుకు సన్నాహాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా సోమవారం అన్ని పార్టీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించేందుకు సిపిఐ సన్నాహాలు చేస్తోంది. ఆర్డిటీ వ్యవస్థాపకుడు , దివంగత విన్సెంట్ ఫెర్రర్ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలపాలిట దేవుడు. జిల్లాలో ఎన్నో గ్రామాల్లో ఆర్డిటి తరఫున తనదైన శైలిలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి పేరు ప్రఖ్యాతులు గడించారు. అనంతపురం జిల్లా తో పాటు ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో పలు ప్రాంతాల్లో ఆర్డిటి సేవ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తరిస్తూ వచ్చింది. ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్ , ఇతర ఆర్డిటి డైరెక్టర్లు, వివిధ స్థాయిలో ఉన్న ప్రతినిధులు ఎంతో కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ వస్తున్నారు.కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలో, తెలంగాణ లోని ఆరు జిల్లాల్లో సేవలందిస్తున్న 55 ఏళ్ల చరిత్ర కలిగిన రూరల్ డెవెలప్మెంట్ ట్రస్ట్ సేవలకు కేంద్ర ప్రభుత్వం మంగళంపాడే రీతిలో అడ్డంకులు సృష్టించడం విమర్శలకు తావిస్తోంది.ఇప్పుడు లైసెన్స్ పునరుద్ధరణ ఆపివేయడంతో నిధుల వినియోగం పై ప్రభావం పడింది. ఏడాదికి సగటున 500 కోట్లకు పైగా బడ్జెట్ ఉండేది అని తెలియ వచ్చింది. దేశంలో టాప్ 10 ఎన్జీవో లలో ఆర్డీటీ ఒకటి, విదేశీ విరాళ నియంత్రణ చట్టం కిం ద పునరుద్ధరణ కాక నిధులు నిలిపివేశారు. . ఇది ప్రతి సంవత్సరం 8.5 లక్షల మంది రోగులకు విస్తరించే 300 కోట్లకు పైగా విలువైన వైద్య సేవలు నిలిచిపోయాయి. అందులో పనిచేసే 3,000 మంది సిబ్బంది నిరుద్యోగులుగా మారతారు. యువత ఆర్డీటీ ప్రాయోజిత అనంత గ్రామీణ క్రీడా గ్రామం నుండి వారి స్పాన్సర్‌షిప్‌ను కోల్పోతారు. ఆర్డీటీ వ్యవస్థాపకుడు విన్సెంట్ ఫెర్రర్ , స్పెయిన్ నుంచి అనంతపురంకు వలస వచ్చారు. ఆయన 1969లో లాభాపేక్షలేని సంస్థను ప్రారంభించారు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా 3,500 కంటే ఎక్కువ గ్రామాల్లో పనిచేస్తుంది, ఆర్థికంగా బలహీన వర్గాల నుండి 4.5 లక్షలకు పైగా ప్రజలుసేవలందుకుంటున్నారు. దశాబ్దాలు గా ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీని రక్షించడానికి అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలి. పేద ప్రజలకు సేవచేయడానికి ఆర్డీటీని స్థాపించిన ఫెర్రర్ కుటుంబంపై అలాగేనిస్వార్థ సేవ అంది స్తున్న ఆర్డిటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.

# అసంపూర్తిలో గ్రామ సచివాలయం

### ఎప్పటికి పూర్తయ్యేనో.. గడ్డ కట్టిన సిమెంట్ బస్తాలు

**కోవూరు (నెల్లూరు), ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** ప్రజలకు వారి ముంగిటికే వివిధ రకాల సేవలు అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం గ్రామ సచివాలయాల వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. కోవూరు మండలంలో మొత్తం 10 పంచాయతీలకు గానూ 16 సచివాలయాల భవనాలకు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. మొత్తం మండలంలో 16 సచివాలయాలకు మంజూరైన కేవలం పడుగుపాడు, ఇనమడుగు, గుమ్మలదిబ్బ సచివాలయాల భవనాలు మాత్రం పూర్తయ్యాయి. మిగిలిన ప్రాంతాల్లో అసంపూర్తిగా కొట్టుమిట్టాడుతున్నాయి. కోవూరులోని శాంతినగర్ 6వ వీధిలో 2019 డిసెంబర్ 24వ తేదిన అప్పటి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి 40 లక్షల వ్యయంతో ఈ సచివాలయాలకు శంకుస్థాపన చేశారు. అయితే పనులు పొందిన కాంట్రాక్టర్లు మాత్రం కోవూరు పంచాయతీ పరిధిలోని 2 ప్రాంతాల్లో మాత్రం సగం నిర్మాణాలు చేపట్టి



అసంపూర్తిగా వదిలేశారు.

**మందుబాబులకు నిలయం:** కోవూరు పంచాయతీ పరిధిలో శాంతినగర్ 6వ వీధి , తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఈ గ్రామ సచివాలయ అసంపూర్తి భవనాలు మందుబా బులకు, అసాంఘిక కార్యక్రమాలు చేసే వారికి నిలయాలుగా మారిపోయాయి. గత రెండు సంవత్స రాలుగా ఈ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండడంతో అవి ఎన్నేళ్లకు పూర్తవుతాయో అని గ్రామస్తులు వాపోతున్నారు. 6వ వీధిలో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయంలో సిమెంట్ బస్తాలు గడ్డ కట్టి దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మార్చురీ టూ మదర్‌థెరీసా..!

### ఏడు కిలోమీటర్ల దూరం శవంతో కుటుంబం

**గంగవరం(చిత్తూరు జిల్లా), ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఇంటర్ ఫెయిల్ కావడంతో మదర్‌థెరిసా హాస్టల్ లో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి యోగేష్ మృతదేహాన్ని కుటుంబసభ్యులు ర్యాలీ,ధర్నా,రాస్తారోకో,నిరసనలతో పలమనేరు, గంగవరం రహదారి పై పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నుండి పలమనేరు మదనపల్లె జాతీయ రహదారి మీదుగా మదర్ థెరిసా కళాశాల వరకు దాదాపు ఏడు కిలోమీటర్ల దూరం నిరసనలతో అట్టుడికిపోయింది. బాధితుల కథనం మేరకు కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం గెసికపల్లెకు చెందిన సుబ్రమణ్యం మొదటి భార్య సుమతి దంపతులకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె సంతానం.పెద్ద కుమారుడు యోగేష్ మండలంలోని మదర్‌థెరిసా కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12న ఇంటర్ ఫలితాలను విడుదల చేసింది.ఈ ఫలితాల్లో యోగేష్ మూడు సబ్జక్టులలో ఫెలవ్వడంతో కళాశాల ప్రాంగణంలోని హస్టల్‌లోనే ఉంటూ త్వరలో ప్రభుత్వం నిర్వహించు సప్లమెంటరీ పరీక్షలు రాయడానికి చదువుకుంటున్నాడు.తాను పరీక్షలకు బయపడి మనస్థాపానికి గురై హస్టల్‌లోని తన గదిలో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే.అయితే యోగేష్ కుటుంబ సభ్యులు మాత్రం తమ కుమారుడు కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే మృతి చెందాడని ఆరోపించారు.తల్లిదండ్రులు వచ్చేలోపే కళాశాల యాజమాన్యం యోగేష్ మృతదేహాన్ని పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారు.దీంతో ఆదివారం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు శవపరీక్ష అనంతరం యోగేష్ మృతదేహాన్ని కుటుంబ సభ్యులు చేతులపై ఆసుపత్రి మార్చురీ నుండి కళాశాల వరకు తీసుకుని వచ్చి కళాశాల ఎదురుగా రహదారిపై మృతదేహంతో బైటాయించి ధర్నా,రాస్తారోకో చేపట్టారు.విషయం తెలుసుకున్న పలమనేరు డిఎస్పీ డేగల ప్రభాకర్, గంగవరం అర్బన్,రూరల్,పలమనేరు,పుంగనూరు రూరల్, సిఐలు ప్రసాద్,మురళి,నరసింహరాజు, రాంభూపాల్‌లతో పాటు సీఆర్పీఎఫ్ బలగాలతో కళాశాల వద్దకు చేరుకుని ఆందోళనకారులతో,యాజమాన్యంతో చర్చించి మృతుని కుటుంబసభ్యులకు పరిహారంతో పాటు,బాధిత కుటుంబ సభ్యుల విద్యార్థులకు ఉచిత విద్యకు హామీ ఇవ్వడంతో యోగేష్ కుటుంబ సభ్యులు శాంతించి ధర్నాను విరమించుకున్నారు. అనంతరం యోగేష్ మృతదేహాన్ని స్వగ్రామం గెసికపల్లెలో ఖననం చేశారు.

# సమరశీల పోరాటానికి సిద్ధం: కేసన శంకరరావు


**విజయవాడ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** అధికారంలోకి రాకమునుపు ఒక మాట, అధికారంలోకి వచ్చిన తరువాత ఇంకోమాటగా కులగణనపై పార్టీలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయని, ఇప్పటివరకు కులగణనను చేపట్టాలని తాము పలుమార్లు విన్నవించినా ప్రయోజనం లేనందున ఇకపై సమరశీల పోరాటానికి సిద్ధపడుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు అన్నారు. ఆదివారం విజయవాడలో సంఘం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద గల మహాత్మా జ్యోతిరావ్ పూలే, డా బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు అందించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన తోపాటు కులగణన జరిపించాలని డిమాం డ్ చేశామని కానీ ప్రయోజనం లేకపోవడంతో ఇలా విజ్ఞాపనలను డా బిఆర్ అంబేద్కర్‌కు, జ్యోతిరావ్ పూలేకు ఇచ్చామన్నారు.

బిసిలే వెన్నెముకలంటూ ప్రసంగాలు చేస్తూనే తాము శాంతియుతంగా గాందేయ పద్దతిలో చేస్తున్న ర్యాలీని అడ్డుకుని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని ఆయన ఆరోపించారు. బందర్‌రోడ్డు మున్సిపల్ స్టేడియం వద్ద నుండి బయల్దేరిన ర్యాలీ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద వున్న డా బిఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావ్ పూలే విగ్రహాల వరకు చేసి అక్కడ వారి విగ్రహాలకు పూలమాలలు వేసి వినతిపత్రాలందించారు. కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మరి క్రాంతికుమార్, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఎంఎస్ఎస్ మూర్తి, జి ఉమామహేశ్వరరావు, తదితర నేతలు, తదితరులు పాల్గొన్నారు.


అంబేద్కర్‌కు వినతిపత్రాలందిస్తున్న దృశ్యం

# దివ్యాంగుల బాధలను చూసి చలించిపోయా: ఎంపి ప్రభాకర్‌రెడ్డి

**కావలి (నెల్లూరు), ఏప్రిల్ 27 ప్రభాతవార్త :** దివ్యాంగుల బాధలను చూసి చలించిపోయానని, వారి అభివృద్ధికి పాటుపడాలన్న సంకల్పంతో ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్స్ అందచేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి మినీస్టేడియంలో ఆదివారం విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దివ్యాంగుల ట్రైసైకిల్స్ శిబిరాన్ని వేమిరెడ్డి ప్రారంభించారు. ఎలక్ట్రానిక్ ట్రైసైకిల్స్ దివ్యాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడారు. దివ్యాంగులకు కదలిక ముఖ్యమని, వారి ఆత్మస్థైర్యం కోల్పోకుండా చేయడంకోసం ట్రైసైకిల్స్ అందచేయడం జరిగిందన్నారు. ఉదయగిరితో ఈ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం కావలిలో చేపట్టామన్నారు. ఇప్పటివరకు దాదాపు 850 ట్రైసైకిల్స్‌ను దివ్యాంగులకు అందచేశామన్నారు. వీటిని అందచేయడమే కాకుండా మెయిన్‌టెనెన్స్ కూడా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోనే చేపడతామన్నారు. దివ్యాంగులు జాగ్రత్తగా వీటిని నడపాలన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడంలోనే తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అందుకే పట్టుదలతో ఈ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. మరిన్ని ప్రజా ప్రయోజనాల కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేల సహకారంతోనే తాను ఇలాంటి కార్యక్రమాలు చేయగలుగుతున్నానన్నారు. వారం దరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందించే కార్యక్రమం నిర్వహించడం ఎంపి వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. తాను రాజకీ యాల్లోకి రాకముందునుంచే వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి ప్రజాసేవ చేస్తున్నానన్నారు. టిటిడి బోర్డు మెంబరు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతరెడ్డిని కలిసి బిట్రగుంట వెంకటేశ్వరస్వామి కోనేరును బాగుచేయాలని కోరడం జరిగిందన్నారు. దానికి వేమిరెడ్డి దంపతులు అంగీకరించి 2కోట్ల రూపాయలతో కోనేరును బాగు చేసేందుకు హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానన్నారు. కావలి ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడుతూ జీవితంలో అందరూ డబ్బు సంపాదిస్తారని, కొద్దిమందికి మాత్రమే ప్రజలకు పంచే మంచి మనసు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీని వాసులురెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీ ధర్‌రెడ్డి, బిజెపి రాష్ట్రనేత కందుకూరి వెంకటస త్యనారాయణ, జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జి అళహరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





## ఆలయంలో భక్తుల రద్దీ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** దుర్గమ్మ దర్శనానికి ఆదివారం అమావాస్య సందర్భంగా విశే షసంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. విశేషపూజాదికాల్లో పాల్గొన్నారు. రద్దీ నియంత్రణకు ఇఓ కె రామ చంద్రమోహన్ పలు చర్యలు తీసుకుని భక్తులకు త్వరితంగా దర్శనం అయ్యే చర్యలు చేపట్టారు.

**వైభవంగా నృత్య అర్చన:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం కళావేదికపై విజయవాడకు చెందిన నాట్యాచార్యులు నేతి రిషిత ఆధ్వర్యంలో నృత్యవిద్యార్థులు నృత్యనీరాజనాలను వైభవంగా అందించారు. తాండవ నృత్యకరీ గజానన, అఖిలాండేశ్వరి, శంబో శివ శంబో తదితర ప్రముఖ కీర్తనలకనుగుణంగానృత్యనీరాజనాల ర్పించారు. కళాకారులకు దుర్గమ్మవారి దర్శనం తో పాటు ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు.

# రాబోవు రోజుల్లో జనసేన ప్రభంజనం: సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ లో జనసేన పార్టీ క్రమక్రమంగా బలపడుతూ గ్రామాల స్థాయిలో కూడా వేగంగా విస్తరిస్తుందని, పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్ నాయకత్వాన్ని యువత స్వాగతిస్తున్నారని ఎన్‌టిఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని విజయవాడ రోడ్‌లోగల పార్టీ కార్యాలయంలో ఆదివారం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజర య్యారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగిస్తూ తమ నేత పవన్‌కళ్యాణ్ బృహత్తర కార్యక్రమం చేపట్టారని, రాజకీయ పార్టీల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కార్యక ర్తల కుటుంబాలకు భరోసా అందించేందుకు సంక ల్పించారన్నారు. ఇప్పటికే 12 లక్షల సభ్యత్వాలతో జనసేన సంస్థాగతంగా బలమైన పార్టీగా ఎదిగిందన్నారు.

# జగ్గయ్యపేటలో ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలు

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :** ఎన్ టి ఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిఎస్ ఆర్టీసి బస్‌డిపో క్రీడా మైదానంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ ఓపెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్-2025 పోటీల జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ, టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ ప్రారంభించారు. జగ్గయ్యపేట కోటి జిమ్ క్లాసిక్ హెల్త్-ఫిట్‌నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. బాడీ బిల్డింగ్, ఫిజికల్లీ ఛాలెంజెడ్, లోకల్ మెన్ ఫిజిక్ అంశాలపై మిష్టర్ కోటి తర్ఫీదులిస్తూ యువతను ప్రతిభాశాలులుగా తీర్చిదిద్దుతున్నారు. ఓవరాల్ పోటీల్లో విజేతలకు మొత్తం రూ.1.20 లక్షల నగదు బహుమతులను అందించనున్నారు. ఈపోటీల ప్రారంభోత్సవంలో శ్రీరాం ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి సీతక్కను కలిసిన బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రజాభవన్‌లో మంత్రి సీతక్కను బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ మర్యాదపూర్వకంగా కలిసిన బాలల హక్కుల కమిషన్ చైర్ పర్సన్ సీతా దయాకర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాలల హక్కుల పరిరక్షణ కోసం పనిచేసే కమిషన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కమిషన్ ఛైర్‌పర్సన్ అయిన తర్వాత సీతా దయాకర్‌రెడ్డి కమిషన్ సభ్యులతో కలిసి మంత్రిని మొదటి సారిగా కలవడం తొలిసారిగా కలవడం గమనార్హం.

## రైతు ఉత్పత్తి సంఘాలుగా వ్యవసాయ సహకార సంఘాలు

### రాష్ట్రంలో తొలి విడగా 311 సంఘాలు మార్పు

### మరింత పటిష్టపరిచే దిశగా చర్యలు.. కేంద్రం కీలక నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను (పీఏసీఎస్‌లు) రైతు ఉత్పత్తి సహకార సంఘాలుగా మార్చాలని కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు తెలంగాణలోని పలు వ్యవసాయ సహకార పరపతి సంఘాలను రైతు ఉత్పత్తి సంఘాలుగా మార్చాలని కేంద్రం నుండి రాష్ట్రానికి ఉత్తర్వులు అందాయి. రాష్ట్రంలో 908 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు ఉండగా, మొదటి విడతలో 311 సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చనున్నారు. ఒక్కో సంఘంలో దాదాపు 300 మందికి రైతులు సభ్యులుగా చేరి వాటా ధనం చెల్లించి కార్యకలాపాలను కొన సాగిస్తున్నాయి. రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహా కార సంఘాలు అధికారం ఉండడంతో వాటిని మొత్తం రైతు ఉత్పత్తిదారుల సంఘాలుగా మార్చా లని నిర్ణయించింది. ఈ సంఘాలు రైతులకు పంట రుణాలు ఇవ్వడంతోపాటు వ్యవసాయ పనిముట్లు, వ్యవసాయ యంత్రాలు కొనుగోలు కోసం దీర్ఘకాలిక రుణాలు ఇస్తుంది. అంతేగాకుండా రైతులు పండిం చిన ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ సహకారంతో కొనుగోలు చేస్తున్నది. ఎరువులు, విత్తనాలు విక్రయాలు చేపడుతున్నది. ఇవేగాకుండా పెట్రోల్ బంక్‌లు, రైసుమిల్లులు, ఇతర వ్యాపార లావా దేవీలు నిర్వహిస్తుండడంతో వాటిని రైతు ఉత్పత్తి దారుల సంస్థల పరిధిలోకి తీసుకు వస్తున్నారు. కేంద్ర ఉత్తర్వుల మేరకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ)తో అవగాహన ఒప్పందాలు చేసే ప్రక్రియను సహకార శాఖ ఆరంభించింది. రైతు ఉత్పత్తి దారుల సంస్థలుగా మార్చడంతో మార్కెట్‌లోకి తీసుకు రావడానికి, వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొనడానికి వారి ఆర్థిక స్థితిగతు లను మెరుగుపర్చడానికి, రైతులకు సాంకేతికను పరిచయం చేయడం, మద్దతు ధరలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 2025 నాటికి దేశ వ్యాప్తంగా 10 వేల రైతు ఉత్పత్తి దారుల సంఘాలను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## రజతోత్సవ వేళ ప్రజలకు కెసిఆర్ సమాధానం చెప్పాలి: ఎమ్మెల్సీ బల్మూరి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలు జరుపుకుంటున్న వేళ తెలంగాణ సమాజం అడుగుతున్న ప్రశ్నలకు మాజీ సీఎం కేసీఆర్ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పలు ప్రశ్నలు వేశారు. 15 నెలలుగా ప్రతిపక్ష నేతగా ప్రజల్లోకి రాకుండా, చట్టసభలకు వెళ్లకుండా ఫాంహౌజ్ కే పరిమితమైన 25 ఏండ్ల పార్టీ పండగ చేసుకుంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ప్రజలకు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని ఎక్స్ వేదికగా అడిగారు ఆయన ప్రశ్నలను వేస్తూ మాజీ సిఎంను నిలదీశారు. ఏ నీళ్లు, నిధులు, నియామకాల కోసమైతే తెలంగాణ సమాజం పోరాడి సాధించిందో వాటిని వదిలేసి ఎందుకు పట్టించుకోలేదో ప్రజలకు చెప్పాలి. పదేళ్లలో ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసినందుకు మీ గులాబీ పండుగా? సమాధానం ఇవ్వాలి. ఇంటికో ఉద్యోగం అన్నావు, కనీసం ఊరికో ఉద్యోగం ఇవ్వలేకపోయావెందుకు? ప్రత్యేక రాష్ట్ర పోరాటానికి యుద్ధభూములుగా నిలిచిన యూనివర్సిటీల్లో మీ పాలనలో ఒక్క పోస్టు కూడా ఎందుకు భర్తీ చేయలేదో చెప్పాలి. పదేళ్లలో బీసీల రిజర్వేషన్లు పెంచకుండా సబ్బండ వర్గాలను ఎందుకు మోసం చేశావో చెప్పాలి? 10 ఏళ్లుగా దళితబంధు పేర్లనని దళిత బిడ్డలను దగా చేసినందుకా? పదేళ్లలో ఎస్సీ వర్గీకరణ చేయలేకే, మోసం చేశామా? తొలి కేబినెట్ లో మహిళా మంత్రి లేకుండానే పాలన సాగించి నందుకా? డబుల్ బెడ్ రూం ఇండ్లని ఇల్లు పీకి పందిరేసినందుకా? కమీషన్ల కోసం కాళేశ్వరం కట్టి, ప్రజల నెత్తిన అప్పుల భారం మోపినందుకా? సిరుల తెలంగాణను పదేళ్లలో అప్పుల తెలంగాణగా మార్చినందుకా? ముందు తెలంగాణ సమాజానికి అవమానిస్తున్న సమాధానం చెప్పాలి అని పేర్కొన్నారు. పదేళ్ల ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చిన ప్రజలే ఇప్పుడు ప్రతిపక్ష నేతగా తమ సమస్యలపై పోరాడమని అవకాశం ఇస్తే.. అసెంబ్లీ సైతం రాకుండా చట్టసభలను అవమానిస్తూ ఫాంహౌజ్ కే ఎందుకు పరిమితం అయ్యారో చెప్పాలి. ప్రజల కోసం 15 నెలలుగా పబ్లిక్ లోకి రాని కేసీఆర్ పార్టీ రజతోత్సవాలకు మాత్రం పరుగులు తీస్తున్నారు. తెలంగాణ కోసం తమ విలువైన ప్రాణాలను బలి దానమిచ్చిన పదిహేను వందల మంది అమరవీరుల కుటుంబాలకు ఏం చేశారో చెప్పాలి. ఘనత వహించిన మీ నాయకత్వంలో మీ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని నిరుద్యోగ తెలంగాణ, అప్పుల తెలంగాణ, ఆత్మహత్యల తెలంగాణగా ఎందుకు మార్చారో ముందు ప్రజలకు సమాధానం చెప్పాలని వెంకట్ బల్మూరి ప్రశ్నించారు.

# భారత్ సమ్మిట్ గ్రాండ్ సక్సెస్

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణ గొప్పతనాన్ని చాటే విధంగా భారత్ సమ్మిట్ జరిగిందని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం భారత్ సమ్మిట్ ను నిర్వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేయడానికి భారత్ సమ్మిట్ ఓ వేదికగా ఉపయోగపడిందని పేర్కొన్నారు ప్రపంచ శాంతి, ప్రపంచ న్యాయం, వాతావరణం మార్పులు, టెర్రరిజం అంశాలపై లోతైన చర్చలు జరిగాయి.రాహుల్ గాంధీ పాద యాత్రలో తెలుసుకున్న ప్రజల సాధక బాధలను క్లుప్తంగా చెప్పారు. అన్యాయం ఎదుర్కొని కొత్త శకాన్ని సృష్టించి శ్రామికుల హక్కులను కాపాడాలని తీర్మానించారు ప్రగతీ శీల ఉద్యమాల అణిచివేతను ఖండించారు.. మీడియా పై దాడులను రాహుల్ గాంధీ గారు ఖండించారు.. సమ్మిట్ వేదికగా లోక్సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ గారు ప్రగతిశీల పార్టీల చెందిన ప్రతినిధులు.. ప్రముఖుల సమక్షంలో హైదరాబాద్ డిక్లరేషన్ ను ప్రవేశపెట్టారు.. సమ్మిట్ లో ప్రపంచానికి న్యాయం అందించడం థీమ్ కింద 44 పాయింట్ల ఎజెండాను ఆమోదించడం జరిగిందని అన్నారు . స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం,విలువల నిబద్ధతకు సమ్మిట్ తీర్మానం పునరుద్ఘాటిస్తుందని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచడం సామాజిక న్యాయం కోసం కృషి చేయడం శాంతి మానవ భద్రత కోసం పనిచేయడం ప్రపంచ సంస్థల సంస్కరించడం వంటి అంశాలపై సమీట్లో తీర్మానం చేయడం జరిగింది. భారత్ సమ్మిట్ కు 100 దేశాలకు పైబడిన ప్రభుత్వ అధినేతలు, ఎంపీలు, జాతీయ పార్టీల నాయకులు, కార్పొరేట్ దిగ్గజాలతో కలిపి మొత్తంగా 450 మంది ప్రపంచవ్యాప్తంగా ప్రతినిధులు సమావేశానికి హాజరై తమ అనుభవాలను పంచుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతాలు అయినా అహింసా సత్యం న్యాయం ప్రజాస్వామ్యం వంటి అంశాలపై సమ్మిట్ లో వందేళ్ళకి పూర్వం దేశ చరిత్ర గురించి ఏర్పాటు చేసిన స్టాల్స్ విదేశీ ప్రతినిధులను ఆకట్టుకున్నాయి. ప్రజాస్వామ్య ప్రగతి శిల విధానాలపై వ్యక్తల వివరణ. భవిష్యత్లో దేశంలో రాబోయే మార్పుల గురించి కాంగ్రెస్ అగ్ర నాయకులు ప్రసంగం యువతకు దిశా నిర్దేశం చేసే విధంగా ఉందని ఆయన వివరించారు.

# యువ వికాసానికి బ్యాంక్ అనుసంధానం తప్పనిసరి

## లేదంటే యూనిట్లు మంజూరుకు నో

## రాష్ట్ర సర్కార్ నిర్ణయం

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమల్లో పారదర్శకత పెంచేందుకు, నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇందులో భాగంగా ఈ పథకం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని తప్పనిసరి చేసింది. రాయితీ పోను మిగిలిన వాటా సొమ్మును భరించేందుకు లబ్ధిదారు సిద్ధంగా ఉన్నా, యూనిట్లు మంజూరు చేయకూడదని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ జిల్లా సంక్షేమ అధికారులకు స్పష్టత ఇచ్చింది.

క్షేత్ర స్థాయిలో పరిశీలన తరువాత అర్హుల జాబితాను బ్యాంకర్లకు పంపించి, ఆ యూనిట్లకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేయాలని తెలిపింది. కాగా యువ వికాసం పథకానికి గాను రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాల నుండి మొత్తం 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేటగిరీ1 కింద రూ.50,000 విలువైన యూనిట్‌కు నూరు శాతం రాయితీ ఉంది. కేటగిరీ 2, 3, 4లలో యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, లబ్ధిదారు వాటాకింద బ్యాంకు రుణం తీసుకోవాల్సి ఉంటుంది. కేటగిరీ 2 కింద యూనిట్ వ్యయం రూ.లక్షలో 10 శాతం, కేటగిరీ 3 కింద రూ.లక్ష నుండి రూ.2 లక్షల వరకు 20 శాతం, కేటగిరీ 4 కింద రూ.2 లక్షలు నుండిరూ.4 లక్షల వరకు 30 శాతం చొప్పున బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేసింది.

# పూలే, అంబేద్కర్‌లే నవభారత నిర్మాతలు

### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిజె రాజు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లు తుది శ్వాస వరకు మనువాదానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించారని వారే మన ఆధునిక భారతావని నిర్మాతలని ప్రముఖ అంబేద్కర్ వాది రిటైర్డ్ ఐ ఐ ఎస్ అధికారి జేబీ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ జన జాతర సభ జరిగింది. కేవీపీఎస్ గ్రేటర్ హైదరాబాద్ నగర అధ్యక్షులు ఎం దశరథ్ అధ్యక్షతన జరిగిన సభలో జేబీ.రాజు మాట్లాడారు. పూలే అంబేద్కర్ లాంటి మహనీయులను భారత దేశంలో ఒక కులానికి పరిమితం చేయటం ద్వారా వారిని అవమానిస్తున్నారని, ఆధునిక భారతానికి నిర్మాతలు అనే విషయాన్ని నేటితరం గ్రహించాలన్నారు. వేల సంవత్సరాల మనుస్మృతి శూద్రులకు విద్యను నిషేధిస్తే, పూలే దంపతులు అందరికీ విద్య కోసం తుది శ్వాస వరకు కృషి చేశారని అన్నారు.

మహిళా సమానత్వం కోసం నాటి ఆటవిక సమాజాన్ని నేటి ఆధునిక సమాజంగా మార్చారని కొనియాడారు. మనువాద సంస్కృతిపై పూలే నడిపిన ఉద్యమాలు సంస్కరణలు భారతదేశం నేటి స్థితికి చేరిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కేవలం భారత రాజ్యాంగ నిర్మా తగా మాత్రమే కొలుస్తూ ఆయన అధ్యయన లోతులను విస్మరిస్తు న్నారని చెప్పారు. భూమి జాతీయకరణ జరగాలని, పరిశ్రమలలో కార్మికులకు యాజమాన్య వాటా హక్కు ఉండాలని నాడే ఆయన రాష్ట్రాలు మైనార్టీలు అనే పుస్తకంలో ప్రస్తావించారని చెప్పారు. మహిళా సమానత్వం కోసం హిందూ కోడ్ బిల్లు తీసుకొచ్చి నాటి ప్రభుత్వం అంగీకరించకపోతే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తు చేశారు. నేడు కేంద్ర బీజేపీ సర్కార్ విధానాల వల్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందన్నారు. దేశంలో పౌరులందరికీ హక్కులు కల్పించిన రాజ్యాంగమే కనుమరుగ అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజ స్వామ్య దేశాన్ని మతరాజ్యంగా మార్చే కుట్రలు చేస్తున్నారని, దీంతో అట్టడుగు వర్గాలకు ఈపాటి హక్కులు ఉండవన్నారు భారత రాజ్యాంగం భారతదేశ ప్రజలందరికీ గుండెకాయ లాంటిదని దాన్ని రక్షి ంచుకోవడం నేటి తరం కర్తవ్యం కావాలన్నారు.

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రెండు తలల పాముల దేశ ప్రజలపై విషం చెబుతుందన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టడమే విధానంగా పెట్టుకున్న పార్టీ అని విమర్శించారు. ఉగ్రవాద దాడిని దేశంలో మత కలహాలకు ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తున్న మనువాద విధానాన్ని ప్రతిఘటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రత వైఫల్యం సరిహద్దుల్లో సరిపడు సైన్యాన్ని రిక్రూట్ చేయకపోవడం వల్ల ఉగ్రదాడి జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కృపాసాగర్ ఎన్ బాల పేరు గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి బిట్ర సుబ్బారావు సామాజిక కార్యకర్త తెలంగాణ శ్యామ్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు జి మనోహర్ నాయకురాలు బి రేణుక వివిధ సామాజిక ప్రజాసంఘాల నాయకులు కెవిపిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న ప్రముఖ అంబేద్కర్‌వాది రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జెపి రాజు

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ విజయవంతం: మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్ 27:** కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయం నుండి ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా బిఆర్ఎస్ పార్టీ రజ తోత్సవ సభ విజయవంతం అయిందని బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే పేర్కొన్నారు.రజతోత్సవ సభ అనగానే కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయని పేర్కొన్నారు, కెసిఆర్ వచ్చి నిలదీస్తడు అన గానే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుట్టిందని అన్నారు. అందుకే అడుగు అడుగున పోలీసు ఆంక్షలు, నిర్బంధాలు ప్రయోగించింది దుర్మార్గ సర్కారు అని, సభా స్థలికి కార్యకర్తలు చేరకుండా 10,15 కిలో మీటర్ల మేర ట్రాఫిక్ జామ్ చేశారని ఆరోపించారు.

కరీంనగర్, సిద్దిపేట, హుస్నాబాద్, వరంగల్ సహా అన్ని దారుల్లో వచ్చే వాహనాలను ఎక్కడికక్క డ అడ్డుకున్నారని, ట్రాఫిక్ జాం పేరిట సాక్షాత్తు పోలీసులే దగ్గరుండి వందలాది వాహనాలను తిప్పి పంపారని అన్నారు. ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల నుండి వచ్చే 1000 పైగా వాహనాలను హుస్నాబాద్ దాటాక కొత్తపల్లి నుండి యూటర్న్ చేసి తిరిగి సిద్ధిపేటవైపు మళ్లించారని, ఆర్‌టిఏ అధికారులను అడుగడుగునా పెట్టి వాహనాలు చెక్ చేయించారని, స్కూల్ బస్సులు అద్దెకు ఇచ్చిన వారికి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తెలంగాణ ప్రజలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పటాపంచలు చేశారని తెలిపారు. తండోపతండాలుగా తరలివచ్చి గులాబీ జెండా సత్తా చాటారని వ్యాఖ్యానించారు.

## కాళేశ్వరం ఇఎన్‌సి భూక్య హరిరామ్ చంచల్‌గూడ జైలుకు తరలింపు

### అక్రమాస్తుల వెలికితీతకు కస్టడీ కోరనున్న ఎసిబి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఆదాయానికి మించి అక్రమాస్తులు కలిగిన కేసులో అరెస్టయిన కాళేశ్వరం ఇంజనీరింగ్ చీఫ్ (ఈఎన్‌సి) భూక్య హరిరాంను ఆదివారం తెల్లవారుజామున చంచల్‌గూడ జైలుకు తరలించారు. హరిరాంపై కొంతకాలంగా అందిన ఫిర్యాదుల నేపథ్యంలో శనివారం తెల్లవారుజామున షేక్‌పేట్‌లో ఆయన నివసించే నివాసంతో పాటు ఆయన బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో ఏకకాలంలో దాడులు నిర్వహించడం తెలిసిందే. మొత్తం 14 చోట్ల ఎసిబి అధికారులు దాడులు చేబట్టగా ఈ సందర్భంగా గజ్వేల్‌తో పాటు ఇతర ప్రాంతాలలో హరిరాంకు భారీగా అక్రమాస్తులను గుర్తించడం విదితమే. ఇందులో వ్యవసాయ పొలంతోపాటు విల్లాలు, ప్లాట్లు, నగలు వున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అక్రమాలు జరిగాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంతో ఇందులో పనిచేసిన అధికారుల పాత్రపై విచారణ చేబట్టగా ఇదే సమయంలో ఈఎన్‌సిగా వున్న హరిరాం గోల్‌మాల్‌పై ఎసిబికి ఆధారాలు లభించాయి. ఈ ఆధారాల ను పరిగణలోకి తీసుకున్న ఎసిబి అధికారులు పలు బృందాలుగా విడిపోయి హరిరాంతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో సోదాలు చేబట్టారు. హరిరాం భార్య అనిత కూడా నీటి పారుదల శాఖలో డిప్యూటీ ఈఎన్‌సిగా వుండడంతో ఆమెను కూడా ప్రశ్నించారు. కాగా ఎసిబి సోదాలలో హరిరాం వద్ద ఎసిబి అధికారులు ఆశించినంతగా అక్రమాస్తులు లభించలేదని తెలిసింది. హరిరాం అక్రమాస్తులకు సంబంధించి మరింత సమాచారం రాబట్టేందుకు ఆయనను కస్టడీలోకి తీసుకోవా లని ఎసిబి అధికారులు నిర్ణయించారు. హరిరాంను విచారించేందుకు తమకు తగినంత సమయం లభించలేదని, ఆయనను మరింతగా విచారించేందుకు వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సోమవారం నాడు ఎసిబి అధికారులు ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని సమాచారం. హరిరాం అక్రమాస్తుల వి లువ 200 కోట్ల రూపాయల వరకు వుంటుందని ఎసిబి అధికారులు భావిస్తున్నారు.

# మావోయిస్టుల అంతమే అంతిమ పంతం

### ఆరురోజుల తర్వాత భద్రతా బలగాల కీలక అడుగు

### బంకర్ గుర్తింపు.. కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**చర్ల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** మావోయిస్టు అంతమే కేంద్రమంత్రి అమిత్‌షా పంతం.. సానుకూల చర్చ లపై మావోయిస్టులు ఇప్పటికే మూడు దఫాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదనలు పంపారు.కనీసం నెలరోజులైనా కాల్పుల విరమణ పాటించాలని మావోయిస్టు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి భూపేష్ చేసిన ప్రకటనపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మౌనం ప్రకటిం చింది. ఇప్పటికే మావోయిస్టు స్వచ్ఛందంగా లొంగిపోవాలని లేదంటే ఏరివేత షూరు అంటు తమ సందేశాన్ని స్పష్టం చేసారు.

**చర్చలపై నో కామెంట్**

శాంతి చర్చలపై చత్తీస్‌గఢ్ ప్రభుత్వం మౌనం దాల్చింది.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మావోయిస్టులతో ఎటువంటి చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోడటంతో కేంద్ర ప్రభుత్వ బలగాలు దూకుడును ప్రదర్శిస్తున్నాయి.ఇప్పటికే మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో ఎఫ్‌ఓబి (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) నిర్మాణాలను చురుగ్గా చేపట్టడంతోపాడు సెర్చ్ ఆపరేషన్‌ను ఉధృతం చేసింది.దండకారణ్యంతోపాటు నేషనల్ పార్క్ ప్రాంతాలను చుట్టముట్టి భారీ ఆపరేషన్‌లు చేపడ్డటంతో అక్కడ మావోల మనుగడ కష్టతరం కావడంతో నెల రోజుల క్రితమే కర్రిగుట్టలకు మాకాం మార్చారు. కర్రి గుట్టల్లో మావోల పెద్ద సంఖ్యలో ఉన్నారన్న కేంద్ర నిఘా వర్గాల సమాచారం ఆ ప్రాంతాన్ని చుట్టు ముట్టి జల్లెడ పడుతున్నాయి భద్రతా బలగాలు నేటి వారంరోజులు గా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది. హెలికాప్టర్ల ద్వారా బిజిల్ రాకెట్ లాంఛర్లను వదులుతూ వారిని చెల్లాచెదురు చేస్తున్నారు.

**కరిగుట్టల్లో మావోయిస్టుల పరేషాన్**

కర్రిగుట్టల్లో వారంరోజులుగా జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ తో మావోల పరేషాన్ లో పడ్డారు.పగలు రాత్రి అనే తేడా లేకుండా జరుగుతున్న కూబింగ్ తో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.ముందుగానే ఓ పథకం ప్రకారం అక్కడి గుహల్లో తలదాచుకొని తమకు కావాల్సి న నిత్యవసర వస్తువులను సమకుర్చుకున్న వాటిని వినియోగించుకునేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. 44 డిగ్రీల ఉష్ణోగ్రతలో (బ్లాక్ హిల్స్) నల్లని బండరాయి గల గుట్టల్లో దిన దిన గండంగా కాలం వెళ్లదీస్తున్నారు.ఆహర పదార్థాలు వండుకుంటే భద్రతా బలగాల పసిగడతాయని వండుకు తినలేని పరిస్థితి కనీసం గ్రామస్తుల ద్వారా ఆహారం తెప్పించు కుందామన్నా భద్రతా బలగాలు వారిని ఇళ్లకే పరిమితం చేసారు.సెర్చ్ ఆపరేషన్ కొనసాగినన్ని రోజులు గ్రామస్తులు ఎవరూ అడవిలోకి వెళ్లవద్దని హుకుం జారీచెయ్యడంతో వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. వారంరోజులుగా ఆకాశంలో హెలికాప్టర్ సౌండ్ అడవిలో భద్రతా బలగాల బూట్ల చప్పుళ్ల తప్ప తమకేమి తెలియడంలేదని బాహ్య ప్రపంచంతో సంబందాలు తెగిపోయాయని పాత్రికేయులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు.

**గుహల్ని ఛేదిస్తున్న భద్రతా బలగాలు**

కర్రిగుట్టలను తమ భద్రతా వలయంలోకి తీసుకున్న బలగాలు సెర్చ్ ఆపరేషన్ పెద్ద సవాల్ గా మారింది నిప్పులు చిమ్మే ఎండలో సుమారు ఎనిమిది వందల అడుగుల దూరం నిటారుగా ఉన్న గుట్టలకు ఎక్కడం జవాన్లకు పెను భారంగా మారింది.ఐదురోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలలో 50 మందికి పైగా జవాన్లకు ఎండవేడిమికి వడదెబ్బ తగిలి కుప్పకూలినట్లు తెలిసింది.వీరి హెలికాప్టర్ ద్వారా బీజాపూర్ హాస్పటల్ తరలించి వైద్య చికిత్సలు అందించినట్లు సమాచారం మరికొంత మంది అంబులెన్స్ భద్రాచలం ఏరియా వైద్యశాలకు తరలించి చికిత్సలు అందించినట్లు తెలిసింది. బాంబు స్క్వాడ్ డాగ్ స్క్వాడ్ బృందాల ద్వారా మందుపాతరలను గుర్తించి వెలికితీస్తూ మందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో శనివారం రాత్రి మావోల దాగిఉన్న భారీ గుహను గుర్తించాయి. కర్రిగుట్టల్లో మావోల జాడ కనిపెట్టి వారిపై పైచేయి సాదించే వరకు కూబింగ్ నిరంతరం కొనసాగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం.

# సన్నాలదే హావా

### రికార్డు స్థాయిలో 65 శాతం సాగు

### ఉత్తర తెలంగాణలో అధికం .. బోనస్‌తో రైతుల ఆసక్తి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకాల వరి హవా కొనసాగుతోంది. ప్రస్తుత యాసంగి సీజనులో గతంలో ఎన్నడూ లేని విధంగా సన్న రకాలకు చెందిన వరి నాట్లను వేసేందుకే రైతులు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. దీంతో రాష్ట్రంలో సన్న రకాల సాగు జోరందుకుంది. రాష్ట్రంలో ప్రస్తుత యాసంగిలో సాగవుతున్న వరిలో 65 శాతం మేర సన్న రకాలే ఉన్నట్లు వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ ఇస్తుండటంతో రైతులు ఆ దిశగా మళ్లారు. రాష్ట్రంలో వానాకాలం వరి పంటకు సంబంధించి 23 లక్షల టన్నుల సన్న రకాలకు చెందిన ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 చొప్పున 1,154 కోట్ల రూపాయల మేర రైతులకు బోనస్‌గా చెల్లించింది. ఈ నేపథ్యంలో ఇటీవల వరకూ వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాసంగిలో 106 శాతం మేర 52 లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 41 లక్షల ఎకరాలకే పరిమితమైన వరి నాట్లు, ఈ సారి దానికి కంటే అదనంగా మరో 11 లక్షల ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. బోనస్‌తో పాటు, ప్రధానంగా సాగు నీరు అందుబాటులో ఉండటం, వాతావరణం కూడా అనుకూలించడంతో సన్నాలపై రైతులు దృష్టిసారించారు. ఇప్పటి వరకూ సాగైన వరి నాట్లలో 65 శాతం మేర అంటే రికార్డు స్థాయిలో దాదాపు 34 లక్షల ఎకరాల్లో సన్నా రకాలు ఉన్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్రంలో సాధారణంగా వానాకాలం సీజనులో సాగయ్యే వరిలో 38 శాతం వరకు, రబీలో 10-15 శాతం వరకు సన్న రకాలు ఉంటాయి. ఇప్పుడు రికార్డు స్థాయిలో, అది కూడా యాసంగిలో 65 శాతం వరకూ ఇంత భారీ ఎత్తున సన్న రకాలు సాగవడం ఇదే తొలిసారని అంటున్నారు. రాష్ట్రంలోని ఉత్తర తెలంగాణలో గణనీయంగా కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ ఉమ్మడి జిల్లాలతోపాటు మెదక్, నిజామాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో యాసంగిలో సన్నాల సాగు చాలా ఏళ్లుగా నిలిచిపోయింది. అయితే ఈ అందుకు విరుద్ధంగాగతంలో పండించే దొడ్డు వరి కన్నా, ఈసారి సన్న రకాలనే సాగు చేస్తుండటం గమనార్హం.



# ఎస్సెమ్మెస్.. క్లిక్‌చేస్తే 'బాధితుల్లు

### రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట సైబర్‌క్రైం కేసు

### అత్యాశలతో బతుకులు ఆవిరి

**హైదరాబాద్, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:** ఆశలు, అత్యాశలే బతుకులను బజారు కీడుస్తాయి. సులభంగా వచ్చే సొమ్ము కంటే కష్టపడి వచ్చినవాటితో సంతృప్తి ఆనందం...అనేది నానుడి చెప్పిన మాటలే ఇందుకు నిదర్శనం... గత కొంత కాలంగా ఒక ఫోన్ ఎసెమ్మెస్ రూ.లక్షలు, కోట్లు వస్తాయని నమ్మి సర్వం కోల్పోతున్నారు. ఏళ్ల తరబడి సంపాదించిదంతా చిన్నపాటి ప్రలోభ ఆశ లొంగి బాధితులుగా మారుతున్నారు. సాధారణ ఉద్యోగులు,ఉన్నతస్థాయి విద్యనభ్యసించేవారే ప్రధానంగా ఉంటున్నారు. లాటరీ, రీచార్జిలు, ఆఫర్‌లంటూ మభ్యపెట్టే సైబర్‌నేరాల వలలో చిక్కి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. దీనికి కట్టుబడి లేదా..అంటే లేదని చెప్పాలి... మన అప్రమత్తమే మన భద్రత అని పోలీసులు సైతం ప్రచారం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. రూ.కోట్లలో చేతులు మారినా..రికవరీ మాత్రం అంతంతే.

**బలహీనతలు..అవసరాలే వారి మోసాలు..**

సామన్య, మద్యతరగతి కుటుంబంలో ఎన్నో ఆశలు, మరెన్నో ఉన్నతస్థాయి ఆలోచనలు, అమాయకత్వంతో సైబర్ నేరస్తులు విసిరే తీపిమాటలు, జనంలో ఆనోటా..ఈనోటా వినే కబుర్లతో సరైందని నమ్మి మోసపోతున్నారు. ఫోన్‌కు వచ్చే మెస్సెజ్‌లన్ని నిజాలు కావని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. ఏదో ఒక ఎసెమ్మెస్ డబ్బులు ఎలా తీసుకవస్తాయనేవి ఒకసారైనా ఆలోచించారా? అని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఆశలు ఉండాలే కానీ... అత్యాశలు జీవితానికి పెను ముప్పుగా మారుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డబ్బులు ఉచితంగా రావని ప్రజలు మానసికంగా నిర్ణయించుకునేంత వరకు నేరాలను ఆపలేమని సైబర్‌నిపుణులు చెప్తున్నారు.గత నెలలో హైదరాబాద్‌లో ఉంటున్న ఉన్నతవిద్యవంతుడు అయిన ప్రముఖ వైద్యుడు కూడా సైబర్ దాడుకి బాధితుడిగా మారాడు. అయితే ఇతనికి తెలియని నూతన సాంకేతికరంగంపై సరైన అవగాహన లేకపోవడం, డిజిటల్ అరెస్టేలే ప్రధానకారణమని ఫిర్యాదుకాపిలో వివరించాడు. అంతేకాకుండా యువత ఆలోచనలకు అనుగుణంగా వచ్చిన ఎస్ఎంఎస్‌లకు స్పందించడం అనురించడం చేయడంతోనే సమస్యలు తలెత్తుతున్నాయని చెబుతున్నారు.

ఇందులో మహిళలు సైతం ఉన్నారని, లాటరీలు, గిఫ్ట్ కూపన్‌లకు తలొగ్గి అడిగనదంతా డేటాను ఇచ్చేస్తున్నారని పోలీసుల విచారణలో వెల్లడవుతున్నాయి. ఇలా ఎన్నో రకాలుగా సైబర్‌దాడులు జరుగుతున్నాయి.

**వేలల్లో సైబర్‌క్రైం కేసులు..**

హైదరాబాద్‌తో పాటు సిద్దిపేట, నల్గొండ, యాదగిరిగుట్ట, కరీంనగర్‌తో పాటు ఆయా జిల్లాల్లో సైతం సైబర్ క్రైం కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రస్థాయిలో ఈ ఏడాది సుమారు మూడు వేలకు పైబడే కేసులు ఉన్నాయని సైబర్ క్రైం ఓ పోలీస్ అధికారి తెలిపారు. ముఖ్యంగా రాజదానిలో మరింత అధికంగా ఉన్నాయి. రూ.2వేల నుంచి కోట్ల వరకు నిమిషాల్లో బ్యాంకు ఖాతాలను లూటి చేస్తున్నారు నేరస్తులు. బ్యాంక్ వివరాలు ఎవరికి చెప్పకూడదని, డౌట్‌లు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. ఖాతా వివరాలు, పిన్‌నెంబర్లు,ఆధార్, పాన్‌కార్డులు షేర్ చేయరాదని పోలీసులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆన్లైన్ లావాదేవాల్లో పలు జాగ్రత్తలు పాటించడమే కాకుండా అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. నకిలీఖాతాలను గమనించాలని పేర్కొంటున్నారు.

28-04pg10exHMNWJQET.qxd:28-04pg10exHMNWJQET.qxd 01/01/01 6:31 AM Page 1





# శాంభవికి డబుల్ స్వర్ణం

**న్యూఢిల్లీ:** 23వ కుమార్ సురేంద్ర సింగ్ మెమోరియల్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో శాంభవి డబుల్ స్వర్ణం సాధించింది. ఈ షూటింగ్ ఛాంపియన్‌షిప్ మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్‌ను గెలుచుకునే మార్గంలో మహారాష్ట్రకు చెందిన శాంభవి క్షీ రసాగర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేతలు, ఒలింపిక్ ఫైనలిస్టులు మరియు జాతీయ ఛాంపియన్‌లను ఓడించింది. గత సంవత్సరం లిమాలో జరిగిన జూనియర్ వరల్డ్స్‌లో ఐదవ స్థానంలో నిలిచిన 16 ఏళ్ల ఆమె 633.5 పాయింట్లతో అర్హతలో అగ్రస్థానంలో నిలిచింది, 24షాట్‌ల ఫైనల్‌లో తన చివరి షాట్‌తో అద్భుతమైన 10.8తో ముగించి, పారిస్ ఒలింపిక్ ఫైనలిస్ట్ హర్యానాకు చెందిన రమితను అధిగమించింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత, పశ్చిమ బెంగాల్‌కు చెందిన మెహులి ఘోష్ కాంస్య పతకం గెలుచుకుంది. కర్ణి సింగ్‌లో స్టార్, జూనియర్ మహిళల ఈవెంట్‌లో రజతం, యూత్ మహిళల పోటీలో రెండవ స్వర్ణం సాధించడంలో సఫలీకృతమైంది. అలాగే మెహులి, రమిత, ఇటీవల జాతీయ ఛాంపియన్‌గా నిలిచిన అనన్య నాయుడు, జూనియర్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతక విజేత శ్రేయా అగర్వాల్ వంటి వారితో పాటు నిలిచింది. 24షాట్ల నిర్ణయాత్మక షాట్‌లో చివరి రెండు షాట్‌లకు వెళ్లేసరికి, రమిత 0.1 ఆధిక్యంలో ఉంది. ఆ తర్వాత ఇద్దరు షూటర్లు తమ 23 వ షాట్‌కు ఒకేలాంటి 10.2 సెకన్లు కొట్టారు, కానీ ఆ తర్వాత శాంభవి చివరి షాట్ ఒలింపియన్‌ను 252.1 పాయింట్లతో విజేత 252.9 పాయింట్లతో చాలా తక్కువ లక్ష్యాన్ని ఉంచింది. అయితే 22వ షాట్ తర్వాత మెహులి 231.0తో నిష్క్రమించాడు. దీంతో రమిత శాంభవిపై ఒక విజయం సాధించి, తదుపరి జూనియర్ మహిళల ఫైనల్‌లో ఆమెపై 1.5 ఎక్కువ తేడాతో గెలిచింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మాన్య మిట్టల్ మూడవ స్థానంలో నిలిచింది. శాంభవికి అది ఏమాత్రం అడ్డుకాకుండా, దృఢ సంకల్పాన్ని ప్రదర్శిస్తూ, ఆమె మరోసారి యువతుల విభాగంలో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఈసారి కర్ణాటకకు చెందిన నిధి మిట్టల్‌ను 253.6 పాయింట్లతో ఓడించింది. నిధి 1.8 పాయింట్లతో వెనుకబడి ఉండగా, మధ్యప్రదేశ్‌కు చెందిన గౌతమి భానోట్ మూడవ స్థానంలో నిలిచింది. సీనియర్ అర్హత రంగం మొత్తం 411 మంది షూటర్లను ఆకర్షించింది.

## ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్..
# భారత్‌కు 43 పతకాలు పక్కా




**న్యూఢిల్లీ:** ఏషియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారతయువబాక్సర్లు దుమ్మురేపుతున్నారు. ఎదు రైన ప్రత్యర్థినల్లా చిత్తుచేస్తూ టోర్నీలో ఏకంగా 43 పతకాలు పక్కా చేసుకున్నారు. జోర్డాన్‌లో జరుగుతున్న వేర్వేరు కేటగిరీల్లో మరో నలుగురు బాక్సరు సెమీఫైనల్ బెర్తులు ఖరారు చేసు కోవడం వల్ల పతకాల సంఖ్య 43కు చేరుకుంది. అండర్15లో 25 పతకాలు, అండర్17లో 18 పతకాలు భారత్ సొంతం చేసుకోనుంది. బాలుర అండర్17 క్వార్టర్స్‌లో అమన్ సివాచ్, జిద్రాచ్ జేమ్ (ఫిలిప్పిన్స్)పై అలవోకగా గెలువగా, దేవాంశ్(80కి), అబ్దుల్లా అల్‌దబాస్‌ను చిత్తు చేశాడు. మరోవైపు బాలికల అండర్17 కేటగిరీలో సిమ్రన్‌జీత్‌కౌర్ 50తో అల్హసనత్‌పై గెలువగా, హిమాంశి, ఫరాబును ఓడించి ముందంజ వేసింది. అండర్17 బాలుర విభాగంలో అమన్ సివాచ్ (63 కిలోలు) మరియు దేవాన్ష్ (80 కిలోలు) ముందు వరుసలో నిలిచారు, ఇద్దరూ క్వార్టర్ ఫైనల్స్ పోటీల చివరి సెట్‌లో ఫిలిప్పీన్స్ మరియు జోర్డాన్‌కు చెందిన ప్రత్యర్థులపై రిఫరీ స్టాప్డ్ కాంటెస్ట్ (ఆర్ఎస్‌సి) విజయాలను సాధించారు. బాలికల విభాగంలో, సిమ్రాన్‌జీత్ కౌర్ (60 కిలోలు) జోర్డాన్‌కు చెందిన అయా అల్హసనాత్‌పై 50 తేడాతో విజయం సాధించగా, హిమాన్షి (70 కిలోలు) పాలస్తీనాకు చెందిన ఫరా అబౌ లైలాపై తొలి రౌండ్‌లోనే తన పోటీని ముగించింది. పురుషుల యు 17 క్వార్టర్ ఫైనల్స్, 60 కేజీలు విభాగంలో సాహిల్ దుహాన్ (ఇండియా) అమీరాలీ మెహ్రాబీ (ఐఆర్ఐ) చేతిలో ఓడిపోయింది.

# అనామక ప్లేయర్ చేతిలో జొకోవిచ్ ఓటమి



**న్యూఢిల్లీ:** మాడ్రిడ్ ఓపెన్‌లో సెర్బియా టెన్నిస్ స్టార్ నోవాక్ జొకోవిచ్‌కు ఆదిలోనే చుక్కెదురైంది. ఫ్రెంచ్ ఓపెన్ సన్నాహకాల్లో ఉన్న సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్‌కు బిగ్ షాక్ తగిలింది. మాడ్రిడ్ ఓపెన్‌లో అతను తొలి రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. పురుషుల సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్ 3-6, 4-6 తేడాతో వరుస సెట్లలో మాటో ఆర్నాల్డి (ఇటలీ) చేతిలో ఓటమిపాలయ్యాడు. కెరీర్‌లో 100వ ఏటీపీ టైటిల్‌పై కన్నేసిన నొవాక్ జకోవిచ్ 32 అవనసవర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకుని మాటియో అర్నాల్డీ చేతిలో అనూహ్యంగా పరాజయం చెందాడు. తన కెరీర్‌లో 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జొకోవిచ్ అనామక ప్లేయర్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు. మాటియోతో పోరును వరుస సెట్లలో చేజార్చుకున్న జొకోవిచ్ 32 సార్లు అనవసర తప్పిదాలు చేసి మూల్యం చెల్లించుకున్నాడు. ఆర్నాల్డీతో ఆడటం జకోవిచ్‌కు ఇదే తొలిసారి. ఈ సీజన్‌లో నొవాక్ జకోవిచ్‌కు ఇది వరుసగా మూడో పరాజయం. మాడ్రిడ్ ఓపెన్ ముందుకు మియామి ఫైనల్, మాంటె కార్లో మాస్టర్స్‌లో ప్రిక్వార్టర్స్‌లోనూ జకోవిచ్ ఓటమిపాలయ్యాడు. మే 25న ఫ్రెంచ్ ఓపెన్‌కు తెరలేవనున్న విషయం తెలిసిందే. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిలే లక్ష్యంగా జకోవిచ్ ఫ్రెంచ్ ఓపెన్ బరిలోకి దిగుతున్నాడు. ఈ ఏడాది ఆరంభంలో జరిగిన ఆస్ట్రేలియా ఓపెన్‌లో జకోవిచ్‌కు నిరాశే ఎదురైంది. అసాధారణ ప్రదర్శనతో సెమీఫైనల్ చేరిన ఈ సెర్బియా స్టార్ గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. జర్మనీ స్టార్ అలెగ్జాండ్ జ్వెరెవ్‌తో జరిగిన సెమీఫైనల్లో గాయం కారణంగా మధ్యలోనే వైదొలిగాడు. గాయం నుంచి కోలుకున్న జకోవిచ్ ఏటీపీ టోర్నీల్లో బరిలోకి దిగాడు. కానీ వరుసగా మూడు టోర్నీల్లోనూ అతను ఓటమిపాలయ్యాడు. కీలక ఫ్రెంచ్ ఓపెన్‌కు ముందు జకోవిచ్ పేలవ ఫామ్ అతన్ని ఫ్యాన్స్‌ను కలవరపెడుతోంది.









# పవర్‌ప్లేలో అత్యధిక సిక్స్‌లు

## టాప్ 10లో రాజస్థాన్ రాయల్స్, చివరి స్థానంలో చెన్నై సూపర్ కింగ్స్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18లో మ్యాచ్‌లు సగానికి పైగా అయిపోయాయి. ఈ ఐపీఎల్‌లో 74 మ్యాచ్‌లకు గాను ఇప్పటివరకు జరిగిన 46 మ్యాచ్‌ల్లో పవర్‌ప్లేలో ఏ జట్టు అత్యధిక సిక్సర్లు కొట్టిన ఘనతను సాధించిందో చూస్తే ఫ్లాప్‌గా నిరూపితమైన జట్టు అగ్రస్థానంలో నిలిచింది. ఈ లిస్ట్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చివరి స్థానంలో, అత్యధిక సిక్సర్లు కొట్టిన మొదటి జట్టుగా రాజస్థాన్ రాయల్స్ నిలిచింది. ఈ సీజన్‌లో బ్యాటింగ్‌లో అత్యంత బలహీనంగా కనిపించిన రాజస్థాన్ పవర్ ప్లేలో 37 సిక్సర్లు కొట్టింది. ఇక డిఫెండింగ్ ఛాంపియన్స్ కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ కూడా అద్భుతంగా రాణించారు. దూకుడు బ్యాటింగ్ కారణంగా, జట్టు పవర్ ప్లేలో 29 సిక్సర్లు కొట్టగలిగింది. దీంతో లిస్ట్‌లో రెండవ జట్టుగా మారింది. ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన ముంబై ఇండియన్స్ ఐపీఎల్ 2025 కి మంచి ఆరంభాన్ని ఇవ్వలేదు. వరుస పరాజయాల కారణంగా చాలా విమర్శలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, ఇప్పుడు ఫామ్‌లోకి వచ్చింది. ముంబై ప్రస్తుతం పవర్‌ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన మూడవ జట్టుగా నిలిచింది. ముంబై ఓపెనర్లు తొలి ఆరు ఓవర్లలో 26 సిక్సర్లు బాదారు. ఈ జాబితాలో పంజాబ్ కింగ్స్ నాల్గవ స్థానంలో ఉంది. ప్రస్తుత సీజన్‌లో పంజాబ్ బ్యాట్స్‌మెన్ కూడా అద్భుతంగా ప్రదర్శన ఇస్తున్నారు. దీంతో, పవర్ ప్లేలో అత్యధిక సిక్సర్లు కొట్టిన నాల్గవ జట్టుగా నిలిచింది. రిషబ్ పంత్ నేతృత్వంలోని లక్నో సూపర్ జెయింట్స్ పవర్‌ప్లేలో 20 కి పైగా సిక్సర్లు కొట్టింది. ఈ ఓపెనింగ్ జోడీ తన పవర్ హిట్టింగ్ బ్యాటింగ్‌తో జట్టుకు చాలా మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాన్ని అందించింది. దీని కారణంగా, పవర్‌ప్లేలో లక్నో తన పేరు మీద 23 సిక్సర్లను నమోదు చేసుకోగలిగింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తమ ప్రదర్శనతో అందరినీ ఆకట్టుకుంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరు విజయాలు సాధించి, ప్లేఆఫ్స్‌కు తన వాదనను బలపరిచింది. అయితే, పవర్ ప్లేలో సిక్సర్లు కొట్టడంలో మాత్రం విఫలమైంది. 21 సిక్సర్లతో ఆరో స్థానంలో నిలిచింది. గుజరాత్ టైటాన్స్ బలమైన ప్రదర్శన కనబరిచింది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో ఉంది. కానీ, పవర్ ప్లేలో బ్యాటర్స్ 17 సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. ఈ సీజన్‌లో సంచలనం సృష్టించిన ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్లు పవర్‌ప్లేలో సిక్సర్లు కొట్టడంలో రాణించలేకపోయారు. పాయింట్ల పట్టికలో రెండవ స్థానంలో ఉన్న ఈ జట్టు 15 సిక్సర్లతో ఎనిమిదో స్థానంలో ఉంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ వంటి భయంకరమైన ఓపెనర్లు ఉన్నప్పటికీ, సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్‌ప్లేలో రాణించడంలో విఫలమైంది. ఈ ఇద్దరు ఆటగాళ్ళు వ్యక్తిగతంగా జట్టుకు ప్రయోజనకరంగా నిరూపితమయ్యారు. కానీ, జోడీగా ఏమీ చేయలేకపోయారు. దీని ప్రభావం జట్టు సిక్సర్లు కొట్టడంపై కనిపించింది. పవర్ ప్లేలో 12 సిక్సర్లతో తొమ్మిదో స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్రదర్శన నిరాశపరిచింది. ఐదుసార్లు ఛాంపియన్లుగా నిలిచిన ఈ జట్టు 8 మ్యాచ్‌ల్లో రెండింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. దీంతో పాటు, పవర్ ప్లేలో సిక్సర్లు కొట్టే విషయంలోనూ చాలా దారుణంగా ఉంది. మొదటి ఆరు ఓవర్లలో కేవలం ఐదు సిక్సర్లు మాత్రమే కొట్టింది.



## మహిళల ముక్కోణపు వన్డేలో..
# భారత్ శుభారంభం
## 9 వికెట్ల తేడాతో శ్రీలంక చిత్తు

**న్యూఢిల్లీ:** మహిళల ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా జరిగిన మ్యాచ్‌లో స్వంతగడ్డపై శ్రీలంక ఓటమి పాలవగా, భారత్ శుభారంభం చేసింది. ఈ సిరీస్‌లో భాగంగా ఆదివారం వర్షం కారణంగా 50 ఓవర్ల మ్యాచ్‌ను 39 ఓవర్లకు కుదించి జరిగిన తొలి మ్యాచ్‌లో శ్రీలంకపై భారత్ అమ్మాయిలు అలవోక విజయం సాధించారు. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీ ఓవర్లలో 147 పరుగుల లక్ష్యాన్ని భారత్ ముందుంచగా, కేవలం 29.4 ఓవర్లలో ఒక్క వికెట్ నష్టపోయి 149 పరుగులు చేసింది. స్మృతి మందాన 43 పరుగులు చేసి ఔట్ కాగా, ప్రతీక రావల్ 50 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో మెరవగా, హార్లీన్ డీయోల్ 48 పరుగులతో నాటౌట్‌గా చక్కటి భాగస్వామ్యంతో జట్టును గెలిపించారు. శ్రీలంక బౌలర్లలో ఇనోక రణవీర ఒక వికెట్ తీసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక 38.1 ఓవర్ల వద్ద 147 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ మ్యాచ్‌లో ఇండియన్ స్పిన్నర్ స్నేహ్ రాణా 3 వికెట్లు పడగొట్టి లంక పతాన్ని శాసించింది. శ్రీలంక బౌలర్లలో హాసిని పెరారా 46 బంతుల్లో 30 పరుగులు, 4 ఫోర్లు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా, కవిషా దిల్హరి 26 బంతుల్లో 25 పరుగులు, 3 ఫోర్లు, అనుష్క సంజీవని 39 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు చేసి రాణించారు. ఇక హర్షిత సమరవిక్రమ 14 పరుగులు, అచ్చిని కుల సూర్య 17 పరుగులు చేసి ఫర్వాలేదనిపించారు. మిగిలిన బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. చమరి ఆటపట్టు 7 పరుగులు, హన్సిమా కరుణరత్నే 4 పరుగులు, నీలాక్షి డి సిల్వా 10 పరుగులు, ప్యూమి బడలేగ్ 2 పరుగులు, మాల్కి మడార 2 పరుగులు చేసి విఫలమయ్యారు. భారత్ బౌలర్లలో చరణి 2 వికెట్లు, దీప్తి శర్మ 2 వికెట్లు, అరుంధతీరెడ్డి ఒక వికెట్ పడగొట్టారు. భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను ఈ నెల 29న కొలంబో వేదికగా దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

# రియల్ ఎస్టేట్ వర్సెస్ బంగారం

**ముంబై, ఏప్రిల్ 27:** రియల్ ఎస్టేట్, బంగారం రెండూ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పెట్టుబడి ఎంపికలు. ఈ రెండూ భవిష్యత్తులో మంచి ఆదాయాన్ని అందించ గలవు, కానీ 2025లో ఈ రెండింటిలో ఇన్వెస్ట్ చేయడానికి మీకు ఏది సరైనది? రియల్ఎస్టేట్, బంగారం మధ్య పోలిక, వాటి ప్రయోజనాలు, నష్టాలు, ఏ పెట్టుబడి ఎప్పుడు ఉత్తమమో తెలుసుకుందాం. రియల్ ఎస్టేట్ అనేది భూమి, ఇళ్లు, లేదా వాణిజ్య ఆస్తులలో పెట్టుబడి పెట్టడం. దీర్ఘకాలంలో ఆస్తి విలువ పెరుగు తుంది, ముఖ్యంగా పట్టణీకరణ, ఆర్థిక వృద్ధి వంటి బెనిఫిట్స్ ఉంటాయి. అద్దె ద్వారా స్థిరమైన ఆదాయం పొందవచ్చు. పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో వైవిధ్యతను అందిస్తుంది.



పెద్ద మొత్తంలో ప్రారంభ పెట్టుబడి అవసరం.
నిర్వహణ ఖర్చులు (మరమ్మత్తులు, పన్నులు) ఎక్కువగా ఉంటాయి.
మార్కెట్ అస్థిరత, ఆస్తి అమ్మకం చేయడానికి సమయం పడుతుంది (తక్కువ లిక్విడిటీ). ఎవరికి సరిపోతుంది?: దీర్ఘకాలిక (510 సంవత్సరాలు) పెట్టుబడి లక్ష్యం ఉన్నవారికి, ఎక్కువ మూలధనం ఉన్నవారికి ఇది సరిపోతుంది. బంగారం ఒక సురక్షితమైన, సాంప్రదాయ పెట్టుబడి ఎంపికగా పరిగణించబడుతుంది.
ఆర్థిక అనిశ్చితి ఉన్న సమయంలో సురక్షితమైన ఆస్తిగా పనిచేస్తుంది. ద్రవ్యోల్బణా నికి వ్యతిరేకంగా రక్షణ కల్పిస్తుంది. అధిక లిక్విడిటీ కలిగి ఉంటుంది, అంటే సులభంగా కొనుగోలు లేదా అమ్మకం చేయవచ్చు. అద్దె లాంటి స్థిర ఆదాయం అందించదు. బంగారం ధరలు అంతర్జాతీయ మార్కెట్ ఒడిదుడుకులపై ఆధారపడతాయి. నిల్వ చేయడానికి దాని భద్రతకు అదనపు ఖర్చులు ఉండవచ్చు.
ఎవరికి సరిపోతుంది?: తక్కువ మూల ధనంతో స్వల్పకాలిక స్థిరత్వం కోరుకునే వారికి లేదా ఆర్థిక అస్థిరతలో సురక్షిత పెట్టుబడి కోసం చూసే వారికి బంగారం సరిపోతుంది. రెండింటికీ ఇదే అసలైన తేడా.. ఆదాయాలు: రియల్ ఎస్టేట్ దీర్ఘకాలంలో అధిక ఆదాయా లను ఇవ్వ గలదు, అయితే బంగారం త్వరిత లిక్విడిటీ,స్థిరత్వాన్ని అందిస్తుంది. ప్రమాదం: రియల్ ఎస్టేట్ మార్కెట్ చక్రాల కారణంగా అధిక ప్రమాదం కలిగి ఉంటుంది. బంగారం తక్కువ అస్థిరమై నది, కానీ గ్లోబల్ ధరలపై ఆధారపడు తుంది. ప్రాప్యత: బంగారం తక్కువ మూలధనంతో సులభంగా కొనుగోలు చేయవచ్చు, రియల్ ఎస్టేట్‌కు ఎక్కువ పెట్టుబడి అవసరం. రియల్ ఎస్టేట్, బంగారం మధ్య ఎంపిక మీ ఆర్థిక లక్ష్యాలు, రిస్క్ టేకింగ్, పెట్టుబడి సమయం మీద ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సంపద సృష్టి కోసం రియల్ ఎస్టేట్ ఉత్తమం, స్వల్పకాలిక సురక్షితం వైవిధ్యత కోసం బంగారం మంచి ఎంపిక. ఆదర్శవంతమైన పెట్టుబడి పోర్ట్ ఫోలియోలో ఈ రెండింటినీ సమతుల్యంగా చేర్చడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు.

# క్రెడిట్ కార్డు వ్యయం రూ.21.16 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** క్రెడిట్ కార్డు వ్యయం 2025 ఆర్థిక సంవత్సరంలో అనూహ్యంగా పెరిగి రికార్డు స్థాయిలో రూ.21.16 లక్షల కోట్లకు చేరు కుంది. వినియోగదారుల డిమాండ్ డిజిటల్ లావాదేవీలకు పెరుగు తున్న ప్రాధాన్యత కారణంగా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఇది 15శాతం పెరుగుదలను నమోదు చేసింది.



రుణ ఆధారిత వినియోగం అధికం అవుతుండడానికి గల కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. పట్టణ, డిజిటల్ పరిజ్ఞానం ఉన్న వినియోగ దారులు విచక్షణా వ్యయం కోసం క్రెడిట్ కార్డు లను వాడుతున్నారు. ముఖ్యంగా ఇ-కామర్స్, ట్రావెల్, డైనింగ్ వంటి రంగాల్లో దీన్ని అధికం గా ఉపయోగిస్తున్నారు. ఆన్‌లైన్ చెల్లింపులపై ఆసక్తి చూప డం క్రెడిట్ కార్డు వినియోగా నికి ఆజ్యం పోసింది. మూడింట రెండొం తుల లావాదేవీలు డిజిటల్ రూపంలో జరుగు తున్నాయి. వ్యయాలపెరుగుదల ఆర్థిక వ్యవస్థపై స్థిరమైన విశ్వాసాన్ని సూచిస్తుంది. 2025 మార్చి నాటికి చలామణిలో ఉన్న క్రెడిట్ కార్డుల సంఖ్య 10.98 కోట్లకు చేరింది. ఇది యేడాది క్రితం 10.18 కోట్లుగా ఉండేది. కొత్త కార్డుల జారీ బ్యాంకుల వారీగా భిన్నంగా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్‌బిఐ కార్డ్స్ వంటి ప్రముఖసంస్థలు గణనీయమైనపెరుగుదలను నమోదు చేయగా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకు వంటి ఇతర సంస్థలు రెగ్యులేటరీ సవాళ్లు, భాగస్వామ్యాల్లో మార్పుల కారణంగా కార్డుల జారీలో క్షీణతను ఎదుర్కొన్నాయి. అన్ సెక్యూర్డ్ రుణాలకు సంబంధించిన రిస్కులను తగ్గిం చడానికి బ్యాంకులు క్రెడిట్ క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తున్నాయి.

# పాత వాహనాలకు పెట్రోల్ బంద్.. జులై 1 నుంచి అమల్లోకి!

**ముంబై, ఏప్రిల్ 27:** కాలుష్యాన్ని కట్టడి చేసేందేందుకు ఢిల్లీ ప్రభుత్వం కఠిన చర్యలను తీసుకుంటోంది. అందులో భాగంగానే కాలం చెల్లిన వాహనాలకు ఇంధనం విక్రయించకుండా నిబంధ నలను జారీ చేసింది. అనగా పెట్రోల్ 15 ఏళ్లు, డిజిల్ 10 ఏళ్లు దాటిన వాహనాలకు పెట్రోల్, డీజిల్ లభించదు. ఇది జూలై 1వ తేదీ నుంచి ఈ నిబంధన అమల్లోకి రానుంది. ఈ ప్రక్రియను దశలు వారీగా అమలు చేయను న్నట్లు కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్( సీఏక్యూఎం) తెలిపింది. ఢిల్లీలో 2025 జూలై 1న, ఎన్‌సీఆర్, గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లలో నవంబర్ 1న నుంచి అమలు కానుంది. 2026 ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఎన్‌సీఆర్‌లోని మిగిలిన ప్రాంతాల్లో అమల్లోకి వస్తుంది. ఇప్పటికే వాహనాలు వయసును తెలుసుకునేం దుకు పెట్రోల్‌బంకుల్లో ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇవి వాహనాల నంబర్ ప్లేట్ లను స్కాన్‌చేస్తుంది. ఈ డేటా 'వాహన్' డేటా బేస్‌కు లింక్ చేయబడి ఉంటుంది. దీంతో నంబర్ ప్లేట్ స్కాన్ చేయగానే ఆ వాహనానం వివరాలు తెలుస్తాయి. దీంతో కాలం చెల్లిన వెహికల్ అయితే పెట్రోల్ లభించదు. అలాంటి వాహనాలను సీజ్‌చేసి స్క్రాప్‌గా పంపి స్తారు. ఎన్‌సీఆర్ పరిధిలో ఉంటే అన్ని బంకుల్లో ఇలాంటి కెమెరాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే కోర్టు ఉత్తర్వులు, ఏదైనా చట్టం నుంచి అనుమతి పొందిన వాహనాలకు మాత్రమే ఈ ఆదేశాలు నుంచి మిన హాయింపు ఉంటుంది. అధికారిక లెక్కల ప్రకారం 2025 నాటికి ఒక్క ఢిల్లీలోనే కాలం చెల్లిన పాత వాహనాలు 27.5 లక్షలకు పైగా ఉన్నాయి. ఢిల్లీలో మొత్తం 477 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ప్రస్తుతానికి 377 బంకుల్లో మాత్రమే ఈ కెమెరాలను అమర్చారు. ఏప్రిల్ చివరి నాటికి మిగిలిన వాటిల్లో అమర్చునట్లు ఇటీవల ఓ సీనియర్ అధికారి తెలిపారు. అలాగే ఎత్తైన భవనాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాల్లో తప్పకుండా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలని వెల్లడిం చారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశలవారీగా ఉపసంహరించుకొని, ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps